https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 226 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 22
తెలంగాణ
Published from Telangana & Andhra Pradesh
గురువారం, ఏప్రిల్ 23, 2026

## అన్ని మతాచారాలను ఒకే గాటన కట్టలేం

వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యం కూడా ముఖ్యం

శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం కేసు విచారణ

సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



02

## తమిళనాడులో నేడు ఒకే విడతలో పోలింగ్

234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు

పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడత పోలింగ్ ఏర్పాట్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన మిగతా 2లో..



# దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా



ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూ కేటాయింపులు

ప్రముఖ కంపెనీలకు తొలి విడతలో భూములు

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):** ఎంఓయూలు కుదుర్చుకున్న కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఓయూ లు, పురోగతిపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు.వివిధ రంగాలలో పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను సీఎంకు మిగతా 2లో..

## ఈడీ విచారణలో జోక్యం చేసుకోవడమేంటి?

మమతా బెనర్జీ తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరుపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మనీలాండరింగ్ వ్యవహారంలో రాజకీయ కన్‌స్టలెన్సీ సంస్థ 'ఐప్యాక్'పై జరుగుతున్న ఈడీ విచారణలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు నేరుగా కలగజేసుకోవడం సరికాదని, ఆమె చర్యలు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదం లోకి నెట్టేలా ఉన్నాయని వ్యాఖ్యానించింది. బెంగాల్‌లో చోటుచేసుకున్న బొగ్గు కుంభకోణానికి సంబంధించిన నమోదైన మనీలాండరింగ్ కేసుపై ఈడీ గత కొన్నాళ్లుగా దర్యాప్తు చేస్తోంది. అయితే మిగతా 2లో..

## సైబర్ నేరాలు పెరుగుతున్న వేళ బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరం

ఆర్‌బీఐ గవర్నర్ మల్హోత్రాకు సీపీ సజ్జన్నార్ లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):** సైబర్ నేరాలను అరికట్టాలంటే బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. సైబర్ ముఠాలకు 'మ్యూల్ అకౌంట్లు' వరంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నగర పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ ఆక్టోపస్' దర్యాప్తులో వెలుగుచూసిన అంశాల ఆధారంగా బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాలను మిగతా 2లో..

## కాళేశ్వరంపై ఎవ్వరికీ క్లీన్‌చిట్ ఇవ్వలేదు

హైకోర్టు తీర్పుపై సీఎంతో ఉత్తమ్ చర్చలు

తదుపరి కార్యాచరణపై ఇరు నేతల సమాలోచనలు

సీబీఐ విచారణకు తీర్పు అడ్డం కాదన్న మంత్రి ఉత్తమ్




**హైదరాబాద్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):** కాళేశ్వరం ప్రాజెక్టులో తెలంగాణ హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. జస్టిస్ ఘోష్ కమిషన్ ఏర్పాటు సరైందని మిగతా 2లో..

## కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

స్పష్టమైన ప్రతిపాదనతో రావాలని ఇరాన్‌కు సూచన

ట్రూత్ సోషల్ మీడియాలో వెల్లడించిన అధ్యక్షుడు



**వాషింగ్టన్, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** ఇరాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరుదేశాల మధ్య గతంలో కుదిరిన కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ నాయకత్వం ఒక సమగ్ర ప్రతిపాదనను సమర్పించే వరకు ఈ కాల్పుల విరమణ కొనసాగుతుందని తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య ఈ నెల 8వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. రెండు వారాల ఈ సీజ్ ఫైర్ మరో కొద్ది గంటల్లో ముగియనుండనగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, పాకిస్థాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకే కాల్పుల విరమణ మిగతా 2లో..

## కాళేశ్వరం కథ ముగియలేదు

సీబీఐ విచారణకు తీర్పు అడ్డంకి కాదు

బీఆర్ఎస్ నేతల సంబరాలు ఎందుకో

మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):** కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పలువురికి నోటీసులు ఇవ్వలేదని మాత్రమే హైకోర్టు మిగతా 2లో..




## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

వివరణ కోరిన కేంద్ర ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే చేసిన మిగతా 2లో..

## ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

డిపోలకే పరిమితం అయిన బస్సులు

డిపోల ముందు ధర్నాలతో కార్మికుల నిరసన

నగరంలో అద్దె బస్సులను ఫ్రీగా తిప్పిన ప్రభుత్వం

చాన్నాళ్లకు ఆటోలు, క్యాబ్‌లకు పెరిగిన గిరాకీ

కరీంనగర్‌లో లారీని ఢీకొట్టిన అద్దె బస్సు

నగరంలో మెట్రో సర్వీసులను పొడిగించిన సర్కార్

కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నట్లు ఎండీ వెల్లడి




**హైదరాబాద్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):** చాలా కాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మిగతా 2లో..



## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత


దాదాపు వేయికోట్ల విలువుంటుందని ఈసీ వెల్లడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ):** ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ డేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం మిగతా 2లో..

# తమిళనాడులో నేడు ఒకే విడతలో పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీనటుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతానని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజకవర్గాల నుంచి పోటీలో నిలిచారు. పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16




జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్ల మంది పురుషులు, 1.75 కోట్ల మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

## దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సిఎం అన్నారు. పేరున్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా ఎంఓయూలు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు.

## కాళేశ్వరం కథ ముగియలేదు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పిందని వివరించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు తప్పుపట్టలేదన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని.. లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండిపడ్డారు. కమీషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండిపడ్డారు. పీసీ గోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్‌డీఎస్ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## సైబర్ నేరాలు పెరుగుతున్న వేళ బ్యాంకింగ్ వ్యవస్థలో సమూల ప్రక్షాళన అవసరం



(మొదటిపేజీ తరువాయి)

వివరిస్తూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు లేఖ రాశారు. ఖాతాల ప్రారంభంలో కేవైసీ ధ్రువీకరణలో జరుగుతున్న నిర్లక్ష్యం ప్రధాన సమస్యగా ఉందని సీపీ పేర్కొన్నారు. బ్రాంచ్ స్థాయి అధికారులపై జవాబుదారీతనం నిర్ధారిస్తూ అన్ని వాణిజ్య బ్యాంకులకు కఠిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

ఆర్బీఐ మార్గదర్శకాల అమలుపై తక్షణమే సిస్టమిక్ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. ప్రజల సొమ్మును కాపాడాల్సిన కొంతమంది బ్యాంకు అధికారులే సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కవుతున్నారని పేర్కొన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ కేవైసీ వెరిఫికేషన్‌లో జరిగిన లోపాలు భద్రతా వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. సైబర్ నేరాలకు సహకరించిన బ్యాంకు అధికారులను గుర్తించి ఆర్బీఐకి నివేదించి వారిని శాశ్వత బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని సూచించారు.

మ్యూల్ అకౌంట్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఆర్బీఐ, బ్యాంకులు, పోలీసులతో కూడిన జాయింట్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి వేదికల్లో వచ్చే అధిక లాభాల ప్రకటనలను నమ్మవద్దని, 'డిజిటల్ అరెస్ట్' పేరిట వచ్చే బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే 'గోల్డెన్ అవర్'లో 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా అధికారిక వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.

## కాళేశ్వరంపై ఎవ్వరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదు

(మొదటిపేజీ తరువాయి)

హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసిందని తెలిపారు. సీబీఐకి ఘోష్ కమిషన్ పంపిన రిపోర్టుల్లో ఎవరి పేర్లను మెన్షన్ చేయలేదని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంత్రి ఉత్తమ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్, హైకోర్ట్ తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో చిట్ చాట్ చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 6ను కొట్టివేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారని... కానీ జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుపట్టలేదని స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని తెలిపారు. కమిషన్ ఫైండింగ్స్‌ను కూడా హైకోర్టు తప్పుపట్టలేదని చెప్పుకొచ్చారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ చట్టం 1952లోని సెక్షన్ 3 ప్రకారం జీవో ఎంఎస్ నంబర్ -6 ద్వారా ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ రాజ్యాంగబద్ధమేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని పేర్కొన్నారు. కమిషన్ ఏర్పాటు అధికార పరిధిని మించింది కాదని.. అసమంజసం కాదని, అక్రమం కాదని కూడా న్యాయస్థానం స్పష్టం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపిందని చెప్పారు. పిటిషనర్లకు నిర్ణీత ఫార్మాట్ ప్రకారం నోటీసు ఇవ్వలేదనే టెక్నికల్ అంశాన్ని తప్పుపట్టిందన్నారు. జ్యుడిషియల్ కమిషన్ విచారణ నివేదిక ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవద్దని పిటిషనర్లకు రిలీఫ్ ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికే తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలు, అవకతవకలపై సీబీఐతో విచారణ చేపట్టాలని నిర్ణయించిందని అన్నారు. సీబీఐకు లేఖ రాశామని ప్రస్తావించారు. ఈ రోజు వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదని.. న్యాయస్థానం ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ముమ్మాటికీ నిజమన్నారు. ప్రాజెక్టుకు ఎంచుకున్న సైట్ నుంచి డిజైన్ల నుంచి నిర్మాణాలు, నిర్వహణ అన్నిచోట్ల అవకతవకలు జరిగాయని.. అన్నీ లోపాలే ఉన్నాయని.. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారికి నోటీసులు ఇవ్వలేదనే కారణంగా, వాళ్లపై కమిషన్ చేసిన రిమార్క్స్ మాత్రమే ఇన్ ఆపరేటివ్‌గా ఉంటాయని హైకోర్టు తెలిపిందని అన్నారు. ఇది పూర్తిగా ప్రొసిజరల్, టెక్నికల్ అంశమని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రజల కళ్లముందే కుంగిపోయిందని.. 2023 అక్టోబర్ 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీలో ఏడో బ్లాక్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా బ్యారేజీల కుంగుబాటుకు దారి తీసిన కారణాలు, డిజైన్ల, నిర్మాణం, నిర్వహణ లోపాలపై తమ ప్రాథమిక నివేదికను బీఆర్ఎస్ హయాంలోనే సమర్పించిందని అన్నారు. బ్యారేజీలకు ఎంచుకున్న ప్రాజెక్టు సైట్ నుంచి డిజైన్లు, నిర్మాణంలో జరిగిన లోపాలన్నింటినీ తమ ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ కమిషన్ బయటపెట్టిందని తెలిపారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)




వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసు పంపింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉన్నందున ఆయనపై చర్య తీసుకోవాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందిగా ఆదేశించాలని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈసీకి బుధవారం ఉదయం ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఖర్గే వివరణ కోరుతూ ఎన్నికల కమిషన్ నోటీసు ఇచ్చింది. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని బీజేపీ ప్రతినిధుల బృందంలోని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద నేరమవుతుందని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలుస్తాయని ఈసీ దృష్టికి తెచ్చారు. అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది.

## ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో 112 బస్సులు డిపోనకే పరిమితం కాగా.. ప్రయాణికుల కోసం 16 విద్యుత్ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పుతోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియోగిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు.కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.

## అన్ని మతాచారాలను ఒకే గాటన కట్టలేం

**వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యం కూడా ముఖ్యం**

**శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం కేసు విచారణ**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, ఏప్రిల్22 (ప్రజా ప్రతిభ): మత స్వేచ్ఛ, సామాజిక సంస్కరణల మధ్య సమతుల్యత అనేది ఆయా కేసుల వాస్తవ పరిస్థితులు, ఆచారాల నేపథ్యంపైనే ఆధారపడి ఉంటుందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ విచారణ కేవలం శబరిమలకే పరిమితం కాకుండా, మసీదుల్లోకి మహిళల ప్రవేశం, పార్శీ మహిళల హక్కుల వంటి ఇతర మతపరమైన అంశాలను కూడా స్పృశిస్తోంది. ఒక మతానికి చెందిన ఆచారం లేదా నిబంధనను ప్రాతిపదికగా తీసుకుని, అదే సూత్రాన్ని అన్ని మతాల ఆచారాలకు వర్తింపజేయడం సాధ్యం కాదని ధర్మాసనం పేర్కొంది. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశం, మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వ జోక్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు.. మత స్వేచ్ఛ, రాజ్యాంగ పరమైన హక్కుల మధ్య ఉన్న సున్నితమైన సంబంధాన్ని స్పష్టం చేస్తున్నాయి. మతపరమైన ఆచారాల్లో ప్రభుత్వం ఎంతవరకు జోక్యం చేసుకోవచ్చనే అంశంపై ముందస్తుగా ఎలాంటి ఉమ్మడి లేదా సార్వత్రిక నిబంధనలను విధించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తొమ్మిదిమంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ కీలక అంశాలపై స్పష్టతనిచ్చింది. ఆర్టికల్ 25 ప్రకారం పౌరులకు ఉన్న మత స్వేచ్ఛను గౌరవిస్తూనే, అవసరమైన చోట సామాజిక సంస్కరణల కోసం ప్రభుత్వం జోక్యం ఏ మేరకు ఉండాలనేది న్యాయస్థానం నిశితంగా పరిశీలిస్తోంది. ప్రభుత్వ జోక్యంపై ముందస్తుగా గైడ్‌లైన్స్ జారీ చేయడం వల్ల భవిష్యత్తులో వచ్చే వివిధ కేసుల విచారణకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని ధర్మాసనం భావించింది. మతపరమైన హక్కులు 'రాజ్యాంగ నైతికత'కు లోబడి ఉండాలా లేదా అనే కీలక ప్రశ్నపై ఈ విచారణ కొనసాగుతోంది. ఏడో రోజు విచారణ ద్వారా సుప్రీంకోర్టు మతపరమైన విషయాల్లో న్యాయవ్యవస్థ, ప్రభుత్వ పరిధులను అత్యంత జాగ్రత్తగా విశ్లేషిస్తోంది. శబరిమల తీర్పును పున:సమీక్షించే క్రమంలో వెలువడే ఈ నిర్ణయాలు భారతదేశంలోని అన్ని మతాల ఆచార వ్యవహారాలపై సుదూర ప్రభావం చూపే అవకాశం ఉంది. తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం తీసుకునే నిర్ణయం మతపరమైన హక్కుల విషయంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది.

## ఈడీ విచారణలో జోక్యం చేసుకోవడమేంటి?



(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి మమతాబెనర్జీతోపాటు ప్రభుత్వ అధికారులు దర్యాప్తులో జోక్యం చేసుకుంటున్నారంటూ ఈడీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించే పరిస్థితి తలెత్తుతుందని రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ ఎప్పుడూ ఊహించి ఉండరని వ్యాఖ్యానించింది. ఇది రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వివాదం కాదు. ఓ ముఖ్యమంత్రి నేరుగా విచారణలో జోక్యం చేసుకోవడం సమర్థనీయం కాదు. ఈ అంశాన్ని కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య వివాదంగా తయారు చేయొద్దు. మీ చర్యలు ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని మమతాబెనర్జీని ఉద్దేశించి సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈడీ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్‌జైన్ ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, తన అధికారులతో కలిసి అక్కడకు ప్రవేశించినట్లు కోర్టుకు వెల్లడించారు. 2021 నుంచి టీఎంసీ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోన్న సంగతి తెలిసిందే.

## కాల్పుల విరమణ పొడిగించిన ట్రంప్

(మొదటిపేజీ తరువాయి)

ఒప్పందాన్ని పొడిగించినట్లుగా ట్రంప్ తెలిపారు. ముఖ్యంగా పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ల అభ్యర్థన మేరకు సైనిక చర్యను వాయిదా వేసి, దౌత్య చర్చలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లుగా పేర్కొన్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా వివరాలను వెల్లడించారు.

అయితే, సీజ్ ఫైర్ కొనసాగుతున్న సమయంలోనే ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని కొనసాగించాలని సైన్యానికి ఆదేశాలు ఇచ్చినట్లుగా ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు తీవ్రంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వారు ఏకీకృత ప్రతిపాదనతో రావడానికి సమయం అవసరం. అందుకే ఈ దాడిని నిలిపివేసి, సీజ్‌÷ర్ పొడిగించాం అని తెలిపారు. బ్లాకేడ్ కొనసాగించాలని ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఇరాన్ మండిపడింది. ఇది కాల్పుల విరమణకు వ్యతిరేకమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అర్ఘాచీ విమర్శించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడమంటే యుద్ధ చర్యే అని సమానమని అన్నారు. తమ ప్రయోజనాలను రక్షించుకోవడం ఇరాన్‌కు తెలుసని స్పష్టం చేశారు. ఇక పాక్‌లో జరగాల్సిన చర్చలకు హాజరుకాకూడదని ఇరాన్ నిర్ణయించుకున్నట్లుగా టస్నీమ్ వార్త సంస్థ వెల్లడించింది. అమెరికా అతిగా డిమాండ్లు చేస్తుందని.. అవి ఒప్పందానికి అడ్డుగా మారుతున్నాయి కాబట్టి చర్చల్లో పాల్గొనడం వ్యర్థమని అభిప్రాయపడుతున్నట్లుగా పేర్కొంది. ఇదిలావుంటే ఇరాన్‌తో ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందంపై అమెరికా ఒక హెచ్చరిక జారీ చేసింది. ఈ కాల్పుల విరమణ అనేది 'అపరిమిత కాలం' కోసం కాదని, ఇరాన్ తన బాధ్యతలను నెరవేర్చడానికి ఒక నిర్దిష్ట సమయం మాత్రమే కేటాయించామని అమెరికా ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు. ఈ అంశం గురించి సదరు అధికారి 'యాక్సియోస్' పత్రికతో మాట్లాడుతూ, ఇరాన్ నిబంధనలను పాటించకపోతే ప్రస్తుతం ఉన్న కాల్పుల విరమణను ఎప్పుడైనా రద్దు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరాన్‌కు ఒక అవకాశం ఇచ్చామని, అయితే దీనిని ఆ దేశం బలహీనతగా భావించకూడదన్నారు. అణ్వాయుధ కార్యక్రమాలు, ప్రాంతీయ ఉగ్రవాద సంస్థలకు మద్దతు లేదా ఇతర దౌత్యపరమైన అంశాలపై ఇరాన్ నుంచి ఆశించిన మార్పులు రాకపోతే తదుపరి చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. పశ్చిమాసియాలో నెలకొన్న అస్థిరతను అరికట్టడానికి అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, ఇరాన్ తన ప్రాక్సీ గ్రూపుల ద్వారా లేదా నేరుగా వివాదాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదని అమెరికా పదేపదే చెబుతోంది.

## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

(మొదటిపేజీ తరువాయి)

రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది. అక్కడ రెండో విడత పోలింగ్ ఈనెల 29న ఉంటుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో పాటు ఇప్పటికే పోలింగ్ పూర్తయిన అస్సాం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

# కల్వల ప్రాజెక్ట్, తనుగుల చెక్ డ్యాంలను పునరుద్ధరించండి.. ప్రణవ్

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ప్రణవ్.
- త్వరలో పనులు చేపడతా మని హామీ.
- వీణవంక, జమ్మికుంట మండలాల్లోనీ రైతుల సాగు నీరు అందించే కల్వల ప్రాజెక్ట్.



**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ:**

వీణవంక, జమ్మికుంట మండలాల్లోనీ రైతుల సాగు నీరు అందించే కల్వల ప్రాజెక్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ సచివాలయం లోని వారి ఛాంబర్ లో కలిసి విన్నవించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ మేరకు ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే గుంపుల-శంభునిపల్లి గ్రామాల పరిధిలోని తనుగుల చెక్ డ్యాంను కూడా త్వరితగతిన పునరుద్ధరణ చేయాలని కోరారు. రైతులకు సాగు నీటి విషయంలో ఇబ్బందులు కలగకుండా చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో పనులు మొదలు పెడతామని తెలిపారు.

# అల్లిపూర్‌లో ఘనంగా ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

## (వరల్డ్ ఎర్త్ డే )






**రాయికల్, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే ) వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, భూతాపం (గ్లోబల్ వార్మింగ్ ) తగ్గించడం మరియు ప్లాస్టిక్ రహిత సమాజంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యం వల్ల భూమి మనుగడ ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే తరాలకు సురక్షితమైన భూమిని అందించాలంటే ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.పజీవశాస్త్ర ఉపాధ్యాయులు బొమ్మకంటి రవికుమార్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల వస్తున్న మార్పులను వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలని, ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. “మన భూమి – మన భవిష్యత్తు” అనే నినాదంతో పర్యావరణాన్ని కాపాడుకుంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలను నాటారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ధరిత్రీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంతరావు, రాజేందర్, రాజశేఖర్, జీవన్ రెడ్డి, మల్లారెడ్డి, రజిత, రతిలాల్, ఆనంద్ గ్రామస్తులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



**రాయికల్, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో హిందూ సమ్మేళనం కరపత్రం బుధవారం ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీనుగు రాజగంగు అలాగే హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షులు అల్లకొండ చంద్రశేఖర్ గ్రామ పెద్దలు భోగ మల్లయ్య చింతలపల్లి గంగారెడ్డి గ్రామ ఉపసర్పంచ్ తునికి రంజిత్ మరియు గుగ్గిల రాము డాక్టర్ గంగాధర్ బత్తిని రాజేశం ఘనవేని అశోక్ పుల్ల కిషన్ అంతడుపుల గంగారం తునికి నరేష్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగులకు అండగా యూత్ ఫర్ ఫౌండేషన్

## 24 మందికి ఉపాధి పరికరాల పంపిణీ

## ఇన్చార్జి మోరే కృష్ణ వెల్లడి

**గన్నేరువరం, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**



దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యూత్ ఫర్ ఫౌండేషన్ ఎనిమిది మండలాల ఇన్చార్జి మోరే కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని యూత్ ఫర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ కేంద్రంలో దివ్యాంగులకు స్వయం ఉపాధిపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద దివ్యాంగులను గుర్తించి, వారి నైపుణ్యాలకు పదును పెట్టి వ్యాపార రంగంలో రాణించేలా చేయూతనివ్వడం ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడినప్పుడే నిజమైన సాధికారత లభిస్తుందని అన్నారు. 24 మంది అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసి, వారికి ఉచితంగా స్వయం ఉపాధి పరికరాలను పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా వారు మెరుగైన ఉపాధిని పొంది ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ పాశం ఎల్లయ్య, ట్రైనర్ శివరాత్రి శారద, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కొలుపుల మహేందర్, దివ్యాంగులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలి

- వ్యతిరేక ఐక్య పోరాట అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిరసన దీక్షలు.
- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ టాప్ర ఆధ్వర్యంలో.
- డంపు ప్రాజెక్టు నిర్మాణం వలన చెత్తలోని రసాయనాలు భూమిలో ఇంకడం.
- దాదాపు 25 కిలోమీటర్ల వరకు భూమిలోని నీరు కలుషితమై ఎలాంటి పంటలు పండవు.
- కలుషిత నీరు త్రాగడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి ప్రాంత ప్రజలు గురి.
- జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య.





**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ:**

హుజరాబాద్ పట్టణానికి సిర్సపల్లి గ్రామ శివారుకు మధ్యలో ప్రతిపాదించిన వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు రద్దు కొరకు వేస్ట్ టు ఎనర్జీ వ్యతిరేక ఐక్య పోరాట అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గత నెల రోజులు గా నిరసన దీక్షలు కొన సాగుతున్న సందర్భంలో బుధవారం రోజు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్ ఆధ్వర్యంలో బుధవారం రోజు నిరసన దీక్షను కొన సాగించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష పోరాట నాయకులు మాట్లాడుతూ, వేస్ట్ టు ఎనర్జీ డంపు ప్రాజెక్టు నిర్మాణం వలన చెత్తలోని రసాయనాలు భూమిలో ఇంకిపోవడం వల్ల దాదాపు 25 కిలోమీటర్ల వరకు భూమిలోని నీరు కలుషితమై ఎలాంటి పంటలు పండక పోవడమే కాకుండా కలుషిత నీరు త్రాగడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వేస్ట్ టు ఎనర్జీ లో భాగంగా ఎనర్జీని ఉత్పత్తి చేయుటకు చెత్త పదార్థములను కాల్చడం వలన వచ్చేటువంటి డయాక్సిన్ వంటి విష వాయువులు గాలినికలుషితం చేయడం మూలంగా పరిసర ప్రాంతాల ప్రజలు లంగ్స్ క్యాన్సర్ కు గురికావడమే కాకుండా మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు జలుబు, దగ్గు, వంటి దీర్ఘకాలిక వ్యాధులతో అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని ఆందోళనను ఆవేదనను వ్యక్తం చేసినారు. ఇప్పటికైనా ఈ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పార్టీలకతీతంగా ముందుకువచ్చి ఐకమత్యంగా ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దు చేయించవలసిన బాధ్యత నాయకులందరి పైన ఉందని ఈ వేదిక ద్వారా డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల యొక్క ఆవేదనను గమనించి ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేస్తున్నట్లు వెంటనే ప్రకటించాలని కోరుతూ, ఈ ప్రాజెక్టును జనావాసాలు లేని ప్రాంతానికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలకల ఈశ్వర్ రెడ్డి, కొలిపాక సమ్మయ్య, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, తులసి లక్ష్మణామూర్తి, పిరమిడ్ సొసైటీ సభ్యులు అనిల్, తడిక మల్ల శేఖర్, పెన్షనర్స్ బి.వెంకటయ్య, జి. సాంబయ్య, డి.హరికిషన్, జి. బుచ్చిరాజం, ఎం.వీరస్వామి, టి.రమేష్, మేకల మొగిలి, టి. శ్రీహరి, సాదుల రవీందర్, బీసీ నాయకులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, రావుల రాజేష్, ఇప్పకాయల సాగర్, మార్త రవీందర్, జెకె.ప్రభాకర్, మావునూరి ప్రవీణ్, గోస్కుల మధుకర్, నడిగోటి రమేష్, కొలిపాక క్రాంతి, ఆర్ టి ఐ సభ్యులు పల్లె సతీష్, బండ నరేందర్, ఎగ్గొజ్ ప్రసాద్, శనిగరం రవీందర్, తిరగ మల్ల నాగార్జున, స్టీరింగ్ కమిటీ సభ్యులు తూముల హనుమంతరావు, వేల్పుల రత్నం, వెంకట్రావు, తునికి సమ్మయ్య, పర్లపల్లి అశోక్, పోగు సమ్మయ్య తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి..రోడ్డెక్కిన బీజేపీ

- భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకో, ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.
- రంగంలోకి దిగిన పోలీసులు బిజెపి నాయకులు కార్యకర్తల మధ్య తోపులాట, బిజెపి శ్రేణుల అరెస్ట్.
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఊరుకోం.?డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గాలి.?
- హుజురాబాద్ ప్రజానీకానికి, రైతాంగానికి కీడు, హాని తలపెట్టాలని చూస్తే ఎంతకైనా తెగిస్తాం.?
- ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళితే తీవ్ర పరిణామాలు.
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.








**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు నిర్ణయాన్నిఉపసంహరించుకోవాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుజురాబాద్ పట్టణ, రూరల్ నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిఆధ్వర్యంలో రోడ్డెక్కారు. హుజురాబాద్ పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన, రాస్తారోకోచేపట్టారు. బిజెపి శ్రేణులు చేపట్టిన రాస్తారోకోతో ఎక్కడిక క్కడ వాహనాలుస్తంభిం చిపోయా యి. ట్రాఫిక్ కు తీవ్ర అంత రాయం ఏర్పడింది. పరిస్థితిని చక్కదిద్దడానికి పోలీసులు రంగ ప్రవేశం చేసి నాయకులు కార్యకర్తలను చదరగొట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులకు బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం తోపులాట జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను కూడా ఈ సందర్భంగా దహనం చేశారు. అనంతరం బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ,శాంతియుతంగా నిరసన చేపట్టిన బిజెపి శ్రేణులపై పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు దారుణమని మండి పడ్డారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన పర్యావరణ కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజలకు ఆరోగ్య నష్టం, రైతులకు పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే చిత్తనిల్వల వల్ల భూగర్భ జలాలు కలుషితం కావడం, పంటలు నష్టపోవడం, పశువులకు ఇబ్బంది కలిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడాలేనివిధంగా హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పూనుకొని ఇక్కడి ప్రాంతంలో అశాంతిని, అల్లకల్లోల్లాన్ని సృష్టించిందని తీవ్ర విమర్శలు చేశారు. నెల రోజులుగా హుజురాబాద్ లోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు జేఏసీగా ఏర్పడి డంపింగ్ యార్డ్ రద్దు కోసం పోరాటాలు, ఉద్యమాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని మండి పడ్డారు. ప్రజల, రైతుల జీవితాలతోచెలగాటమాడుతామంటే ఊరుకోమని, వారి కోసం ఎంతకైనా తెగిస్తామని ఆయన ఈ సందర్భంగా వార్నింగ్ ఇచ్చారు. ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండా, గుర్తించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ప్రజావ్యతిరేక తనుమూటగట్టుకుందన్నారు. హుజురాబాద్ ప్రజలంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై ఆగ్రహంగా ఉన్నారని ఆ ఆగ్రహం కట్టలు తెంచుకోక ముందే డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు రాజకీయ డ్రామాలే చేస్తున్నాయన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం కపట నాటకాలు ఆడుతున్నారని, ఈ విషయంలో ఆ పార్టీలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. ఆ రెండు పార్టీలురాజకీయాలు పక్కనపెట్టి ప్రజల, రైతుల భవిష్యత్తు కోసం ఆలోచన చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనాతన మొండి వైఖరిని మార్చుకొని, డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకో వాలని, డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన వెంటనే చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, హుజురాబాద్ సత్త చూపెడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, పారుపల్లి కొండాల్ రెడ్డి, బైరెడ్డి, రమణ రెడ్డి, కొలకాని రాజు, దొంత రవేణి రమేష్, ర్యాకంశ్రీనివాస్, సైదాపూర్ మండల అధ్యక్షులు దెంచనాల శ్రీనివాస్, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల నిర్మల రెడ్డి, జిల్లా నాయకులు మాడ వెంకట్ రెడ్డి, సంపత్ రావ్, నర్సింహ రాజు, కౌన్సిలర్లు మోలుగురి సుమలత, పంజాల మనోజ్, తూర్పాటి లక్ష్మి దుర్గ, శీలం శ్రీనివాస్, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, కొలిపాక శ్రీనివాస్, తిప్పబత్తిని రాజు, నరాల రాజశకర్, దామేరా అనురాగ్, మంచికట్ల మురళి, పదారి సుమన్, మోడపు వినయ్, చైతన్య రెడ్డి, బైరెడ్డి, సంపత్ రెడ్డి, చిదురాల రాణి, బందారు లావణ్య, తిరుపతి రెడ్డి, వెంకట్ రావ్, దేవా, రావుల శ్రీనివాస్, పంజాల లక్ష్మి, బిజెపి రాష్ట్ర, జిల్లా వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం, మొక్కజొన్న
# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కమలాపూర్, ఇల్లంతకుంట, వీణవంక, జమ్మికుంట మండలాలలో కొనుగోలు కేంద్రాలు.**

**రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు చెయ్యాలి.**

**తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టద్దు?కోతలు విధించ కుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలి.**

**మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలి..**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.**





**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ:**
కమలాపూర్ మండలం, ఇల్లంతకుంట మండలం, వీణవంక మండలం, జమ్మికుంట మండలాలలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగానిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని, అనవసరంగా కోతలు విధించ కుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని సూచించారు. అదేవిధంగా మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని, తేమ శాతం కొంచెం అటు ఇటు ఉన్నా రైతులకు అనుకూలంగా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. రవాణా చేసే ధాన్యంని జీపీస్ లో ఆన్లైన్ చేసి రైతులు అనవసరంగా ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, వెంటనే ఆ నిర్ణయాన్ని రద్దు చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతులు మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, తూకం, హమాలి, రవాణా చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించ బోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్య పై మంత్రి వివేకు వినతి


**మంత్రి వివేక్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత సొల్లు బాబు.**

**హుజురాబాద్ ప్రాంతంలో నెలకొన్న డంపింగ్ యార్డ్ నిరసనల విషయాన్ని మంత్రి దృష్టికి.**

**రోజురోజుకు తీవ్రరూపం, వెంటనే సమస్యపరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.**

**స్పందించిన మంత్రి వివేక్, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి పరిష్కారం కోసం హామీ.**



**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ:**
హైదరాబాద్ సచివాలయంలో బొగ్గు గనుల శాఖ, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డంవివేకానంద వెంకట స్వామిని హుజురాబాద్‌కు చెందిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొల్లు బాబు బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రాంతంలో నెలకొన్న డంపింగ్ యార్డ్ నిరసనల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాడు. డంపింగ్ యార్డ్ కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పర్యావరణ సమస్యలు, ఆరోగ్యంపై పడుతున్న ప్రభావాన్ని సొల్లు బాబు వివరించాడు. ప్రజల ఆందోళనలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నా యని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరాడు. ఈ విషయంపై స్పందించిన మంత్రి వివేక్, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సొల్లు బాబు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

## కాంగ్రెస్ ప్రభుత్వం
## రైతు ప్రభుత్వం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**రామగుండం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**
పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని అన్నారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నా మన్నారు వరి పండించిన రైతులెవరు అధైర్య పడవద్దని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలువు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయని అలాంటివి ఏవి లేకుండా నేడు ఒక్క గింజ కూడా కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు.రైతులు ఎవరు అధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషన్ ...

**పక్వాన్ కార్యక్రమం: అచ్చన్న పల్లి.**



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ అచ్చన్న పల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోషన్.. పక్వాన్ లో భాగంగా గర్భ వాతులకు శ్రీమంతాలు, 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ జరిపి, వారికి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. అచ్చన్న పల్లి సర్పంచ్ ఎన్. శంకర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పిల్లలకు, గర్భవతులకు పోషక ఆహార పదార్థాలు మరియు పాలు, గుడ్లు అందిస్తారని ,ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. పిల్లలకు పౌష్టిక ఆహారము మరియు ఆటపాటలతో పాటు అక్షరాలు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో కే. శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సూపర్వైజర్ సరిత, సర్పంచ్ ఎన్. శంకర్, ఉప సర్పంచ్ డి తిరుపతి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ ఎల్. సులోచన, ఆశ వర్కర్ కే. పుష్పలత, గర్భవతులు, బాలింతలు మరియు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 59వ డివిజన్‌లో పర్యటించిన
# రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**ప్రగతి ప్రణాళికలో భాగంగా**







**రామగుండం ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**
గోదావరిఖని లో 99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా 59వ డివిజన్ లో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు అధికారులతో సమీక్ష నిర్వహించి రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు

## మృతి చెందిన ఏజెంట్
# కుటుంబానికి ఆర్థిక సహాయం

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కుసుమ శ్రీనివాస్.**

**ఎల్ఐసి ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వేల రూపాయల ఆర్థిక సహాయం.**



**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ:**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎల్ఐసి ఏజెంట్ కుసుమ శ్రీనివాస్ కుటుంబాని కి ఎల్ఐసి ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జమ్మికుంటకు చెందిన కుసుమ శ్రీనివాస్ ఆదివారం రోజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఈ ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పంజాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహారెడ్డి, డైరెక్టర్ కొండ తిరుపతి, సంఘ సభ్యులు వడ్డే రమేష్, నాగవెల్లి శ్రీనివాస్, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
## మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం లోని వేములవాడ అర్బన్ మండలం మారుపాక, చంద్రగిరి, సంకే పెల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడు తూ,రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని అన్నారు. రైతులకు విద్యుత్తు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు మరియు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందనితెలిపారు. రైతు బంధు, రుణమాఫీ వంటి కార్యక్రమాలు విజయవంతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, డైరెక్టర్లు దయత కుమార్, ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసాగర్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెల్లి కనకయ్య మరియు ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థకు రూ 30 లక్షల

# విలువైన రెండు ట్రాక్టర్‌లు,రెండు ఆటో ట్రాలీలు

### ఆర్ ఎఫ్ సి ఎల్ కు కృతజ్ఞతలు

### తెలిపిన రామగుండం మేయర్ మహంకాళి స్వామి





**రామగుండం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**

గోదావరిఖని లో ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ ఆర్ ఎఫ్ సి ఎల్ సామాజిక భాధ్యత గా రామగుండం నగర పాలక సంస్థ కు రూ 30 లక్షల విలువైన రెండు ట్రాక్టర్ లు , రెండు ఆటో ట్రాలీ లు ఇచ్చినందుకు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కృతజ్ఞతలు తెలిపారు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో బుధవారం ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ యూనిట్ హెడ్ ఎస్. కె. జిందాల్ ట్రాలీలతో సహా రెండు ట్రాక్టర్ లు ( స్వరాజ్ 735 ఎఫ్ ఇ మోడల్ ) , రెండు ఆటో ట్రాలీ లను ( మహేంద్రా సూపర్ క్యారీ ) నగర పాలక సంస్థకు అప్పగించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ గారు మాట్లాడుతూ రామగుండం నగరం పూర్తిగా ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత ప్రాంతమైనశీదున కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద మున్సిపల్ కార్పొరేషన్ కు మరింత సహకరించవల్సిన అవసరం ఉందని అన్నారు. తాము లేఖ రాసిన విధంగా మరో వెయ్యి వీధి దీపాలు కూడా ఇవ్వాలని కోరారు. లాభాల ప్రకారం ఐదు నుండి పదకొండు కోట్ల రూపాయలు సి ఎస్ ఆర్ కింద కేటాయించాల్సి ఉందని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థకు పూర్తి స్థాయిలో తాము సహకరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ).రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ , ఆర్ ఎఫ్ సి ఎల్ జిఎం ( ఓ అండ్ ఎం ) ప్రేమ్ కుమార్, సీనియర్ మేనేజర్ ( సి ఎస్ ఆర్ ) వెంకట్ రెడ్డి , కంపనీ అధికారులతో పాటు కార్పొరేటర్లు కొలని కవిత , వడ్లూరి రవి , నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్





**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ నియోజకవర్గం, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దులూరు గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఘనంగా ఎమ్మెల్యే కు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## ప్రధానోపాధ్యాయులు బానోత్ రవీందర్ నాయక్, 3వ వర్ధంతి వేడుకలు

### ఘనంగా నివాళులు అర్పించిన సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిసెట్టి రాజు..



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**

సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గ కోహెడ మండలం వెంకటేశ్వర పల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో (ఎంపీపీఎస్) మాజీ ప్రధానోపాధ్యాయులు బానోత్ రవీందర్ నాయక్ 3వ వర్ధంతి వేడుకలు సామాజిక కార్యకర్త ,కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ హాస్పిటల్ లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బానోత్ రవీందర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా చాలా రోజులు పనిచేసి గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ పాఠశాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని, గ్రామంలో పెద్దల సహకారంతో అనేక కార్యక్రమాలు చేశారు అని గుర్తు చేశారు. విద్యార్థుల నైపుణ్యం ను పెంచే ఆటలు క్విజ్, కబడ్డీ, కోకో, గేమ్స్ మండల స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని, విద్యార్థులను క్రమశిక్షణ మంచి ప్రవర్తన, దేశభక్తి నీ పెంపొందించే విధంగా బోధన చేసేవారని అన్యోన్యంగా ఉంటూ నీతి నిజాయితీకి మారుపేరుగా రవీందర్ నాయక్ నిలిచారని, ఆయన సేవలను కొనియాడారు. వారు లేని లోటు పాఠశాలకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరికోలు కృష్ణ, వాసాల సమత ,సునీత, స్వరూప, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం: చందుర్తి



**వేములవాడ, ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి మండల కేంద్రంలో ఈరోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లీ కార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా చందుర్తి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో దిష్టి బొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు మొకిలె విజయేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని మోదీ నీ ఉద్దేశించి ఖర్గే రాజకీయ ఉగ్రవాది అని వ్యాఖ్యానించడం అత్యంత హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు.

దేశ ప్రధానిని ఉగ్రవాదితో పోల్చడం ఖర్గే దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఈ వ్యాఖ్యలపై ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఖర్గే కు వ్యతిరేకంగా బిజెపి నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు, మర్రి మల్లేశం, ఉపాధ్యక్షులు గడిగొప్పుల జీవన్, యువ మోర్చా మండల అధ్యక్షుడు మోత్కుపల్లి రాజశేఖర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు పాటి సుధాకర్, నాయకులు మర్రి రాజు, చర్లపల్లి మహేష్, బూతు అధ్యక్షులు సిరికొండ తిరుపతి, తోట శంకర్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీతకు ఘన సన్మానం

### తల్లి పేరున గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సొంత డబ్బుతో కార్యక్రమాలు.

### లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ (అమెరికా) వారు గుర్తించి సోషల్ వర్క్ లో డాక్టరేట్.

### డాక్టరేట్ అవార్డు పొందిన డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ను శాలువాతో సన్మానం.





**హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ:**

బుధవారం రోజు హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ వారు లుసియానా రీసర్చ్ యూనివర్సిటీ (అమెరికా) వారిచే గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి, రత్నం ఇతర వాకర్స్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరముల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందించడం, పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం, టాలెంట్ నిర్వహించడం, వృద్ధులకు దుస్తులు అందించడం, వ్యాధి గ్రస్తులకు ఆర్థిక సాయం అందించడం, ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ అందించడం, ఇలా చాలా కార్యక్రమాలు తల్లి పేరున గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సొంత డబ్బుతో పెద్ద మొత్తంలో కార్యక్రమాలు నిరంతరము నిర్వహించడం లాంటి చాలా కార్యక్రమాలు లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ(అమెరికా) వారు గుర్తించి సోషల్ వర్క్ లో డాక్టరేట్ ఇవ్వడము మాకు చాలా ఆనందపరిచిందని, ఇన్ని రోజులకు మీ సేవకు ఫలితము దక్కిందని వాకర్స్ అందరూ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమం లో హుజరాబాద్ వాకర్స్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో అంబలి, చలివేంద్రం,చల్ల ప్రారంభం

### శివాజీ యువసేన సేవా కార్యక్రమానికి విశేష స్పందన

### చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో

**రామగుండం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రం, చల్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది నిర్వహించే ఈ సేవా కార్యక్రమం ఈసారి కూడా కొనసాగించడంతో స్థానికుల్లో ఆనందం వ్యక్తమైంది గ్రామ సర్పంచ్, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువసేన అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.ఈ సందర్భంగా అంబలి పంపిణీ కార్యక్రమాన్ని కీర్తిశేషులు తాటికొండ సుదర్శన్, తాటికొండ వీరచారి జ్ఞాపకార్థంగా తాటికొండ రమేష్ బాబు నిర్వహించారు. సేవా కార్యక్రమానికి సహకరించిన రమేష్ బాబు వారి కుటుంబ సభ్యులకు ఛత్రపతి శివాజీ యువసేన తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఎండల తీవ్రతలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ కార్యక్రమం మానవతా విలువలకు నిదర్శనంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు

## ఘనంగా ఉపాధ్యాయులు మాగు

# హరినాథ్ శర్మ పదవీ విరమణ వేడుక

**ఎండపల్లి, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గోడిసెలపేట గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం ఉపాధ్యాయునిగా సేవలు అందించి, నేడు పదవీ విరమణ పొందుతున్న మహారాజ మాగు హరినాథ్ శర్మ కి గ్రామస్తులు ,పాఠశాల సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ మేడం గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సర్పంచ్ సానుకూలంగా స్పందిస్తూ, “మా గ్రామంలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది పదవీ విరమణ పొందుతున్న గురువులకు గౌరవపూర్వకంగా వీడ్కోలు పలకడం మా గ్రామ బాధ్యత” అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమ పూర్తి నిర్వహణ బాధ్యతను తామే తీసుకుంటామని ముందుకు వచ్చి, కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ ఆత్మీయ వీడ్కోలు సభలో పలువురు ప్రముఖులు పాల్గొని హరినాథ్ శర్మ సేవలను కొనియాడారు.ఈ వేడుకలో హఫీజ్ (గ్రామ పంచాయతీ కార్యదర్శి),గోపు భాగ్య కేశవ్ (ఉప సర్పంచ్),ఓరగంటి లత (విద్యా కమిటీ చైర్మన్),ఎం జి ర్ (కె ర్) టీమ్ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం, పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హరినాథ్ శర్మని శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి, ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో గడవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# స్తంభించిన రవాణా వ్యవస్థ

### ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు విఫలం

### సమ్మె బాటలో సిబ్బంది డిపోలో పరిమితమైన ఆర్టీసీ బస్సులు

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో ఆర్టీసీ జేఎస్టీ యాక్షన్ కమిటీ జరిపిన చర్చలు విఫలం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు అర్ధరాత్రి నుంచి సమ్మె పాట పట్టారు. దీంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని డిపోలలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. అర్ధరాత్రి సమ్మె బాట పట్టిన ఆర్టీసీ కార్మికులు అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ డిపోల ముందు బయట నుంచి నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన మేనిఫెస్టో వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఆర్టీసీ కార్మికులకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లులను బకాయిలను వెంటనే విడుదల చేయాలని 2017 నుంచి అలవెన్సులు అమలు చేయాలని కార్మికులకు డిమాండ్ చేశారు. వీటితోపాటు 2021 నాటి పేరు రివిజన్ 30% ఫిట్మెంట్ అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేసేవరకు పోరాటాలు కొనసాగిస్తామని కార్మికులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం కూడా ఇదేవిధంగా ఆర్టీసీ కార్మికులను తప్పుడు మాయమాటలతో అప్పుడు హామీలతో ఎన్నికల ముందు కార్మికులను నమ్మించి మోసం చేసి ఎన్నికల తర్వాత గెలుపొంది ఇచ్చిన హామీలు అమలు చేయలేదని టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ గత ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా రెండున్నర సంవత్సరాలు కాలం గడిచిన హామీలు గాలికి వదిలిపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో కొత్త బస్సుల కొనుగోలు చేయాలని వర్క్ షాపులను బలోపేతం చేయాలని ఆర్టీసీ అప్పులను ప్రభుత్వం భరించాలని కార్మికుల డిమాండ్ చేశారు. అంతేకాక తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ఆర్టీసీ శాఖకు మూడు శాతం నిధులు కేటాయించాలని కార్మికుల పరిధినాలను ఎనిమిది గంటలకు తగ్గించాలని కమిటీల పేరుతో ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు ఆర్టీసీ కార్మికులు ఉమ్మడి జిల్లాలోని వనపర్తి, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, గద్వాల, నారాయణపేట, జడ్చర్ల, మహబూబ్ నగర్, తో పాటు అన్ని డిపోలలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయినప్పటికీ వనపర్తి డిపోలో మాత్రం ఆర్టీసీ బస్సులను ప్రైవేట్ డ్రైవర్లతో నడిపించడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో కార్మికుల మధ్య పోలీసుల మధ్య కొంత సేపు వాగివాదం నెలకొన్నది. కొంతమంది ప్రవేట్ డ్రైవర్లతో ప్రైవేటు అద్దె బస్సులు నడిపించడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బాధ్యత లేని డ్రైవర్లతో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం ఎంతవరకు సమంజసమని ప్రయాణికులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. డిపో మేనేజర్ నిర్లక్ష్యం వల్ల డ్రైవింగ్ అవగాహన లేని డ్రైవర్లతో బస్సులను నడిపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నలు వస్తున్నాయి. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా అన్ని ఆర్టీసీ డిపోల ముందు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి నుంచి పోలీసులు ఆర్టీసీ డిపోలను స్వాధీనంలో పెట్టుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచాలి

### - మండల విద్యాధికారి అబ్దుల్ రహీం

కల్వకుర్తి ఏప్రిల్ 22, (ప్రజా ప్రతిభ ) ;



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఉర్కొండ మండల విద్యాధికారి అబ్దుల్ రహీం పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి మండల పరిషత్ పాఠశాలను బుధవారం సందర్శించారు. ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరును పరిశీలించడం జరిగింది జరిగింది. విద్యార్థులకు నిర్వహించే ప్రశ్న పత్రాన్ని పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. సందర్భంగా ఎంఈఓ అబ్దుల్ రహీం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన ఉంటుందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచుటకు బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా స్థానిక ప్రజాప్రతినిధుల విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో విజయవంతం కావడానికి కృషి చేయాలని ఎంఈఓ అబ్దుల్ రహీం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వనపర్తిలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

### నియోజకవర్గంలోఎంపీ మల్లురవి విస్తృత పర్యటన

### వనపర్తి ఎమ్మెల్యే ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)





వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లురవి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి విస్తృతంగా పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మొదట వనపర్తి నియోజకవర్గం లోని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఆ తర్వాత పెద్దమందడి మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ మల్లు రవి ఆ తర్వాత వనపర్తి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఆ తర్వాత పక్కనే గల వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ద్వారా సింగల్ విండో సొసైటీల ద్వారా ఏర్పాటు చేసిన సన్నవడ్లు, దొడ్డు వడ్లు, మొక్కజొన్న కేంద్రాలను ఎంపీ డాక్టర్ మల్లు రవితో పాటు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. అంతేకాక చిట్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. తిరిగి గోపాల్పేట్ మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ను ప్రారంభించారు. అదేవిధంగా అదే గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి గోపాల్పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ప్రారంభించారు. ఆ తర్వాత గోపాల్పేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. తిరిగి వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో 2.55 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటుచేసిన సిటీ స్కానింగ్ యూనిట్ ను ప్రారంభించారు. అక్కడి నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించి సాయంత్రం జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల వెటర్నరీ భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లురవి తో పాటు వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి తో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పుట్టోజు బ్రహ్మచారి, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, కౌన్సిలర్ విజయలక్ష్మి , తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మీద అనుబంధ సంఘాల నాయకులు గ్రామ సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్మ టెక్నాలజీలో కేజిబివి ఆణిముత్యాలు

### బి.అరుణ,రాధికను అభినందించిన కేవిపిఎస్...

### జిల్లా ఉపాధ్యక్షులు మ్యాతరి వెంకట్రాములు..

మదనపురం ప్రతినిధి( పాశం దామోదర్) ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ )



మదనాపురం కేజీబీవీ ఫార్మా టెక్నాలజీ మొదటి సంవత్సరంలో బి.అరుణ,రాధిక మంచి ఉత్తమ ర్యాంకులు సాధించారు. బుదవారం నాడు నెల్విడి,రామన్పాడ్ గ్రామాలలోని వారి ఇండ్ల దగ్గరికి కేవిపిఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మ్యాతరి వెంకట్రాములు అధ్వర్యంలో నాయకులు వెళ్లి విద్యార్థినీలను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందు ముందు మంచి పలితాలు సాధించి తల్లితండ్రులకు,కేజీబివి కళాశాలకు మంచి పేరును తీసుకువచ్చి లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు. ఆకాంక్షించారు. అనంతరం బాలికల తల్లిదండ్రులను కొనియాడుతూ అభినందించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు బడుగుల దావీద్, నాయకులు కోటకొండ చెన్నయ్య, మనివర్ధన్,శ్రీకాంత్,చంద్రాయుడు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో క్వార్టర్ కౌన్సిలింగ్



రామగుండం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

ఆర్జి-1 ఏరియా లో క్వార్టర్ కౌన్సిలింగ్ రామగుండం రీజియన్ లో విధులు నిర్వహిస్తున్న క్యాటగిరి - 1 నుండి క్యాటగిరి - 6 ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి క్వార్టర్ అలాట్ మెంట్ కమిటి ప్రతినిధులుగా ఆర్జి-1 పర్సనల్ మేనేజర్ హాజరయి కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో డి, టి-2, ఎం.డి, ఎస్.టి.2 ఐ.బి కాలని, శారదానగర్, బస్టాండ్ కాలని, జియం ఆఫీస్ కాలని పవర్ హౌజ్ కాలని, జవహర్ నగర్, తిలక్ నగర్ లోని మొత్తం 341 క్వార్టర్స్‌కు గాను 163 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 45 క్వార్టర్ లను పూర్తి పార దర్శకంగా అధికారుల సమక్షంలో ఉద్యోగులకు కేటాయించటం జరిగింది ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, సీనియర్ పివో ఫిరోజ్ ఖాన్, సంక్షేమ అధికారులు నిహాల్ సాయి, గణేష్, ఆఫీస్ పివో దేవచారి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, సెక్యూరిటీ సిబ్బంది తిరుపతి, శ్రీకాంత్, సాయి నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ఎండపల్లి, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని రాజక్కపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుశనపల్లి శ్రీనివాస్ మంగళవారం విద్యుత్ షాక్ తో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి మోకేనపల్లి సతీష్ బాధిత కుటుంబాన్ని బుధవారం రోజున వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు,వీరి వెంట ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు తాటి నాగరాజు వార్డు సభ్యులు చెన్న అంజయ్య, చెన్న ప్రేమ్ సాగర్, బచ్చల వినయ్, ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### తిరుమలంపల్లి సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ రెడ్డి



కోయిల్ కొండ ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ

వరి కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని కోయిలకొండ మండలం తిరుమలం పల్లి గ్రామ సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో చేపట్టిన వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకొని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సర్పంచ్ సూచించారు. రైతుల ఖాతాల్లోకి నేరుగా వరి ధాన్యము డబ్బులు పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి కేశవులు, గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో ప్రజల దాహం తీరుస్తున్న కొన్నూరు గ్రామ సర్పంచ్

### సొంత ఖర్చులతో

### అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ రసూల్ బి గుడూషా

మదనపురం ప్రతినిధి (పాశం దామోదర్) ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ )




మదనాపురం మండలం కోన్నూరు గ్రామంలో స్థానిక ప్రజలకు వేసవి కాలంలో శీతలపానీయం అందించేందుకు సొంత ఖర్చులతో గ్రామ సర్పంచ్ రసూల్ బి గుడూషా ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గత సంవత్సరం లాగానే ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ముఖ్యమైన సేవా కార్యక్రమంగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వేసవి తీవ్రతను ఎదుర్కొనేందుకు అంబలి వంటి సంప్రదాయ పానీయాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఉచితంగా అంబలి అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెంటన్న, నరసింహ , నాగరాజు, మొగిలన్న, దాసరి కొండన్న, షాలిమియా, చెంద్రయ్య, ఖాజా,చోటుమియా, మల్లికార్జునరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజాప్రతినిధులు మరియు యువకులు పాల్గొన్నారు. గ్రామంలో ఈ సేవా కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌ను అభినందించారు. ఈ అంబలి కేంద్రం ద్వారా ముఖ్యంగా కార్మికులు, ప్రయాణికులు, వృద్ధులు చల్లని పానీయం పొందుతూ ఉపశమనం పొందుతున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి తోడ్పడతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## శ్రీ సీతారామాంజనేయ ఆలయ ప్రారంభోత్సవానికి హాజరవుతున్న మాజీ ఎమ్మెల్యే

### ఎస్ రాజేందర్ రెడ్డి



కోయిలకొండ ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ

కోయిలకొండ మండలం కొత్తలాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ సీతా రామాంజనేయ ఆలయ ప్రారంభోత్సవానికి నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి హాజరవుతున్నారని కొత్లాబాద్ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి, గ్రామ పెద్దలు బిజ్జారం మాధవులు, భూపాల్ రెడ్డి తెలిపారు. ఆలయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వా న పత్రిక అందజేయడం జరిగిందన్నారు . గ్రామంలో నవగ్రహాల ప్రతిష్టాపన, వివిధ దేవతామూర్తుల ప్రతిష్టాపనలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడా పోటీలు

### - ప్రారంభించిన పార్లమెంట్ ఇన్చార్జ్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 22, ( ప్రజా ప్రతిభ) ;

ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ భారతదేశపు అతిపెద్ద క్రీడా వేదిక క్రీడలు కొనసాగుతున్నాయి. బుధవారం రోజు క్రీడలలో భాగంగా పాలమూరు స్టేడియం గ్రౌండ్లో...పార్లమెంట్ ఇంచార్జ్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి , కార్పొరేటర్ కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి.. రన్నింగ్ పోటీలను జండా ఊపి ప్రారంభించారు.... ఈ కార్యక్రమంలో నారాయణపేట మహబూబ్‌నగర్ ..ఇంచార్జ్ లు పాల్గొన్నారు... వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 9న ప్రారంభమైన సంసద్ ఖేల్ మహోత్సవ్ ఏప్రిల్ 24 న ముగియనుంది.గ్రామీణ క్రీడాకారులను వెలికి తీసి పెద్ద కార్యక్రమం నిర్వహించినందుకు పార్లమెంటు పరిధిలో ఉన్న క్రీడాకారులు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తాటి

### - కోటమ్మతల్లి దర్శనం

### - ఓణీల అలంకరణ వేడుక





ములకలపల్లి , ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని జగన్నాథపురం పంచాయతీ నర్సాపురం గ్రామంలో కోటమ్మ తల్లి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ సన్నిధిలో పామర్తి జగన్నాథరావు మనవరాలు పామర్తి హరి – అనూష దంపతుల కుమార్తె రోషిని పూజా ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో నందమూరి సురేష్, కాసాని నాగప్రసాద్, కర్నాటి రమేష్, గాదెగోని వెంకటేష్ గౌడ్, మరీదు నాగు, పామర్తి వెంకటేశ్వరరావు, కృష్ణ, కాసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

కల్వకుర్తి ఏప్రిల్ 22, ( ప్రజా ప్రతిభ ) ;



అకాల వర్షంతో పిడుగుపాటుకు రెండు జెర్సీ ఆవులు మృతి చెందిన సంఘటన మండలములో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని బాల్యలోక్య తండా గ్రామ పంచాయతీలో కేతవత్ చంద్య నాయక్ అనే రైతుకు చెందిన రెండు జెర్సీ ఆవులు మంగళవారం రాత్రి జరిగిన అకాల వర్షం, పిడుగుపాటుకు రెండు ఆవులు అక్కడికక్కడే మరణించాయి. తనకు జీవనాధారమైన ఆవులతో రైతు నిత్యం వ్యవసాయం చేసి తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తనకు తిండి పెట్టే ఆవులు మరణించడంతో ఆ రైతు కుటుంబం కన్నీరు మున్నీరయింది. దాదాపు లక్ష యాభై వేల విలువ గల ఆవులు అకస్మాత్తుగా మరణించడంతో ఆ రైతు కుటుంబం రోడ్డున పడినట్లు అయింది. ప్రకృతి వైపరీత్యం వల్ల ఆవులు చనిపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తండావాసులు, రైతులు కోరుతున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటాం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయూబ్ పాషా మండలంలోని బాల్యలోక్య తండాలో మంగళవారం సాయంత్రం పిడుగుపాటుకు గురై ఆవులు చనిపోయిన విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే



జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రోజు ఉర్కొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయూబ్ పాషా కాంగ్రెస్ నాయకులతో కలిసి బాల్యలోక్య తండాకు వెళ్లి చంద్రా నాయక్ కుటుంబానికి పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వారి వెంట స్థానిక సర్పంచ్ అంజమ్మ హనుమంతు, ఉప సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు పోలె రాజు, కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు గుంజ ఆదినారాయణ నాయకులు వెంకటయ్య , నరేష్,రమేష్ నాయక్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పాఠశాలలకు వేసవి సెలవులు

### ఈనెల 24 నుంచి జూన్ 11 వరకు సెలవులు

### వేసవి సెలవులలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల జాగ్రత్త

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఈనెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులను ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సెలవులు తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు వర్తిస్తాయని తిరిగి పాఠశాలలు 12న ప్రారంభం అవుతాయని తెలిపారు. ఎంతోకాలంగా వేసవి సెలవుల కోసం వేచి చూస్తున్నా విద్యార్థులకు ఈ సెలవులు ఎంతో ఊరట కలిగించాయి. మార్చి నెల నుంచి ఎండలు తీవ్రస్థాయిలో మండిపడుతున్న సందర్భంగా ఉక్కపోతతో అలమటిస్తున్న విద్యార్థుల కు వేసవి సెలవులు రాకతో విద్యార్థులలో ఆనందం సంతోషం అవధులు లేకుండా పోయాయి. వేసవి సెలవులు ప్రకటించడంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పట్టణ ప్రాంతాల నుంచి తమ తమ స్వగ్రామాలకు పల్లెబాట పట్టారు. గ్రామీణ ప్రాంతాల నుంచి చదువుల కోసం ఇతర పట్టణ ప్రాంతాలలో హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులు సెలవులు రాకతో ఇంటి ముఖం పట్టారు. గురుకుల పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు సాంఘిక సంక్షేమ హాస్టల్. ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలల్లోని అనేకమంది విద్యార్థులు ఎక్కడ చూసినా భారలు తీరి కనిపిస్తున్నారు. కానీ వేసవి సెలవులు ప్రకటించిన రోజే ఆర్టీసీ తెలంగాణ కార్మికులు సమ్మె బాట పట్టడంతో విద్యార్థులు తమ తమ గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. రవాణా వ్యవస్థ స్తంభించిపోయిన నేపథ్యంలో విద్యార్థులు తమ తమ గ్రామాలకు వెళ్లడానికి ఆర్టిసి బస్సులు లేక ప్రైవేట్ వాహనాల లో అష్ట కష్టాలు పడుతూ బయలుదేరుతున్న దృశ్యాలు కనిపించాయి. ముఖ్యంగా వేసవి కాలంలో సెలవులు రావడం కంటే విద్యార్థులను ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తతో తల్లిదండ్రులు చూసుకోవాలని వేసవి సెలవుల దృష్ట్యా ఎండలకు బయటకు వెళ్లకుండా చెరువులు కుంటలు సముద్రాల వైపు ఈత కోసం తమ తమ పిల్లలను పంపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వేసవి సెలవులను సంతోషంగా గడిపే విధంగా కృషి చేయాలని విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకనుంచి మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు తమ తమ పిల్లలను బయటకు పంపకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని సరదా కోసం వెళ్లి విషాదం తెచ్చుకోవద్దని విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులకు వివరిస్తూ పాఠశాల నుంచి ఇంటికి పంపించారు.





## సీతారామ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలి

### - వ్యవసాయ రంగానికి తిరుగుండదు

### - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### - ఎమ్మెల్యే జారె ఆది నారాయణ

ములకలపల్లి , ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, కో–ఆపరేటివ్, చేనేత అనుబంధ సంస్థల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మండలం లోని కమలాపురం, తొట్టిపంపు గ్రామాలలో సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలను పరిశీలించారు. ప్రాజెక్ట్ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించారు. అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గం యాతాలకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కేంద్రాన్ని సందర్శించి సత్తుపల్లి ట్రంక్ కెనాల్ కాలువ పనుల ప్రస్తుత స్థితిని సమీక్షించారు. పనులు సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.





## ఇందిరమ్మ గృహనిర్మాణంపై వివాదం అన్నది పూర్తిగా అసత్యం

### - యజమాని గాదరి వెంకన్న

తిరుమలాయపాలెం/ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై వస్తున్న వివాద వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఇంటి యజమాని గాదరి వెంకన్న స్పష్టం చేశారు, తాత గాదరి బిక్షమయ్య సంపాదించిన ఆర్ అండ్ బి రోడ్డుకు తూర్పు 200 గజాలు, పడమర 200 గజాల స్థలాన్ని నలుగురు అన్నదమ్ములకు గ్రామ పెద్దల సమక్షంలో వయసు క్రమాన్ని పరిగణలోకి తీసుకుని సమానంగా పంచుకున్నామని తెలిపారు, పంపకాల సమయంలో గాదరి మల్లయ్యకు సమాచారం ఇచ్చినా హాజరు కాలేదని పేర్కొన్నారు, తల్లిదండ్రుల సంరక్షణ, చివరి కార్యక్రమాలు కూడా అన్నదమ్ములంతా సమానంగా నిర్వహించామని చెప్పారు, తరువాత కాగితాలు తయారు చేసుకుని ఒక్కొక్కరికి 50 గజాల చొప్పున భాగాలు వచ్చినట్లు వివరించారు, తనకు వచ్చిన భాగంతో పాటు పెదనాన్న మరియు బాబాయి భాగాలను కొనుగోలు చేసి మొత్తం 100 గజాల స్థలంలో ఇల్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన తర్వాత పునాదులు వేస్తున్న సమయంలో అడ్డంకులు సృష్టించడంతో పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని, మూడు నెలలు పనులు నిలిపివేసినా ప్రత్యర్థి పరిష్కారం కోసం ముందుకు రాలేదని అన్నారు, పలుమార్లు పోలీస్ స్టేషన్ మరియు ఎంపీడీవో కార్యాలయంలో వివరణ ఇచ్చినా కూడా తప్పుడు ప్రచారం కొనసాగుతుందని విమర్శించారు, తనకు కేటాయించిన స్థలంలోనే నిర్మాణం జరుగుతుందని, ఎలాంటి అక్రమం లేదా భూ వివాదం లేదని స్పష్టం చేస్తూ ప్రజలు వాస్తవాలను గమనించాలని వెంకన్న కోరారు.



# “సుబ్లేడు” మండల కేంద్రంగా ప్రకటించాలి

### - స్పెషల్ ఆఫీసర్‌కు వినతి

### వనరులు సమృద్ధిగా ఉన్న సుబ్లేడు - చారిత్రక, పరిపాలనా ప్రాధాన్యం గుర్తించాలని డిమాండ్



తిరుమలాయపాలెం ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామ పంచాయతీని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు మందడి ఇజ్రాయిల్ పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు సుబ్లేడు గ్రామానికి ఇరువైపులా అనేక గ్రామాలు వ్యాపార, వైద్య, రెవెన్యూ అవసరాల కోసం ఆధారపడుతున్నాయని గ్రామానికి అవసరమైన వనరులు సమృద్ధిగా ఉన్నాయని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు సుబ్లేడు గ్రామం గతంలో మేజర్ గ్రామపంచాయతీగా రెవెన్యూ పరంగా కీలక కేంద్రంగా కొనసాగిందని తాలూకాల కాలంలో మహబూబాబాద్ నుండి నల్గొండ జిల్లాను ఆనుకుని వాణిజ్య కార్యకలాపాలు సాగాయని తెలిపారు వ్యాపార పరంగా ఇతర రాష్ట్రాలకు ధాన్యాన్ని రవాణా చేసిన చరిత్ర సుబ్లేడు గ్రామానికి ఉందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు అక్షర యోధుడు, ఉద్యమ జర్నలిస్ట్ సోయాబుల్లాఖాన్ ఈ గ్రామంలో జన్మించడం జిల్లాకు ప్రత్యేక గుర్తింపునిచ్చిందని మేధావులు తెలిపారు ఆయన హైదరాబాద్ నగరంలో ఇమ్రోజ్ పత్రికను స్థాపించి రజాకారుల ఆగడాలను ఎదిరిస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారని వివరించారు మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చేతుల మీదుగా గ్రామంలో ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేసి నిర్మించారని ఆ ఆసుపత్రి ద్వారా గతంలో పరిసర గ్రామాలకు వైద్య సేవలు అందాయని తెలిపారు అయోధ్య రామ మందిరం నిర్మాణ కాలంలో గ్రామంలో నిర్మించిన పోలీస్ స్టేషన్ ద్వారా పరిసర గ్రామాలకు చట్టపరమైన సేవలు అందించారని పేర్కొన్నారు గ్రామంలో వీఆర్వో నివాసం నిర్మాణం కూడా జరిగినట్టు తెలిపారు సుబ్లేడు గ్రామం నుండి విద్యాభ్యాసం చేసి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత పదవులు అధిరోహించినవారు ఉన్నారని గ్రామ పెద్దలు తెలిపారు గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల, ఎస్సీ ఎస్టీ హాస్టల్, ప్రభుత్వ ఆసుపత్రి, పశువుల ఆసుపత్రి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, పోస్టాఫీస్, పోలీస్ స్టేషన్, సినిమా హాల్, సహకార బ్యాంకు, ఆర్ఐ క్వార్టర్స్, ఆయుర్వేద ఆసుపత్రి వంటి అన్ని వసతులు ఉన్నాయని వివరించారు 13వ శతాబ్దం కాకతీయుల కాలం నుండి నిజాం నవాబుల కాలం వరకు ఈ గ్రామం రెవెన్యూ పరంగా ప్రాధాన్యం కలిగినదని ఫిర్కాగా కొనసాగిందని పేర్కొన్నారు సర్వే నంబర్ 149లో సుమారు 65 ఎకరాల భూమి ఉన్నట్టు గ్రామస్తులు సూచించారు సుబ్లేడు గ్రామం రఘునాథపాలెం, మంగలి బండ తండా, సుద్దవాగు తండా, కాకరవాయి, సోలిపురం, పైనంపల్లి, రాజారం, జూపెడ, బచ్చోడు తండా, లక్ష్మీదేవిపల్లి తండా, బీరోలు, ఏలువారిగూడెం, మేడిదపల్లి, మేకల తండా, మహందాపురం, ఇస్లావత్ తండా, హస్నాబాద్ 20 గ్రామ పంచాయితీ గ్రామాలకు సెంటర్ పాయింట్‌గా ఉండి అన్ని సేవలు అందించగల సామర్థ్యం ఉందని తెలిపారు తాలూకాల కాలంలో రెవెన్యూ ఫిర్కాగా సిస్తులు చెల్లించారని తెలిపారు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కూడా వినతిపత్రం సమర్పిస్తూ సుబ్లేడు గ్రామాన్ని తక్షణమే మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు

# బూర్గంపహాడ్‌లో ధాన్యం కొనుగోళ్ల కేంద్రం ప్రారంభం

### -ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

### -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తాతారావు.

బూర్గంపహాడ్, ఏప్రిల్22, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ న్యూస్... ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తాతారావు అన్నారు.మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్,ఉపసర్పంచ్ చేతుల మీదుగా ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని,రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, పి ఏ సి ఎస్ సి ఈ ఓ ప్రసాద్, మండల అగ్రికల్చర్ ఏవో శంకర్ తో పాటు స్థానిక నాయకులు భజన సతీష్, రైతులు భజన నాగం, భజన



నరసింహారావు,పేరం వెంకట రెడ్డి, మేకల వెంకన్న, గోనెల వెంకటేశ్వర్లు, గోనెల సతీష్, గాదె వెంకటేశ్వర రెడ్డి, పాశం రాజు తో పాటు పలువురు రైతులు, నాయకులు, పి ఏ సి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి సిఐ తుమ్మల శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు

సత్తుపల్లి, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ ) ::

సత్తుపల్లి పివిఎన్ సింగరేణి క్వార్టర్స్ లో పిల్లలకు వేసవి సెలవుల దృశ్య సొంత గ్రామాలకు వెళ్లడం మరియు ఎండాకాలంలో పెరుగుతున్న దొంగతనాల బెడదను దృష్టిలో ఉంచుకొని ఈరోజు సత్తుపల్లి సిఐ తుమ్మల శ్రీహరిని కలిసి కాలనీ సమస్యలను కోటేశ్వరరావు వివరించారు, క్వాటర్స్ లో నివసిస్తున్న కార్మిక కుటుంబాల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాత్రి పహార బలపరచాలని అనుమాన దస్పద వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు పోలీస్ విజిబిలిటీ పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ప్రజలు భయపడకుండా ప్రశాంతంగా జీవించేలా తక్షణమే అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సిఐ ని విజ్ఞప్తి చేయడం జరిగింది, దీనిపై సి ఐ సానుకూలంగా స్పందిస్తూ ఊరికి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు తమ వెంటే తీసుకెళ్లాలని అలాగే సోషల్ మీడియాలో తమ యొక్క పోస్ట్ షేర్ చేయరాదని అలాగే పక్కవారికి సమాచారం ఇవ్వాలని వేసవిలో ఉన్న దృశ్య సింగరేణి సెక్యూరిటీ వారు కూడా పహారగా తిరగాలని సూచించారు,ఎవరైనా అనుమానదాస్పదంగా కనిపించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని తగజాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది, సి ఐ ని కలసిన వారిలో ఇక్బాల్, అజిత్ తదితరులు ఉన్నారు.



## అశ్వారావుపేట ప్రభుత్వాసుపత్రిని

# సందర్శించిన కాయకల్ప ఎక్స్టర్నల్ అసిస్టెంట్

### భవిష్యత్తులో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప అవార్డుతోనే సరిపెట్టకూడదు

### ముస్కాన్ అవార్డు మరియు ఎంక్వైష్ అవార్డులు అందుకోవాలి

### ఎక్స్టర్నల్ అసిస్టెంట్ టీం డాక్టర్ రఘు పూజారి, డాక్టర్ జోత్స్న

అశ్వారావుపేట, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ) :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలను నేడు కాయకల్ప ఎక్స్టర్నల్ అసిస్టెంట్ టీం డాక్టర్ రఘు పూజారి, డాక్టర్ జోత్స్నా మరియు వారి బృందం సందర్శించారు. హాస్పటల్లో పేషెంట్స్ కు అందుతున్న పలు సౌకర్యాలు, వ్యాక్సినేషన్ కి సంబంధించిన వివరాలు, ల్యాబ్, నర్సింగ్ సేవలు, మెడికల్ రికార్డ్స్, డాక్టర్స్ పనితీరు, జనరల్ మరియు పీడియాట్రిక్ వార్డ్, డెంటల్ సర్వీసెస్, లేబర్ రూమ్ మరియు ఆపరేషన్ థియేటర్, పోస్టుమార్టం, డయాలసిస్ సౌకర్యాలు మొదలైన అన్ని రికార్డ్స్ చెక్ చేసి మరియు పేషెంట్ నుండి ఫీడ్బ్యాక్ తీసుకున్నారు. ఒక 30 పడకల ఆసుపత్రిలో పేషెంట్స్ కి అందుతున్న స్పెషలిస్ట్ సేవలు, డయాలసిస్ మరియు సర్జరీ సేవలపట్ల డాక్టర్స్ మరియు నర్సింగ్ ఆఫీసర్స్ సేవలపట్ల రికార్డ్స్ నిశితంగా పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అశ్వారావుపేట హాస్పిటల్ కాయకల్ప అవార్డుతోనే సరిపెట్టుకోకుండా ముస్కాన్ అవార్డు మరియు ఎంక్వైష్ అవార్డు కూడా అందుకోవాలని ఆకాంక్షించారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న ఎకో ఫ్రెండ్లీ మొక్కలు చూసి హర్షం వ్యక్తం చేశారు. శానిటేషన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రవిబాబు, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రాధా రుక్మిణి, పలువురు స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పోషణ్ పక్వాడా

# గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ

### చిన్నారుల్లోఆత్మవిశ్వాసానికి బాటలు





నడిగూడెం, ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని వేణుగోపాలపురం గ్రామంలోఅంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు సిద్ధం కావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు అక్షరాలు, అంకెలు, రైమ్స్ ప్రదర్శిస్తూ తమ ప్రతిభను కనబరిచారు. కార్యక్రమం సందడిగా కొనసాగింది. ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా లభించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే చిన్నారుల విద్య, పోషణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ బాలింతలు మరియు కిశోర బాలికలకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు చిట్టెమ్మ, లక్ష్మమ్మ, గ్రామ సర్పంచ్ వేల్పుల నీమయ్య, ఉప సర్పంచ్ సంపతి వీరబాబు, చంద్రరెడ్డి, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సర్పంచ్ పరిశీలన

### కూలీల సమస్యలు వెంటనే పరిష్కరిస్తా

### సర్పంచ్ గోసుల రాజేష్



నడిగూడెం, ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ బుధవారం పరిశీలించారు. గ్రామంలోని రెండు పని ప్రదేశాలను సందర్శించిన ఆయన, కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కేశవపురం గ్రామానికి చెందిన కూలీలు ఉదయం 5 గంటలకే పనులకు హాజరవుతున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.కూలీల సౌకర్యార్థం ప్రతి 40 మందికి ఒక వాటర్ క్యాన్‌ను గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా అందజేస్తామని తెలిపారు.అలాగే, 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పని ప్రదేశాలకు రవాణా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. ఫీల్డ్ అసిస్టెంట్ సూచించిన కొలతల ప్రకారం పనులు నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కూలీలను కోరారు.అదేవిధంగా, పనుల లేమి సమస్య తలెత్తకుండా కొత్త ఉపాధి పనులకు ఇప్పటికే తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే మూడు నెలల్లో అందరూ కష్టపడి ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గోసుల రాజేష్ సూచించారు.

# చిన్నారులు స్తుతి ,పాల్ శామైల్‌ను ఆశీర్వదించిన డిసిసి అధ్యక్షులు కైలాష్ నేత

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ

నల్గొండ టీఎన్జీవో నాయకులు శ్యాంసుందర్ చిన్నారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి నల్లగొండ డిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత పాల్గొని చిన్నారాలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శుభకార్యానికి హాజరైన డిసిసి కీ శ్యాంసుందర్ కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ నాయకులు ఐక్యమత్యంతో పనిచేయాలి

## -ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలి.

## -జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్

బూర్గంపహాడ్, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ;



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు విభేదాలను వీడి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు.బుదవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బూర్గంపహాడ్ మండలంలోని పార్టీ ప్రస్తుత పరిస్థితిపై కీలక సూచనలు చేశారు.ఐక్యమత్యమే మహాబలం: మండలంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, ఒకే తాటిపైకి రావాలని కోరారు. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది పార్టీకి ఏమాత్రం మంచిది కాదని హితవు పలికారు.నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇప్పటికే మండలం పై ప్రత్యేక దృష్టి సారించారని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ప్రతి సంక్షేమ పథకాన్ని పార్టీలకతీతంగా అర్హులైన పేదలకు అందిస్తూ ప్రజల్లో మంచి స్థానం సంపాదించారని ప్రజల్లో పార్టీ పట్ల ప్రభుత్వం పట్ల ఉన్న పాజిటివ్ దృక్పథాన్ని నాయకుల వర్గ విభేదాలతో చెడగొట్టొద్దని సూచించారు. కొంతమంది ప్రతిపక్షాలతో అంటకాగడం సరికాదు: అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్ష నాయకులతో అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న కొందరు నాయకుల తీరును ఆయన తప్పుబట్టారు. "దోస్త్ మేరా దోస్త్" అంటూ పార్టీ ప్రయోజనాలను పక్కనపెట్టి వ్యవహరించడం వల్ల రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు.పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరడంలో మండల నాయకత్వం చురుగ్గా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతిపక్షాల ప్రభావం తగ్గించి, కాంగ్రెస్ పార్టీ ముద్ర వేయాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు.కార్యకర్తలకు భరోసా: పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తల మనోభావాలను గౌరవించాలని, వారి కష్టానికి తగిన గుర్తింపు దక్కేలా చూడాలని కోరారు. ఇప్పటికే మన శాసనసభ్యులు ఉపాయం వెంకటేశ్వర్లు ప్రతి ఒక్కరికి కి ప్రాధాన్యతనిస్తూ పార్టీ అభివృద్ధికి, మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా సేవకుడిలా పనిచేయాలని సూచించారు.పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ప్రపంచ భూమి దినోత్సవం



నడిగూడెం, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ భూమి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి) మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి జీవ వైవిధ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.రోజురోజుకు రసాయనాలతో సాగు పెరుగుతున్న నేపథ్యంలో నేల సారం తగ్గిపోతుందని, భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే "నేల తల్లి" ఆరోగ్యం కాపాడటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అలాగే పశు, పక్ష్యాదులను సంరక్షించడం ద్వారా ప్రకృతి సమతౌల్యం నిలుపుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ రామిని విజయవర్ధన్ రెడ్డి, ప్రకృతి సాగు రైతు కన్నీబోయిన రామారావు, రైతులు సంజీవరెడ్డి, రామిని భూపాల్ రెడ్డి, పగడాల చంద్రారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సోమగాని రవి, రామకృష్ణ రెడ్డి, కాంపాటి ఉపేందర్, కలకొండ గురవయ్య, శోభమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసిసి అధ్యక్షులు కార్గే దిష్టిబొమ్మ దగ్ధం

## మోడీని కించపరిచినందుకు నిరసనగా




వలిగొండ ఏప్రిల్ 22 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోభారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధంకాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారిని ఉగ్రవాదితో పోల్చడం హేయమైన చర్యని బిజెపి మండలాధ్యక్షుడు సుదర్శన్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు తరచుగా ఏమి చేయాలో తోచని స్థితిలో మతిస్థిమితం లేకుండా నోటికి వచ్చిన విధంగా భారత ప్రధానిని పట్టుకొని ఉగ్రవాదుతో పోల్చడం దుర్మార్గమని , రాబోయే రోజుల్లో ఇలాంటి వాక్యాలు నా పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ ని ఈ రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఎండగడతావని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, మంద నరసింహ ముదిరాజ్,కందుల తానేష్ గౌడు,మంద ,బచ్చు శ్రీనివాస్, రాములు,, మాజీ ఉపసర్పంచ్ మచ్చగిరి, రావుల పద్మా రెడ్డి, మండల పదాధికారులు మందుల నాగరాజు, లోడే లింగస్వామి గౌడ్, గంగాధరీ దయాకర్, మండల నాయకులు మచ్చ గిరి, మహేష్, బుంగమట్ల మహేష్, ఆమనగంటి శివ,ఆవుల శీను, వార్డ్ మెంబర్లు చారి, ఉపేందర్, కీర్తి వెంకటేశం రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, మైసొల్ల నరసింహ, వేణు రెడ్డి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్



దేవరకొండ ప్రతినిధి/ జగదీష్ /ఏప్రిల్ 22( ప్రజా ప్రతిభ )

దేవరకొండ పట్టణంలో తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె చేస్తున్న సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు, సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్ లను పునరుద్ధరిస్తామని, 2021 నుండి 2025 వేతన సవరణ, అవుట్సోర్సింగ్ ,కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ,ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి నడిపిస్తామని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ తక్షణమే చెల్లిస్తామని ,పెంచిన పనిభారాలను తగ్గించాలని, తక్షణమే ఈ డిమాండ్లను ఆర్టీసీ యాజమాన్యం పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తూ కార్మికులకు అండగా ఉంటూ సమస్యలు సాధించేవరకు ఉద్యమాలు చేస్తామని ఉద్యమాల ద్వారానే సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, డాక్టర్ భాషా చౌహన్, పున్న వెంకటేష్ నేత, పెరికేటి శ్రీనివాస్ చారి ,భీమగోని శివ గౌడ్ తెలంగాణ ఆర్టీసీ జెఏసి చైర్మన్ ఇరగ దండ్ల శీను వైస్ చైర్మన్ ఓరుగంటి రమేష్ గౌడ్ కోశాధికారి నరహరి కార్మికులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచిన ఇండోకేర్ ఆసుపత్రి

## - డాక్టరే దేవుడైన వేళ

## - నిరుపేద ప్రాణాన్ని నిలిపారు

## - మానవత్వాన్ని చాటుకున్న డాక్టర్ ఫయాజ్ షేక్

ములకలపల్లి , ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ);

ప్రాణదాతలుగా వైద్యులు మృత్యువు అంచుల్లో ఉన్న రోగులను తమ సమయస్ఫూర్తితో, నైపుణ్యంతో బ్రతికించే వైద్యులను దేవుడితో సమానంగా భావిస్తారు.వైద్యులు అందించిన సేవలు ప్రజలకు వారు దేవుళ్లుగా కనిపించేలా చేశాయి. వైద్యం వ్యాపారమయమైన నేటి రోజుల్లో, ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, లక్షల రూపాయల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించి సాక్షాత్తూ ఆ భగవంతుడిలా ప్రాణదాతగా నిలిచారు ఖమ్మం ఇండోకేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రముఖ ఛాతి వైద్య నిపుణులు (గాబశ్రీఎశీఅశ్రీశీస్త్రఱర్) డాక్టర్ ఫయాజ్ షేక్. వివరాల్లోకి వెళ్తే.. ములకలపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల చందర్రావు గత మూడు నెలలుగా ఊపిరితిత్తులు, కాలేయం మరియు హృదయ సంబంధిత తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇప్పటికే రేచీకటితో చూపు కోల్పోయిన ఆయన, ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పలు ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ ఫలితం లేకపోయింది. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే ఆయన భార్య రాంబాయి, అప్పులు చేసి వైద్యం చేయించినా భర్త ఆరోగ్యం క్షీణించడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.ఆపన్నహస్తం అందించిన డాక్టర్ ఫయాజ్ షేక్. స్థానిక గ్రామీణ వైద్యులు డాక్టర్ తాహిర్ సూచన మేరకు, బాధితుడి ఆర్థిక పరిస్థితిని గమనించిన డాక్టర్ ఫయాజ్ షేక్ చందర్రావును తమ ఆసుపత్రిలో చేర్చుకున్నారు. సుమారు రూ. 5 లక్షల వరకు ఖర్చయ్యే అత్యంత ఖరీదైన వైద్యాన్ని మానవతా దృక్పథంతో పూర్తి ఉచితంగా అందించారు. 15 రోజుల పాటు ప్రత్యేక నిఘాలో ఉంచి, మెరుగైన చికిత్స అందించి చందర్రావుకు పునర్జన్మ ప్రసాదించారు."నా భర్త పరిస్థితి చూసి ప్రాణాలు పోతాయేమో అని భయపడ్డాను. కానీ డాక్టర్ ఫయాజ్ దేవుడిలా అండగా నిలిచారు. మా లాంటి పేదవారికి ఇంత గొప్ప వైద్యం ఉచితంగా అందించి నా భర్తను మాకు తిరిగి ఇచ్చారు. వారికి మా కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుంది బాధితురాలు అన్నారు. కేవలం లాభాపేక్షే ధ్యేయం కాకుండా, పేద ప్రజల ప్రాణాలు కాపాడటమే పరమావధిగా పనిచేస్తున్న డాక్టర్ ఫయాజ్ షేక్ ని మరియు ఇండోకేర్ ఆసుపత్రి సిబ్బందిని పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ సంఘటన వైద్య వృత్తికే వన్నె తెచ్చిందని, తోటి వైద్యులకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని గ్రామస్థులు కొనియాడారు.



# ప్రకాష్ రాజ్ హిందూ లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## -హిందూ గ్రంథాల మీద విషం చిమ్మే వారిని కఠినంగా శిక్షించాలి.

## -ముత్తవరపు రాజశేఖర్

భూర్గంపహాడ్,ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ;



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూర్గంపహాడ్ మండలం సారపాక సమావేశం లో పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ ఇటీవల ప్రకాష్ రాజ్ రామాయణం మీద చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిచారు. హిందువులు ఆరాధ్య దైవంగా భావించేటటువంటి రామలక్ష్మణులను దొంగలుగా చిత్రీకరించడం అనేది చాలా బాధాకరమైన విషయం అని, అదే టైంలో రావణాసురుడిని గొప్పగా చిత్రీకరించడం, ఇటువంటి హిందూ వ్యతిరేకులు, మూర్ఖులు ఉన్నంతకాలం భారతదేశంలో అల్లర్లు జరుగుతూనే ఉంటాయి అని, ఇలాంటివారు హిందువుల మీద రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతూ ఉంటారు అని, ఈ సందర్భంగా ఒకటి చెప్పదలుచుకున్నాను రాముల వారి జోలికి వచ్చినటువంటి ఏ వ్యక్తి కూడా బాగుపడినట్లు చరిత్రలో లేదు అని, ఎందుకంటే ఈ గత పది సంవత్సరాల నుండి కూడా రాముల వారి మీద నోరు పారేసుకున్నా ప్రతి ఒక్కడు కూడా కుక్క చావు చచ్చాడు అని, ఇప్పుడు రామలక్ష్మణులకు దొంగలుగా చిత్రీకరించినటువంటి వ్యక్తి ఎవరైతే ఉన్నారో, ఈ ఘనుడు పొరుగు రాష్ట్రం నుండి ఇక్కడ కు వచ్చి, తెలుగు ఇండస్ట్రీలో ఏలుతున్నాడు కదా మరి ఇలాంటి వాడిని కూడా దొంగ గానే చిత్రికరించాలా.. మరి ఇతగాడిని ఏమంటారు. ప్రకాష్ రాజుకు మా పరశు రాం పరివార్ హిందూ సంస్థ నుండి ఒకటే చెబుతున్నాం చరిత్ర తెలియకుంటే చదివి తెలుసుకో, అంతేకానీ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడం కరెక్ట్ కాదు, నోరు అదుపులో పెట్టుకో అని హెచ్చరించారు. ఇలాంటి వ్యక్తుల మీద సినిమా ఇండస్ట్రీ కూడా తప్పకుండా చర్యలు తీసుకొని ఇలాంటి వ్యక్తిని సినిమా ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలని, మన హిందువులు కూడా ఇలాంటి వ్యక్తి సినిమాలు చూడకూడదని, అప్పుడే ఇలాంటి వారికి బుద్ధి వస్తుందని పరశురాం పరివా హిందూ సంస్థ తరుపున ఆయన కోరారు.

## చౌటుప్పల్ పట్టణంలో హైవే-65లయోరు

# ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేయాలి

## రీజినల్ ఆఫీసర్ వారికి బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది

చౌటుప్పల్ , ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)

చౌటుప్పల్ పట్టణంలో హైవే-65ఫ్లైఓవర్ ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం చేయాలని అదేవిధంగా బస్టాండ్ దగ్గర వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని రీజనల్ ఆఫీసర్ వారికి17-4-2026నాడు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.స్పందించిన ఆర్ ఓ వారు ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలంటే ఓ వర్గం సమాధులు అడ్డుగా ఉన్నాయని తెలిపారు.వెహికల్ అండర్ పాస్ నిర్మాణం చేయడానికి సిద్ధమని హామీ ఇచ్చారు.దీని స్థానిక ఎమ్మెల్యే వారు మాట్లాడుతూ ఇది సున్నితమైన అంశం.రోడ్డు నిర్మాణం పూర్తి కావాలంటే చాలా సమయం పడుతుంది అనడం బిజెపి ఖండిస్తుంది.గత రెండు సంవత్సరాల నుండి ఫ్లైఓవర్ నిర్మాణం స్థానిక ఎమ్మెల్యే వారి నిర్లక్ష్యం మూలంగా కాలయాపన జరుగుతున్నది.తద్వారా ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే వారికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి మైనార్టీ సోదరులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కారం చేసి పూర్వపు కొలతల ప్రకారం రోడ్డు నిర్మాణం చేయాలని భారతీయ జనతా పార్టీ కోరుచున్నది.గతంలో రోడ్డు వెడల్పులకు నష్టపరిహారం సుమారు కోటి రూపాయలకు పైగా తీసుకున్నారు.మరియు అదనపు స్థలం కూడా తీసుకున్నారు.అది ప్రజలకు తెలుసు అయినా నేటికీ మైనార్టీల ఆక్రమ కట్టడాలను తొలగించ పోవడం సిగ్గుచేటు,ఈ ఆక్రమ కట్టడాలు తొలగించుకోవడం సర్వీసు రోడ్డు లేకపోవడంతో లక్కారం నుంచి చౌటుప్పల్ కి వచ్చే ప్రజలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకున్నారు.మరియు చాలామంది గాయాల పాలు అయినారు.అయినా స్థానిక ఎమ్మెల్యే వారు మున్సిపల్ చైర్మన్ వారు అధికారులు ఎవరు స్పందించలేదు.ఇలాంటి సున్నితమైన ప్రజా సమస్యలపై బీజేపీ ఎప్పుడూ పోరాడుతూ ప్రజలకు పరిష్కారమయ్యే విధంగా ప్రజా ఉద్యమాలు చేస్తుంది.కానీ బిజెపికి ఎక్కడ పేరు వస్తుందని తదుపరి కాంగ్రెస్,టిఆర్ఎస్ మరియు వారి అనుబంధ పార్టీలు తరువాత స్పందించి ప్రజలను తప్పుదో పట్టిస్తున్నారు.తద్వారా ప్రజలకు మరియు అధికారులను అయోమయానికి గురి చేస్తున్నారు.రోడ్డు వంతెన నిర్మాణం విడతి సుమారు 200 మీటర్లు తగ్గటంతో కోట్లాది రూపాయలు ఏమవుతున్నవి,గతంలో సర్వీస్ రోడ్డు నిర్మాణం మరియు సర్వీస్ రోడ్డు వెంట ఉండే డ్రైనేజీల నిర్మాణం నాణ్యత లేకుండా అశాస్త్రీయంగా పూర్తి చేశారు.సర్వీస్ రోడ్డు ఉన్న విడుదని తగ్గించి అండర్ గ్రౌండ్ నిర్మాణం చేశారు.గతంలో బిజెపి ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్పందించలేదు.ఆనాడు చేసిన పొరపాటుకు పట్టణంలో నీ వ్యాపారులు ఈ ప్రాంతానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బంది గురి అవుతున్నారు.వ్యాపారులు సరిగా నడవని పరిస్థితి ఏర్పడింది.ఈ అవినీతి పై పాత్రధారులు సూత్రధారులు ఎవరు?

గతంలో ఈ అవినీతిపై అధికార దృష్టికి తీసుకువచ్చిన పార్టీ బిజెపి

కాబట్టి చౌటుప్పల్ పట్టణంలో అండర్ పాస్ నిర్మాణం అయ్యేంతవరకు మరియు పూర్వపు కొలతల ప్రకారం హైవే పై వంతెన నిర్మాణం జరిగే వరకు ప్రజల పక్షాన బిజెపి పోరాడుతుందని ప్రత్యేక ముఖంగా తెలియజేసుకుంటున్నాం.ఈ ప్రకటన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడలు బిక్షం గౌడ్,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణబోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జల సురేందర్ రెడ్డి,ముత్యాల భూపాల్ రెడ్డి,18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్,రెండో వార్డ్ కౌన్సిలర్ పోలేపాక లక్ష్మి,కడారి ఐలయ్య,పోలేపల్లి ముత్తయ్య,వంగల రమాకాంత్,కానుగు శేఖర్,పర్ని శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# మీరు చేసే సమ్మెలో న్యాయం ఉంది త్వరలో పరిష్కరిస్తాం

## సమ్మె విరమించి విధుల్లో చేరండి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):**

కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్మికులు చేసే సమ్మెలో న్యాయం ఉందని త్వరలో సమస్య పరిష్కరిస్తామని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెను తక్షణమే వదిలి విధులలో చేరాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు గత మూడు నెలల జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని గత మూడు రోజులుగా పారిశుద్ధ్య పనులు వదిలి సమ్మె చేపడుతున్నారు సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి బుధవారం మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చేసే సమ్మెలో న్యాయం ఉందని అన్నారు పంచాయతీ కార్మికుల కోసం గ్రామపంచాయతీ అకౌంట్లో 17 లక్షల 55 వేల 924 రూపాయల చెక్కును వేయడం జరిగిందని సాంకేతిక కారణాల వలన డబ్బులు రాలేదన్నారు త్వరలో పూర్తి బకాయిలు చెల్లించేలా చూస్తానన్నారు ఇకనుండి ప్రతినెల ఒకటో తారీఖున పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించేలా చొరవ చూపుతానని హామీ ఇచ్చారు మేము బాధ్యతలు చేపట్టాక మార్చి నెల జీతం చెల్లించామన్నారు కొండమల్లేపల్లి పట్టణం పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల పాత్ర వారి శ్రమ వెలకట్టలేనిది అన్నారు ఇకముందు వారి జీతాలు చెల్లించడంలో ఆలస్యం కాకుండా చూసే బాధ్యత నాదన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొడిదాల పద్మా వెంకటయ్య వసుకుల బక్కలయ్య ముచ్చర్ల మాధవి కరుణాకర్ బిజిలీ లింగం గంట మల్లేష్ యాదవ్ పర్వతం కొండల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బ మృతుల కుటుంబాలకు భరోసా

**పెన్ పహాడ్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**

రోజురోజుకూ పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. పెరుగుతున్న ఎండలతో వడదెబ్బ మరణాలు సంభవిస్తున్నాయి. వడదెబ్బతో మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి రూ.4లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది.

**పరిహారం పొందేందుకు కావాల్సిన పత్రాలు..**

మరణానికి వడదెబ్బ కారణమని తెలిపే పోస్టు మార్టం రిపోర్టు పోలీస్ స్టేషన్ లో నమోదైన ఎఫ్ఐఆర్ జిరాక్స్గ్రామ పంచాయతీ జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం మరణించిన రోజున ఎండ తీవ్రత అధికంగా ఉన్నట్లు వాతావరణ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రందరఖాస్తు విధానముఅర్హులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి. ఆ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కలెక్టర్ తుదిఆమోదం తెలుపుతారు. కలెక్టర్ ఆమోదం పొందిన వెంటనే పరిహారం మొత్తం నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమవుతుంది. వడదెబ్బ మరణాల విషయంలో జాప్యం లేకుండా త్వరితగతిన సహాయం అందేలా చూడాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది.




## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఎం జె ఎఫ్ లయన్ సౌజన్యంతో ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మున్సిపాలిటీ ప్రాంతము నందు తేదీ 22/4/2026 బుధవారం రోజున ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఎం జె ఎఫ్ లయన్ చిలువేరు మంగయ్య వారి సౌజన్యంతో ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఈ పంపిణీ కార్యక్రమం సుమారు 30 వరకు జరుగుతుంది అందులో భాగంగా ఈరోజు పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్ వారు రావడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షులు ఎం జె ఎఫ్ లయన్ తనంత జగన్, సెక్రెటరీ ఎం జె ఎఫ్ లయన్ మహమ్మద్ అత్తార్ పాషా, ట్రెజర్ ఎం జె లయన్ మంగయ్య, లయన్ నాంపల్లి రమేష్, ఎం జె ఎఫ్ లయన్ వెంకటేష్, ఎం జె ఎఫ్ కటికం ప్రశాంత్, ఎం జె ఎఫ్ లయన్ కోసం రామ్ రెడ్డి, ఎం జె ఎఫ్ లయన్ కంసుడు చంద్రశేఖర్, ఎం జె ఎఫ్ లయన్ దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా, ఎం జె ఎఫ్ లయన్ డియర్ వేముల నరసింహ, ఎం జె ఎఫ్ లయన్ చింతల ప్రభాకర్ రెడ్డి, పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




# రీల్స్‌తో మునుగోడు అభివృద్ధి జరుగుతుందా?

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్ ,ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి ప్రస్తుతం ఎమ్మెల్యే పై తీవ్ర విమర్శలు చేశారు. ఏం మాట్లాడుతున్నాడు అతనికి తెలియదు స్థానిక ఎమ్మెల్యేకు ఈ ప్రాంత సమస్యలపై ఏమాత్రం అవగాహన లేదని తాను ఏం మాట్లాడినా ఇన్ స్టా,రీల్స్ చేస్తున్నారని ఆరోపించారు.రీల్స్ తో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందా?అని ప్రశ్నించారు.కెసిఆర్ హయాంలో అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలో అన్ని నియోజకవర్గాల కంటే మునుగోడు ను ఎక్కువ అభివృద్ధి చేస్తున్నాం.ఫ్లోరోసిస్ సమస్య పరిష్కారానికి చౌటుప్పల్లో పైలాన్ వేసి త్రాగునీరు అందించాం.సాగు,త్రాగు నీటి ప్రాజెక్టులు,రోడ్లు,100 పడక ఆసుపత్రి నిర్మించుకున్నాం అని తెలిపారు.ఫ్లైఓవర్ పనులను పట్టించుకోలేదు,నిర్మాణంపై తాను ఏం మాట్లాడుతున్నాడు తనకే తెలియదు,బి ఆర్ ఎస్,తరపున మేము ధర్నా చేశాం.అధికారులను కలిసి వివరించాం,అధికారులు బస్ స్టేషన్ వద్ద అండర్ పాస్ ఇవ్వడానికి సుముఖంగా ఉన్నారు అని అన్నారు,సవాల్ 15 ఏళ్లు,ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీగా ఉండి నువ్వు ఏం చేశావు చెప్పాలి.నేను ఉప ఎన్నికలు గెలిచి తెచ్చిన పనులు కూడా ఇప్పటికీ పూర్తి చేయలేదు,నీకు వందమంది వద్దు,నేనొక్కడినే చాలు,మళ్లీ రాజీనామా చేసి రా,ఎవరు గెలుస్తారో చూద్దామని సవాలు విసిరారు.ప్రజా సమస్యలు,రైతులకు యూరియా సమస్య,రైతు బంధు,రైతు భరోసా రావడం లేదు,కల్యాణ లక్ష్మి,తులం బంగారం రావడం లేదని అసెంబ్లీలో అడిగావా?ఒడ్లు కొనుగోలు కేంద్రంలో బస్తాకు 10 కిలోలు తీస్తున్నారు.పెన్షన్ల పై నోరు మెదపవు,ప్రజా సమస్యలపై నేను మాట్లాడితే నా ఒళ్ళు పగలగొడతావా అని అంటున్నావు అని మండిపడ్డారు.ఏం పీ పై విమర్శ,ఎంపీగా గెలిచినప్పటి నుండి ఇప్పటివరకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఏమి తీసుకురాలేదు,ఫ్లైఓవర్ నిర్మాణం కేంద్ర పరిధి,ఎంపీ జోక్యం ఉండాలి,కనీసం మునుగోడు నియోజకవర్గానికి ఏ మంత్రిని ఇప్పటికి తీసుకురాలేదు,అని విమర్శించారు.ఉద్యోగం వదిలి తెలంగాణ ఉద్యమంలోకి వచ్చాను,నీలాగా కాంట్రాక్ట్ పనులు చేయకుండా బిల్లులు తెచ్చుకొని పెద్ద కాంట్రాక్టర్ ను కాదు,నా వెనుక టిఆర్ఎస్ పార్టీ ఉంది నీ స్వార్థం కోసం పని చేశావు,మేము ప్రజా సమస్యల పని చేస్తామని అన్నారు.




# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**వలిగొండ ఏప్రిల్ 22 ప్రతినిధి ( ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామానికి చెందిన ఓర్సు పుష్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజల రమేష్ సహకారంతో ఏర్పాటు చేసిన 75 కేజీల బియ్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుర్రం కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి గుంజ నరసింహ, నాయకులు పల్లపు దుర్గయ్య, పల్లపు రవి, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ ఎంపీపీ రమేష్ రాజ్




**వలిగొండ ఏప్రిల్ 22 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**

స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తన సోదరుడు కుమారస్వామి తనయుడు అరవింద్ వివాహం ఈనెల 29న చౌటుప్పల్ ఎస్ ఏం రెడ్డి గార్డెన్స్ లో జరగనుండగా ఆ వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యేను హైదరాబాదులోని ఆయన నివాసంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు ఇందిరా దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారుద

## కష్టాన్ని అర్థం చేసుకో నా కూలీల నాయకుడు

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నరి లింగస్వామి ఆరో తేజ్



**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా సమస్త నారాయణపురం ఎండలు మండుతున్న ఈ క్లిష్ట సమయంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి,వారి కండగా నిలబడమే తన లక్ష్యం,కేవలం మాటల్లో కాదు కార్య రూపంలో చూపిస్తూ,కూలీలు ఎండ తాకని నుండి తట్టుకోవడానికిఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు హెల్త్,కిట్టు,పండ్లు అందించడంతో పాటు ప్రతిరోజు చల్లటి తాగునీరు అందించినట్లు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నర్రి,లింగస్వామి ఆరో తేజ ప్రజల కోసం పనిచేసే నాయకత్వం ఉంటే అదే అన్ని నిరూపిస్తూ గ్రామ అభివృద్ధి కూలీల సంక్షేమం పట్ల కట్టుబాటు మరోసారి స్పష్టమైనది,ఉపాదా మీ కూలీల కోసం కట్టుబడి వారి సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నర్రిలింగస్వామి కి గ్రామస్తులు,ఉపాధి హామీ కూలీలు అభినందనలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నందగిరి సునీత,ఉప సర్పంచ్ నర్రిఎట్టయ్య,వార్డు సభ్యులు సిర్పంగి అండాలు,కృష్ణ,కవిత, లింగస్వామి,సిర్పంగి మీనయ్య,శంకరయ్య,పురుషోత్తం,సిద్ధ గొని వెంకటేశం,బత్తుల శ్రీశైలం,మాచర్ల వినయ్,సిర్పంగి శివ,వెంకటేశు,ఏర్పుల లింగస్వామి,ప్రజలు తదితరు పాల్గొన్నారు...

## గురునాథ్ పెళ్లి,ఆరూరు గంగాపురం గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### వడ్ల మార్కెట్ను ప్రారంభించిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, ఆరూరు సర్పంచ్ సుక్క ముత్యాలు గుర్నాథ్ పెళ్లి సర్పంచ్ ఆవుల నరసింహ.





**వలిగొండ ఏప్రిల్ 22 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న అరూరు గ్రామం గుర్నాథ్ పెళ్లి గంగాపురం గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆరూరు సర్పంచి సుక్క ముత్యాలు, గురునాథ్ పల్లి సర్పంచ్ ఆవుల నరసింహ,

మీడియాతో నాయకులు మాట్లాడుతూ,ప్రభుత్వము నిర్ణయించిన గిట్టుబాటు ధరకు పండించిన పంటను రైతులు అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దు అని వడ్లు కాంట అయినా 48 గంటలలో బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని ఇది ఇందిరాగాంధీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో రైతుల ను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వము అని మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో రైతులు మహిళా సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నార్కట్పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్పంచ్ భరత్ కుమార్

**. కూరగాయల, పశువుల సంత విస్తరణకు స్థల పరిశీలన జరుగుతుంది**

**. నార్కట్పల్లి అభివృద్ధిపై ఎమ్మెల్యే సహకారం ఉంది**

నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 24 ప్రజా ప్రతిభ



తనను ఆశీర్వదించి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నార్కపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా పార్టీలకు అతీతంగా కృషి చేస్తా, ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజా ప్రభుత్వంలో, ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయడంలో కృషి చేస్తానని, నార్కట్పల్లి గ్రామపంచాయతీలో మంచినీటి కొరత లేకుండా 24 గంటలు ప్రజలకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామంలో కూరగాయల సంత, పశువుల సంత విస్తరించేందుకు అనువైన స్థలాన్ని పరిశీలన చేస్తున్నామని, మేజర్ గ్రామపంచాయతీ నార్కట్పల్లి అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ప్రజలకు అన్ని మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వంతో,ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామంలో 20 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని, మరొక 200 ఇండ్లు గ్రామంలో అవసరం ఉందని, అదశగా ఎమ్మెల్యే సహకారంతో తీసుకువస్తానని, ట్రాఫిక్ నియంత్రణలో కూడా ముందడుగు వేస్తామన్నారు. వేసవికాలం సందర్భంగా మండల కేంద్రంలో వివిధ ప్రధాన సెంటర్లలో గ్రామపంచాయతీ నుండి చలివేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నిరంతర విద్యుత్, త్రాగునీరు కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని, గ్రామంలో క్లీన్ గ్రీన్ నిరంతరం జరుగుతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామానికి కావలసిన అభివృద్ధి నిధులను తెస్తానని సర్పంచ్ జెర్రిపోతుల భరత్ కుమార్ తెలిపారు.

# నల్లగొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విజిలెన్స్ సోదాలు

**. పలు పత్రాలను పరిశీలించిన అధికారులు**

**ఆఫీసుకు సంబంధం లేని 6గురిని అదుపులోకి తీసుకొని విచారణ**




నల్గొండ ప్రతినిధి ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ

నల్గొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల మెరుపు దాడి చేసి సోదాలు నిర్వహించారు.సిఐ లు దశరథ, మనోహర్ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ ఆఫిస్లో జనరల్ రికార్డు లు పరిశీలన చేసి , ఆఫీస్ కి ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్న అధికారులు. విజిలెన్స్ అధికారుల సడన్ ఎంట్రీ తో కార్యాలయంలో నిశ్శబ్దం నెలకొంది.

# అకాల వర్షం దెబ్బకు వరి పంట నష్టం

**- రైతులకు తక్షణ సహాయం అందించాలి !**

**. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ ప్రతినిధి/ జగదీష్ /ఏప్రిల్ 22:(ప్రజా ప్రతిభ )

అకాల వర్షంతో వరి పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొండమల్లేపల్లి మండలం చెన్నారం గ్రామంలో అకాల వర్షంతో వరి పంట ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్ట పరిహారం అందించాలని ఆయన కోరారు. నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు అందించాలని ఆయన కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు. రైతులకు బిఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు ఉన్నారు.

# ప్రమాదకరంగా మారిన రహదారి గుంత

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

నడిగూడెం, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):



మండలంలోని చాకిరాల రామాపురం వెళ్లే ప్రధాన మార్గంలో రహదారిపై ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. దీంతో వివిధ పనుల నిమిత్తం గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఈ సందర్భంగా ఆ మార్గంలో ప్రయాణిస్తున్న చాకిరాల బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగలగాని వీరన్న గౌడ్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే గ్రామస్తుల సహకారంతో ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.గతంలో కూడా తన ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినప్పటికీ ఎలాంటి ఫలితం రాలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని మరమ్మతు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# పట్టణ టీఎస్ ఆర్టిసీ డిపో ఎదుట సమ్మె

నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)

ఆర్మూర్ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని టిఎస్ ఆర్టిసి యూనియన్ నాయకులు బుధవారం తెలిపారు. పట్టణ డిపో ఎదుట నిరసన తెలియజేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మొండి వైఖరి నశించాలని, గత రెండు సంవత్సరాల నుండి తమ సమస్యలు పరిష్కారం కాలేవని అన్నారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాలేదని, రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఎస్ ఆర్టిసి నాయకులు పాల్గొన్నారు.



# ఇందుగుల కొనుగోలు కేంద్రంలో రైతుల నిలువు దోపిడీ


**క్వింటాకు 4 నుంచి 6 కిలోల అక్రమ కోత**

**పత్తాలేని తిప్పర్తి పీఏసీఎస్ అధికారులు**

**విలేకరుల ఎదుట రైతుల ఆవేదన**



మాడుగులపల్లి ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)


అనుబంధం - 2
తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, నల్లగొండ.
కొనుగోలు పత్రం
PURCHASE VOUCHER
ధాన్యం కొనుగోలు కేంద్రం : PPC Indugula
మండలం : Thipparthy
1. రైతు పేరు మరియు చిరునామా
2. ఆధార్ నెం. : 3968 1335 9013
3. బ్యాంక్ అకౌంట్ నెం. : 73064353722
4. బ్యాంక్
5. కొనుగోలు చేసిన ధాన్యము రకము (గ్రేడు) : "A"
6. ధాన్యం రకము : 1010
7. కొనుగోలు చేసిన బస్తాలు : బస్తాలు 80 క్వింటాళ్ళు 32.00
8. కొనుగోలు చేసిన ధాన్యము పరిమాణము : రూ.
9. నిర్ణయించిన ధర క్వింటాలుకు : రూ. 2,389/-
10. రైతుకు చెల్లించవలసిన మొత్తం : రూ.
11. రైతుకు చెల్లించిన మొత్తం : 76,448/-
12. చెక్కు నంబరు మరియు తేది :
13. సరుకు నిలువ చేసిన ప్రదేశం పేరు :
రైతు సంతకం / బొటనవేలు ముద్ర
నాణ్యత పరిశీలన అధికారి సంతకం
సాక్షి సంతకం
ధాన్యం కొనుగోలు కేంద్రం అధికారి
విశ్లేషణ పత్రం జత చేయనైనది

మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో తిప్పర్తి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్ర దోపిడీకి గురవుతున్నారు. కేంద్రం ప్రారంభమైన నాటి నుంచి సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారుకొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించేందుకు వచ్చిన రైతుల వద్ద ఒక్కో క్వింటాకు ఏకంగా 4 నుంచి 6 కిలోల వరకు అక్రమంగా కోత విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రోజుల తరబడి కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా పీఏసీఎస్ అధికారులు, సిబ్బంది ఎవరూ అటువైపు కన్నెత్తి చూడటం లేదని పత్రికా విలేకరుల ఎదుట రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కొనుగోలు కేంద్రంలో ఈ తరహా అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారుఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర దక్కకపోగా, ఇలా తూకాల్లో బహిరంగంగా మోసాలకు పాల్పడితే తాము అప్పుల పాలై రోడ్డున పడాల్సిందేనని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఇందుగుల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు విధులకు గైర్హాజరవుతున్న పీఏసీఎస్ సిబ్బందిపై, తూకాల్లో కోత విధించే వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతాంగం కోరుతోంది.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై తిరుగుబాటుకు బీసీలు సిద్ధంగా ఉండాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అడుగడుగున అణచి వేయడం బాధాకరమని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీలను ప్రభుత్వాలు ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప బీసీలకు దక్కవలసినటు వంటి ఏ ఒక్క హామీలు రాజకీయ పదవులు , రిజర్వేషన్ లు ,విద్యార్థుల స్కాలర్షిప్స్ నామినేట్ పదవుల్లో బీసీలకు అన్యాయం , సర్పంచ్, కౌన్సిలర్ ఎన్నికల్లో బీసీల కు అన్యాయం చేస్తూ ఎన్నికల సమయంలో మాత్రం బీసీలపై కపట ప్రేమ దొంగ హామీలు ఇచ్చి గద్దెని ఎక్కుతున్న పార్టీలకు వ్యతిరేకంగా బీసీలందరూ ఉమ్మడిగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు బీసీలు కేవలం ఓటుకు మాత్రమే పరిమితం కాదు ఈ రాష్ట్రంలో దేశంలో ఏ రాజకీయ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న బీసీల ఓట్లే కీలకం అన్న విషయం ప్రభుత్వాలు గుర్తుకు చేసుకోవాలని అన్నారు మహిళా రిజర్వేషన్ లో బీసీ మహిళలకు రిజర్వేషన్ ఇస్తే కేంద్ర ప్రభుత్వానికి వచ్చే నష్టమేంటని ఆయన హెచ్చరించారు బీసీలు చట్టసభలలో ప్రాతినిధ్యం పొందడంలో పూర్తిస్థాయిలో వెనుకంజ లో ఉన్నారని అన్నారు చట్టసభలో బీసీ ల రిజర్వేషన్ ల కు కేంద్ర ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదని ఆయన హెచ్చరించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అణచివేత ధోరణి మానుకోకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు రమేష్ యాదవ్, ఉదయ్, నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న నిజామాబాద్ డీసీపీ బస్వారెడ్డి సేవలు అభినందనీయం

## ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సి ఏ ఈరవత్రి రాజశేఖర్

నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ)




నిజామాబాద్ డీసీపీ అడ్మిన్ జి. బస్వారెడ్డి బదిలీ సందర్భంగా, నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కమిషనర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సాయి చైతన్య ఐ పి ఎస్, నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ సీఏ ఈ. రాజశేఖర్ హాజరై ఆయన మాట్లాడుతూ.....బస్వరెడ్డి గత 30 సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లాలో పోలీసు విభాగంలో విశిష్ట సేవలు అందించారని, ఎక్కువ కాలం ఇదే ప్రాంతంలో సేవలు అందిస్తూ ప్రజలతో సన్నిహితంగా పనిచేశారని తెలిపారు. ఆయన తన పనిని నిబద్ధతతో, అంకితభావంతో నిర్వహించడమే కాకుండా, పోలీస్ శాఖలో ఒక మంచి మానవతావాదిగా పేరు తెచ్చుకుని, సమాజానికి ఆదర్శప్రాయమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్పర్సన్ కవితా రెడ్డి, ఎస్బీ సీఐ శ్రీశైలంను, సీఐ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్వారెడ్డి కి ఘనంగా సన్మానం చేసి, వారి భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలియజేశారు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కష్టాలు

## ఆన్ లైన్ లో డబ్బులు చెల్లించిన పట్టించుకోని అధికారులు.

## కలెక్టర్‌కు విన్నవించిన మాజీ ఎంపీపీ.

## కలెక్టర్ ఆదేశాలు బేఖతారు.

నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. స్వయంగా జిల్లా కలెక్టర్ ఆదేశించిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇసుక కోసం ఆన్ లైన్ లో డబ్బులు చెల్లించి నెల రోజులు గడుస్తున్న ఇసుక ఇవ్వకపోవడంపై బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలోని కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత తీవ్ర ఆటంకంగా మారిందని మాజీ ఎంపీపీ గుడిసే అంజమ్మ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఈనెల 7వ తేదీన ఇసుక సమస్యపై వినతిపత్రం సమర్పించారు. దీంతో స్పందించిన కలెక్టర్ మైనింగ్ ఏడిని పిలిచి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశించిన మైనింగ్ ఏడి పట్టించుకోవడంలేదని సమస్య ఇంకా జఠిలంగా మారిందని గుడిసె అంజమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కోసం ప్రభుత్వం నిర్దేశించిన రుసుము రూ. 8600.12/- (14 ట్రిప్పులకు గాను) ఆన్‌లైన్ ద్వారా చెల్లించి నెల రోజులు గడుస్తున్నా, ఇంతవరకు ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వలేదని ఆమె ఆరోపించారు. భీంగల్ డిపో నుండి ఇసుక తెచ్చుకోవడానికి గ్రామస్తులకు చెందిన




సొంత ట్రాక్టర్లకు అనుమతి నిరాకరిస్తు న్నారని, దీనివల్ల నిర్మాణాలు నిలిచిపోయాయని వినతిపత్రంలో వివరించారు.ఇసుక కొరత కారణంగా ఇప్పటికే తెచ్చి పెట్టుకున్న కంకర, ఇనుము, ఇటుకలు రోడ్డుపైనే ఉండిపోయాయని, దీనివల్ల రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా సామాగ్రి పాడవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కానీ క్షేత్రస్థాయిలో అధికారుల సమన్వయ లోపం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. వెంటనే స్పందించి, సొంత ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుకునేలా అనుమతులు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణాలు సజావుగా సాగేలా చూడాలని ఆమె జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఇదే విషయమై మరోసారి కలెక్టర్ ను కలిసి ఇసుక కొరత , అధికారులు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి పై ఫిర్యాదు చేస్తానని అంజమ్మ స్పష్టం చేశారు.

# నూత్ పల్లి జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా డొంకేశ్వర్ మండలం నూత్ పల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, తరగతి గదులు తదితర వాటిని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. మౌలిక వసతులు, అందుబాటులో ఉన్న సదుపాయాల గురించి ఆరా తీశారు. స్థానికంగా విద్యార్థులకు పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ పాఠశాలను ఆర్మూర్ పట్టణానికి తరలించే ప్రతిపాదనకు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి కూడా ఆమోదం ఉందని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో కలెక్టర్ ఆర్మూర్ పట్టణంలోని ప్రతిపాదిత భవనాన్ని సైతం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన చేశారు. ప్రస్తుతం నూత్ పల్లిలో ఉన్న భవనం కంటే ఇది సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు తెలుపగా, అవసరమైన మరమ్మతులు జరిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఆర్మూర్ లోని నూతన భవనంలో పాఠశాలను మారుస్తున్న విషయం గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేస్తూ, వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో ప్రవేశాలు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ 5వ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో భేటీ అయ్యారు. ఆంగ్లం, గణితం, తెలుగు సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి, విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేశారు. చక్కగా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు



బహుమతులు, చాక్లెట్లు అందించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా? అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, ఆర్మూర్ తహసీల్దార్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి






నిజామాబాద్, బ్యూరో ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ)

అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు జారీ అయ్యేలా తెలంగాణ మీడియా అకాడమీ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎవరికీ అన్యాయం జరుగకుండా చూస్తామని భరోసా కల్పించారు. నిజామాబాద్ నగర ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు వెల్ నెస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత ఫ్యామిలీ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జర్నలిస్టులకు లాంఛనంగా కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ నాలుగవ విడత సమావేశం గురువారం జరగనుందని తెలిపారు. జర్నలిస్టు సంఘాలు, పాత్రికేయుల అభ్యర్థనల మేరకు అక్రిడిటేషన్ల జారీ కోసం ఉద్దేశించిన 252 జీఓలో అవసరమైన సవరణలు ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామని అన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో ఎవరూ ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరికీ తప్పనిసరిగా అక్రిడిటేషన్లు జారీ అవుతాయని అన్నారు. స్పోర్ట్స్ జర్నలిస్ట్ లు, కార్టూనిస్టులు, ఫిలిం, కల్చరల్ జర్నలిస్టులకు కూడా కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టులందరికీ పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా మీడియా అకాడమీ చర్యలు తీసుకుందని అన్నారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని చెప్పారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసే విధి విధానాల కోసం సబ్ కమిటీ వేశామని, కమిటీ నివేదిక మేరకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జర్నలిజంతో సంబంధం లేని వారికి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్లు జారీ కాకుండా చూడాలన్నారు. దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక సంఖ్యలో అక్రిడిటేషన్ కార్డులు ఉన్నాయని, ఇదివరకటి తరహాలోనే ఈసారి కూడా కార్డులు జారీ చేయబడతాయని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయమై రెండు మూడు రోజుల్లోనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రితో భేటీ ఉందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని నమ్మకం ఉందన్నారు. కాగా, జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చి హెల్త్ కార్డులు అందించిన వెల్ నెస్ ఆసుపత్రి యాజమాన్యాన్ని చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కవితా రెడ్డి, డీపీఆర్ఓ పద్మశ్రీ, వెల్ నెస్ ఆసుపత్రి యాజమాన్య ప్రతినిధులు అసద్ ఖాన్, ముబీన్ పటేల్, భార్గవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, సుభాష్, కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నేను ఆరోగ్యంగానే ఉన్నాను..

## పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):

తాను ఆరోగ్యంగానే ఉన్నానని.. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని తన కార్యాలయంలో బాత్రూం నుండి వచ్చే సమయంలో కాలుజారి పడటం మూలంగా స్వల్పంగా గాయపడడం జరిగిందని పేర్కొన్నారు. వైద్య పరీక్షల అనంతరం.. వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడం జరిగిందని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. భగవంతుడు కృపతో.. పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో.. కార్యకర్తల అభిమానంతో అతి త్వరలో ప్రజాసేవలోకి రానున్నట్లు తెలిపారు.



# బాడీ ఫ్రీజర్ విరాళంగా అందించిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులు




నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ)

వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామ పంచాయతీకి స్థానిక ఫ్రెండ్స్ యూత్ సభ్యులు బాడీ ఫ్రీజర్ ను విరాళంగా అందజేశారు. ఈ మేరకు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బాడీ ఫ్రీజర్ ను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సర్పంచ్ బేల్దారి నవీన్ కు అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు బాడీ ఫ్రీజర్ లేకపోవడంతో పలు సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యుల ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలోని ఇతర యువజన సంఘాలు ముందుకు వచ్చి గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి ఫర్నిచర్, పుస్తకాలు, ర్యాకులు అందించాలని కోరారు. అనంతరం బాడీ ఫ్రీజర్ ను విరాళంగా అందించిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులను సర్పంచ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులు కీలకం: డీఎల్పీఓ శివకృష్ణ

## మోర్తాడ్‌లో సర్పంచులు, కార్యదర్శులకు అవగాహన సదస్సు....






నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 22 (ప్రజాప్రతిభ)

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులు ఎంతో కీలకమని, వాటిని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి (డీఎల్పీఓ) శివకృష్ణ సూచించారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎల్పీఓ శివకృష్ణ మాట్లాడుతూ, గ్రామాల రూపురేఖలు మార్చడంలో ఈ గ్రాంట్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. పారిశుధ్య మెరుగుదల మౌలిక సదుపాయాల కల్పనవంటి అత్యవసర పనులకు ఈ నిధులను ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు చేయాలని వివరించారు.నిధుల వినియోగంలో ఎక్కడా రాజీ పడకుండా పారదర్శకత పాటించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పైసాకు సరైన రికార్డులు, లెక్కలు ఉండాలని, ఎప్పటికప్పుడు ఆడిట్ నిర్వహించుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. నిధుల దుర్వినియోగానికి తావులేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ పాల్గొని, నిధుల వినియోగంలో తలెత్తే సాంకేతిక సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణా సదస్సులో మోర్తాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కారోబర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# నిజామాబాద్‌లో సీ.ఎం.ఆర్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ బ్యూరో ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీఎంఆర్ కేసులపై సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య, ఐపీఎస్. నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని విపులంగా పరిశీలిస్తూ , విచారణ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ , ప్రతి కేసును ప్రాధాన్యతతో తీసుకుని నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సాక్ష్యాధారాల సేకరణలో నాణ్యత , బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు ఖచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే కేసుల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని , సిబ్బంది పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్మూర్ ఏసిపి శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీ కే. శ్రీధర్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఎస్బిఐ , శ్రీ ఎం.అశోక్ ఇన్స్పెక్టర్ ఎన్ఐబి , శ్రీ ఆర్. అంజయ్య ఇన్స్పెక్టర్ సి.సి.ఆర్.బి తదితరులు పాల్గొనడం జరిగింది.

# కథనం భావోద్వేగంతో అనుసంధానం కావాలి

## గీతం కార్యశాలలో కార్పొరేట్ శిక్షకురాలు జూజర్ (జె) సూచన






**పటాన్చెరు, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):**

ప్రభావవంతమైన కథనం భావోద్వేగపరంగా అనుసంధానం కావాలని, ఉమ్మడి అంశాలతో, సులభంగా అర్థమయ్యేలా ఉండాలని అనుభవజ్ఞురాలైన కార్పొరేట్ శిక్షకురాలు జూజర్ (జె) సూచించారు. అదే సమయంలో వ్యంగ్యం, మితిమీరిన హాస్యం, విమర్శ లేదా సున్నితమైన అంశాల పట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో అధ్యాపకులలో స్వీయ-అభివృద్ధి, వృత్తిపరమైన భావప్రకటనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో బుధవారం 'సంభాషణ, ప్రభావం' అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారథ్యం వహించిన జూజర్ తన విస్తృత నైపుణ్యం నుంచి, ఆమె సమర్థవంతమైన నాయకత్వం, భావ ప్రకటనలో వాటి పాత్రను నొక్కి చెబుతూ, 'నాలుగు ఎం'లు -- లక్ష్యం, సభ్యులు, మనస్తత్వం, పద్ధతి -- సమర్థవంతమైన నాయకత్వం, సంభాషణలో వీటి పాత్రను వివరించారు. అభ్యాసం యొక్క ప్రాముఖ్యత గురించి చెబుతూ, జూజార్ 'మూడు ఈ'లు -- వ్యక్తిత్వ ప్రభావం, శక్తివంతమైన భంగిమలు, అధికారంతో సంబంధం లేకుండా ప్రభావితం చేయడం, కథన శైలులను విడమరచి చెప్పారు. హార్వర్డ్ ప్రొఫెసర్ అమీ కడ్డీ అంతర్దృష్టులను ప్రస్తావిస్తూ, ఆమె అధిక, అల్ప శక్తి భంగిమల ప్రభావాన్ని ప్రదర్శించారు, తద్వారా 'మనస్సు శరీరాన్ని ప్రభావితం చేస్తుంది, ఆ శరీరం తిరిగి మనస్సును తీర్చిదిద్దుతుంది' అనే భావనను తెలియజేశారు. సంభాషణలోని అంశాల సాపేక్ష ప్రాముఖ్యతను జూజర్ మరింత వివరిస్తూ, సంక్షిప్త వివరణ (10 శాతం), సహానుభూతి మ్యాపింగ్ (20 శాతం), భావవ్యక్తీకరణ (70 శాతం) ఉంటుందన్నారు. ఈ కార్యశాలలో పాల్గొన్నవారు తమను తాము పరిచయం చేసుకునేటప్పుడు, లేదా సంస్థకు ప్రాతినిధ్యం వహించేటప్పుడు విశ్వసనీయత లేదా నైతికత, భావోద్వేగం, తర్కం లేదా హేతువులను సమర్థవంతంగా ఉపయోగించడంపై మార్గదర్శనం చేశారు. కథాకథనాన్ని ఒక శక్తివంతమైన సంభాషణ సాధనంగా పరిగణించడం ఈ కార్యశాల ప్రధాన లక్ష్యం. పాత్ర, సందర్భం,సంఘర్షణ, పరిష్కారం, సందేశం వంటి కీలకమైన కథన నిర్మాణాలను జూజర్ వివరించారు. 'సంఘటన-చర్య-ప్రయోజనం', 'నిర్మాణం-భాగస్వామ్యం-విశ్లేషణ' వంటి ఆచరణాత్మక విధానాలను కూడా ఆమె ప్రవేశపెట్టారు. రవిశంకర్ అయ్యర్ నటించిన వీడియోల ఆధారంగా, ప్రభావవంతమైన కథాకథనం ఎటువంటి ప్రభావాన్ని సృష్టించగలదో ఆమె వివరించారు. ఈ కార్యశాలలో, విద్యాపరమైన ప్రభావం కోసం కథలు చెప్పడంపై ఒక మాస్టర్ క్లాస్ నిర్వహించి, ఉపన్యాసాలు చెప్పే విధానాన్ని మెరుగుపరచడం, తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకోవడం, జాతీయ, అంతర్జాతీయ వేదికలలో అధ్యాపకుల ప్రాతినిధ్యాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. విద్యా సంస్థలలో సమర్థవంతంగా సమన్వయం సాధించడానికి, ప్రభావాన్ని చూపడానికి, సహానుభూతిని, వ్యూహాత్మక సాధనాలను ఉపయోగించుకునేలా, కోహెన్-బ్రాడ్ ఫోర్డ్ ప్రభావ నమూనాని కూడా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో వాస్తవ సంస్థాగత సందర్భాలకు అనుగుణంగా రూపొందించిన ముఖాముఖి చర్చలు, ఆచరణాత్మక దృశ్యాలు, విశ్లేషణాత్మక అభ్యాసాలున్నాయి. ఈ కార్యశాలను సీఏఐఏకు చెందిన మోసెస్ కోటికెలా సమన్వయం చేశారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన ఎంపీ ఈటెల రాజేందర్



**పటాన్చెరు, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):**

హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ బుధవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆయన అభిలాషించారు.

## డివిజన్లలో సమస్యలు పరిష్కరించండి

### సి.ఎం.సి కమిషనర్‌ను కోరిన "కాట శ్రీనివాస్ గౌడ్"



**పటాన్చెరు, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ ):**

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి 271-అమీన్‌పూర్ మరియు 270-బీరంగూడ డివిజన్ల పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించారు.
కాలనీలలో ముఖ్యంగా స్ట్రీట్ లైట్లు సక్రమంగా లేకపోవడం, డ్రైనేజ్ వ్యవస్థ దెబ్బతినడం, రహదారులు అధ్వానంగా మారడం వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రధాన సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా కోరుతూ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.

## అడిషనల్ ఎస్పీగా చైతన్య రెడ్డి బాధ్యతల స్వీకరణ



**సంగారెడ్డి, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**

సంగారెడ్డి జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా చైతన్య రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. 2022 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన ఆమె ఇప్పటివరకు కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీగా పనిచేస్తూ తాజాగా బదిలీపై సంగారెడ్డి జిల్లాకు వచ్చారు. ఈ మేరకు ఆమె సంగారెడ్డి జిల్లా ఎస్పీ పంకజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## భోదాపురం గ్రామ శివారులో క్షుద్ర పూజలు

### గ్రామస్తుల ఆందోళన





**వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ...**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోదాపురం పంచాయతీ కేంద్రం, గ్రామ శివారు ప్రధాన రహదారి పక్కనే క్షుద్ర పూజలు కలకలం రేపాయి. బుధవారం ఉదయం ప్రధాన రహదారి పక్కనే క్షుద్ర పూజల ఆనవాళ్లు కనిపించాయి. పసుపు,కుంకాలు, నూతన వస్త్రాలు, నిమ్మకాయలు, ఇంకా అనేక మంత్రగాళ్ళ వస్తువులు, బొమ్మ కనపడ్డాయి. గుప్త నిధులు కోసం కొంతమంది క్షుద్ర పూజలు నిర్వహించినట్లు చర్చించుకుంటున్నారు.
క్షుద్ర పూజల తో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**- తేర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ**

**సంగారెడ్డి, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని, ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని టీజీ ఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలరెడ్డి తెలిపారు. బుదవారం కొండాపూర్ మండల పరిదిలోని తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ రూ 10 లక్షల తో నిర్మంచే మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా నిర్మలా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహిళలను కోటీశ్వరురాలిని చేసేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా పావల వడ్డీకే రుణాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మహిళా సంఘాల సభ్యులకు ఇందరిమ్మ చీరలు, మహిళల పేరుపైన నూతన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఇళ్ళు లేని వారికి మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విడతల వారీగా రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు. గత 10 సంవత్సరాల గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గౌడ్. నర్సింలు, ప్రభుదాసు, అశోక్, గోపాల్ తో పాటు పంచాయతీ సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టుపై కెసిఆర్ హరీష్ రావు

**పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు.**

**ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి కృష్ణ**

**మంగపేట ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ):**




పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా ట్రాష్.. చెత్త బుట్టలో వేయాల్సిందే!కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బతీయాలనే రేవంత్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టిన హైకోర్టు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ మీద హరీష్ రావు మీద కుట్రపూరితంగా కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు లేపిన అది బిఆర్ఎస్ పార్టీ ప్రజలు నైతికంగా విజయం సాధిస్తారని ఈ సందర్భంగా తాటి కృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కాలేశ్వరం పై తప్పుడు ప్రచారం చేస్తూ తెలంగాణ వరప్రదాయినిగా వెలుగొందుతున్న ప్రాజెక్టును పక్కన పెట్టాలని చూస్తూ రైతులకు నీళ్లు అందివ్వకుండా ఎండబెట్టి రైతుల ఆత్మఘోష కాంగ్రెస్ పార్టీకి తలుగుతుందని ఇప్పటికైనా కేసీఆర్ గారిపై బిఆర్ఎస్ పార్టీపై చౌకబారు విమర్శలు మానుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు ఇస్తానన్న ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందేటట్టు చేయాలని డిమాండ్ చేసిన తాటి కృష్ణ

## ఏటూరునాగారం ఐటిడిఏ నూతన ఎపిఓ కొమురం నాగరావుకు తుడుందెబ్బ నాయకులు సన్మానం

**-గిరిజన అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని**

**తుడుందెబ్బ ఏటూరు నాగారం మండల అధ్యక్షులు తాటి నీలాద్రి కోరారు**

**మంగపేట ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ)**

ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపీవో కొమురం నాగరావు ను తుడుందెబ్బ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన తీసుకోబోయే చర్యలు ప్రజలకు మేలు చేస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, రహదారులు, తాగునీటి వంటి ప్రాథమిక సమస్యలు ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆశ్రమ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరచడం, ఐటిడిఏ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం అత్యవసరమని కోరారు. ఏపీవో కొమురం నాగరావు గారు స్పందిస్తూ, గిరిజనుల అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి, జిల్లా కోశాధికారి సోలం సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ఈసం పణికుమార్, ఉపాధ్యక్షులు కోరం సుధాకర్, చింత లక్ష్మణ్ స్వామి, బొగ్గం శివకుమార్, పలక నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు సర్పంచుల ఆధ్వర్యంలో
# జంగాలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 ( ప్రజా ప్రతిభ )




ములుగు జిల్లా జంగాలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (పీపీసీ)ను మూడు గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఇంచర్ల గ్రామ సర్పంచ్ శ్రీ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్, జంగాలపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ ముదుతనపల్లి మోహన్, బంజరుపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కంచం రఘు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రైతులు తమ కష్టంతో పండించిన పంటకు సరైన ధర పొందాలంటే మధ్యవర్తులను పూర్తిగా దూరం పెట్టాలని సూచించారు. దళారుల ద్వారా అమ్మకాలు జరిపితే తక్కువ ధరలు రావడం వల్ల రైతులు నష్టపోతారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించడం ద్వారా న్యాయమైన లాభం పొందవచ్చని తెలిపారు. పిఏసిఎస్ కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)తో పాటు బోనస్ కూడా పూర్తిగా అందుతుందని, తూకం, నాణ్యత, చెల్లింపుల విషయంలో పూర్తి పారదర్శకత ఉంటుందని వివరించారు. రైతులకు సమయానికి చెల్లింపులు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీ కోరండ్ల యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయిస్తే కనీస మద్దతు ధరతో పాటు బోనస్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ. 2,389 కనీస మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్, సాధారణ రకం వడ్లకు రూ. 2,369 మద్దతు ధరను నిర్ణయించింది. మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రభుత్వానికి ధాన్యం విక్రయించడం వల్ల రైతులకు అధిక లాభం చేకూరుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా రైతులు 1967 (ఎన్ ఎఫ్ ఎస్ ఏ ) లేదా 1800-425-00333 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఈ కేంద్రం ప్రారంభంతో స్థానిక రైతులకు మార్కెట్ సమస్యలు తగ్గి, సరైన ధరకు ధాన్యం అమ్ముకునే అవకాశం కలుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచర్ల ఉప సర్పంచ్ శ్రీ మామిడి అశోక్, మాజీ పిఏసిఎస్ చైర్మన్లు శ్రీ వేముల సమ్మిరెడ్డి, శ్రీ కునూరు అశోక్ గౌడ్, పిఏసిఎస్ సీఈవోలు ఇట్టవేణి అనిల్, చిలుక సురేష్, నాయకులు మాదాసు శ్రీను, జక్కుల రవి, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలకు అభినందనలు

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుధనపనేని

వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ..



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించి, వీగిపోయేవిధంగా, ఓటు వేసిన ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీల కు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. ఈ మేరకు వెంకటాపురంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును మహిళా రిజర్వేషన్ అనే బిల్లు మాటున పార్లమెంటు లో ప్రవేశ పెట్టిన తీరును ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించి సమర్థవంతంగా ఎదుర్కొని, దేశాన్ని మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల కు పెద్ద ఉపద్రవంను తొలగించారు అని అన్నారు. గత ప్రధానులు ఇందిరా, వాజ్ పేఇ ప్రభుత్వాలు జనాభా నియంత్రణ చేపట్టిన దక్షిణాది రాష్ట్రాలు డి లిమిటేషన్ లో నష్టపోకుడ దని రాజ్యాంగ సవరణ ద్వారా, సీట్ల పెంపును దేశ ప్రయోజనాల దృష్ట్యా నిలిపి వేశారు. కానీ ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం రాజకీయ కారణాల కోసం జనాభా సాకుతో ఉత్తరాది రాష్ట్రాల సీట్లను పెంచి ,పార్లమెంటు లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంను, నామ మాత్రం చేయాలని కుట్రలను ,తమ అధికారం ద్వారా రాజ్యాంగాన్ని సవరణ చేసి సుస్థిరం చేసుకోవాలి అనే దురుద్దేశాన్ని ఇండియా బ్లాక్ పార్టీలు తిప్పికొట్టాయి అని అన్నారు. ఈ సందర్భంగా ఇండియా బ్లాక్ ఎంపీలను సంఘటితం చేసిన కన్వీనర్, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే , ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధనపనేని వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## అంకిత భావంతో ఉపాధ్యాయురాలిగా
# విధులు నిర్వహించిన సూర్యదేవర జ్యోత్స్న

## డిప్యూటీ డీఈఓ సుమన్

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రిల్ 22,(ప్రజా ప్రతిభ)



ఉపాధ్యాయురాలిగా గత 28 సంవత్సరాలగా విశిష్ట సేవలు అందిస్తూ ఆవృత్తినే దైవంగా భావిస్తూ అంకిత భావంతో సేవలు అందించిన సూర్యదేవర జ్యోత్స్న సెవలు మరువలేనిని డిప్యూటీ డిఈఓ సుమన్ అన్నారు. హైదరాబాద్ జిల్లా సికింద్రాబాద్ మండల పరిధిలోని బండిమెట్ పాటిగడ్డ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ బుధవారం పదవి విరమణ చేశారు. ఆమె పదవి విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల యందు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుమన్ మాట్లాడుతూ... సూర్యదేవర జ్యోత్స్న తన పదవి విరమణ అనంతరం వరి శేషాజీవితం ఆయురారోగ్య, ఐశ్వర్య ప్రధమై సుఖశాంతులతో నిండు నూరేళ్లు సౌభాగ్యవతియై వర్ధిల్లాలని ఆ వరాన్ని సర్వేశ్వరుడు ప్రసాదించాలని, ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ, అభిలాషిస్తూ, స్వేచ్ఛ వివాహంగమై విహరిస్తూ సంతోషంచాలని విముక్తి పరతంత్రాభినందనలతో వీడ్కోలు పలికారు. అంతకు ముందు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ...... 1998 డీఎస్సీ లో ఎంపికై 26.10. 1998 ఉపాధ్యాయురాలిగా ఖమ్మం జిల్లా టేకులపల్లి, మంగ్యాతాండా మారుమూల గ్రామంలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి 2008లో హైదరాబాద్ బదిలిపై వచ్చి రంగారెడ్డి దమ్మాయిగూడ జడ్పిహెచ్ఎస్ లో డిప్యూటేషన్ పై పని చేసి 2009 నుంచి పదవి విరమణ వరకు సికింద్రాబాద్, పాటిగడ్డ,బండిమెట్ జిబిపిఎస్ పని చేస్తూ 2019 నుంచి 2024 వరకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహించారన్నారు. 2025 సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం రోజున జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు ఆమె దక్కించుకున్నారన్నారు. ఉపాధ్యాయులుగా ఎన్నో ఊడిదుడుకులను సాధక బాధకాలను ఎదుర్కొంటూ ఇటు ఉపాధ్యాయులను ఉపాధ్యాయులతో అటు అధికారులు, అనధికారులు పోషకులు, నాయకుల వంటి వారితో సమన్వయ సాధించి పాఠశాల అభివృద్ధికి నిర్మాణానికి ఎంతగానో శ్రమించారని కొనియాడారు. విద్యార్థులను సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను వీడి వెళ్లడం బాధాకరమైన కానీ ప్రతి ఒక్క ఉద్యోగి ఏదో ఒక రోజు పదవి విరమణ చేయడం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బండిమెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,ఉపాధ్యాయురాలు విజయ రాణి, సీనియర్ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, శ్రీనివాస్, వేణుగోపాల్, ఝాన్సీ, జోష్న,అనేకమంది ఉపాధ్యాయులు, ముఖ్యంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## జలమండలి అధికారులను
# నిలదీసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏఫ్రీల్ 22,(ప్రజా ప్రతిభ)



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్షాకోట్, బండ్లగూడ జాగిర్, కిస్మత్పూర్ డివిజన్లో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొనడంతో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి జలమండలి అధికారులను సమస్యలపై నిలదీశారు. నీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకుందని కొన్ని కాలనీలలో వారానికి 10 రోజులకు ఒకసారి మాత్రమే అది కూడా ఒక గంట మాత్రమే నీటి సరఫరా జరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులను నిలదీశారు. రోజువారి అవసరాలకు సరిపడా నీరు అందక ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారని వారన్నారు. వాటర్ లైన్ మెన్లు ఫిర్యాదులకు సమయానికి స్పందించకపోవడం సమస్యలను పట్టించుకోకపోవడం నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలు పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నాయని వారు అధికారులను నిలదీశారు. మ్యాన్ పవర్ కొరత సరైన సిబ్బంది లేకపోవడం బాధ్యతారహిత్యం కారణంగా కనీస అవసరమైన నీటి సరఫరా కూడా సక్రమంగా జరగడం లేదని జలమండలి అధికారులను ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నీటి సరఫరాను క్రమబద్ధీకరించాలని అధికారులను డిమాండ్ చేశారు. జలమండలి అధికారులకు వినతిపత్రం అందజేశారు. జలమండలి అధికారులు తమ వైఫల్యాలను గ్రహించి ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. రోజు విడిచి రోజు నీళ్ల సరఫరా చేయాలని, ప్రజలకు త్రాగునీరు అందించడం ప్రాథమిక హక్కు అని దీనిపై నిర్లక్ష్యం అస్సలు సహించమని వారు అన్నారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతి కుమార్, శాంతి నాయక్, మల్లీశ్వరి, జ్యోతి, మాధవి, రాజేష్, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపిన భారీ వర్షం..

## రైతన్నల ఆందోళన



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ...

ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాలలో బుధవారం సాయంత్రం ప్రచండ వేగంతో వీచిన సుడి గాలులతో, దిక్కులు పిక్కుటెల్లే విధంగా, ప్రళయ గర్జన తో, భారీ వర్షం కురిసింది. ఆకాశంతో ఒక్కసారిగా మబ్బులు కమ్మి ప్రకృతి విలయతాండవం చేసింది. సుమారు గంటన్నరకు పైగా గాలి దుమారం తో వర్షం కురవడంతో, ఆరబోసిన యాసంగి వరి ధాన్యం, మిర్చి కల్లాలు తడిసి ముద్దయ్యాయి. పక్వానికి వచ్చే దశలో ఉన్న మామిడి కాయలు, గాలి దుమారం, భారీ వర్షానికి నేలరాలడంతో, మిర్చి, మామిడి, యాసంగి వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆరుగాలం కష్టపడి,,పంట చేతికి వచ్చినదశలో అకాల వర్షాలు కారణంగా రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. మబ్బులు కమ్మిన ఆకాశం వర్షాలు కురిసే వాతావరణం కమ్ము కోవటంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## ఘనంగా మాజీ మంత్రి స్వర్గీయ
# పి. ఇంద్రారెడ్డి 24 వర్ధంతి వేడుకలు




రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏఫ్రీల్ 22,(ప్రజా ప్రతిభ)

మాజీ మంత్రి స్వర్గీయ పి. ఇంద్రారెడ్డి 24వ వర్ధంతి వేడుకలను బుధవారం నార్సింగి సర్కిల్ పరిధిలో గండిపేట్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల పెన్నిధిగా, ప్రజా నాయకుడిగా ఇంద్రారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా ఆయన అందించిన సేవలను, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన పడ్డ తపనను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మైనారిటీ అధ్యక్షుడు ముక్తార్, గండిపేట్ మాజీ సర్పంచ్ ప్రశాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్, గణేష్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, రవి యాదవ్, వెంకటేష్, గణేష్ రెడ్డి, మల్లేష్, చిరంజీవి, నరసింహ, విష్ణువర్ధన్, మహమూద్ భాయ్, యాదగిరి, లక్ష్మీ, జెసిమ, మహిళా అధ్యక్షురాలు ఆసిన్, విష్ణు, శ్రీకాంత్ రెడ్డి, రాజు, రాజేష్, సాయి, సంతోష్, రాజు, విక్రమ్, శ్రీమన్ తదితరులు పాల్గొన్నారు.

## చీకటయపాలెం ఎంపీ
# యూపీఎస్‌లో ఘనంగా 'ధరిత్రి దినోత్సవం'

తొర్రూర్, రూరల్, ఏప్రిల్ 22, (ప్రజా ప్రతిభ):

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూమిని కాపాడుకోవడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని చీకటయపాలెం ఎంపీ యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలుపుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన 'ధరిత్రి దినోత్సవ' అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.?ఈ సందర్భంగా ఆయన ముఖ్య అంశాలను వివరించారు?నేపథ్యం 1969లో జరిగిన చమురు విస్ఫోటనం వంటి పర్యావరణ విపత్తుల నేపథ్యంలో, 1970లో అమెరికా సెనేటర్ గేలార్డ్ నెల్సన్ ఈ ధరిత్రి దినోత్సవానికి శ్రీకారం చుట్టారు.?అంతర్జాతీయ గుర్తింపు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 192 దేశాల్లో ఏప్రిల్ 22న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటూ పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు.
?2025-26 థీమ్ ఈ ఏడాది "మన శక్తి, మన భూమి" అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పునరుత్పాదక శక్తి వాడకాన్ని ప్రోత్సహించడం, వాతావరణ మార్పులను అరికట్టడమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.?విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఈ సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. శోభారాణి, కే. రాములు, పి. వెంకటేశ్వర్లు మరియు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఘనంగా ఆర్ కె రుద్ర చిట్ ఫండ్
# ప్రైవేట్ లిమిటెడ్ వార్షికోత్సవ వేడుకలు

## నమ్మకానికి మారుపేరు ఆర్ కె రుద్ర చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
## చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కల్లూరి రాజ్ కుమార్



నాగోల్, ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ )

నాగోల్ మెయిన్ రోడ్ పటేల్ టవర్స్ లోని 4వ అంతస్తులో ఆర్ కె రుద్ర చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కల్లూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ..ముందుగా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆర్ కె రుద్ర చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ 5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్ కె చిట్ ఫండ్స్ నాలుగు సంవత్సరాలు విజయవంతంగా ముగించుకొని 5 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం పట్ల తమ సంతోషం వ్యక్తం చేశారు. సంస్థకు సహకరించిన కస్టమర్లకు సంస్థను ముందుండి నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. నమ్మకానికి



మారుపేరైన తమ చిట్ ఫండ్స్ లో పొదుపు చేసి బంగారు భవిష్యత్తును సోపానం చేసుకోగలరని కోరారు . ఖాతాదారుల శ్రేయస్సే లక్ష్యంగా భద్రత నమ్మకాలకు ప్రతికగా ఖాతాదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన సేవలను అందించడానికి కస్టమర్ల కలలను సహకారం చేయడానికి మీ ముందుకు వస్తున్న ఆర్ కె రుద్ర చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను మనసారా ఆదరించగలరని విన్నవించుకున్నారు. తమ వద్ద 1 లక్ష నుండి 50 లక్షల వరుకు చిట్స్ కలవని చిట్స్ పై బహుమతులు కూడా పొందే అవకాశం ఉందని కస్టమర్లు ఆర్ కె చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో మీ ఆదాయాన్ని పొదుపు చేసుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఖాతాదారులు, సిబ్బంది, ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి రాజ పుష్ప అపార్ట్మెంట్
# స్విమ్మింగ్ పూల్‌లో పడి బాలుడు మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి: ఏప్రీల్ 22,(ప్రజా ప్రతిభ)

నార్సింగి రాజ పుష్ప అపార్ట్మెంట్ స్విమ్మింగ్ పూల్ లో మూడున్నర సంవత్సరాల బాలుడు పడి మృతి చెందాడు.విషాదకర సంఘటననార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో 22.04.2026 న మధ్యాహ్నం 12:00 చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పరిధిలోని నార్సింగి పరిధిలోని రాజ పుష్ప ప్రొవిన్సియా అపార్ట్మెంట్ ఎఫ్ బ్లాక్, 1403 ప్లాట్ యందు వృత్తిరీత్యా వ్యాపారి అయినా మల్లపు దినేష్ రెడ్డి 38 తన భార్య మానస తన చిన్న కుమారుడు ఎం. రిషాన్ రెడ్డితో కలిసి నివాసం ఉంటున్నారు. ఇదిలా ఉండగా ఈనెల 15వ తేదీన మల్లెపు దినేష్ రెడ్డి వ్యాపార నిమిత్తం విశాఖపట్నం వెల్లారు. మరుసటి రోజు 16వ తేదీన ఉదయం 11 గంటలకు ఆయన భార్య మానస నుంచి ఫోన్ కాల్ వెళ్ళింది. తన చిన్న కుమారుడు రిశాన్ రెడ్డి ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్ లో పడి మునిగిపోయినట్లు తెలియజేశారు. అనంతరం బాలుడిని ఫైనాన్షియల్ డిస్టిక్ లోని మెడికవర్ హాస్పిటల్ కు చికిత్స కై తరలించారు. ఈ సమాచారం అందుకున్న దినేష్ రెడ్డి వెంటనే విశాఖపట్నం నుంచి హైదరాబాద్ చేరుకొని ఆసుపత్రి వైద్యులను సంప్రదించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 17వ తేదీన ఆ బాలుడిని రెయిన్ బో హాస్పిటల్ కు తరలించారు. అయినప్పటికీ ఆ బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. ఈనెల 22వ తేదీన ఉదయం 9:30 గంటలకు బాలుడిని ఇంటికి తీసుకెళ్తుండగా మృతి చెందాడు. దీంతో పోలీసులు దినేష్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు దర్యాప్తులో ఉంది.తేదీ (వయసు సుమారు 3½ సంవత్సరాలు) రాజపుష్ప ప్రోవిన్షియా క్లబ్ హౌస్ పరిధిలోని స్విమ్మింగ్ పూల్‌లో ప్రమాదవశాత్తు పడిపోవడంతో మునిగిపోయినట్లు తెలియజేశారు. వెంటనే బాలుడిని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని వీవఎఅఎశీజవతీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. ఈ సమాచారం అందుకున్న ఫిర్యాదుదారు వెంటనే విశాఖపట్నం నుండి వచ్చి ఆసుపత్రికి చేరుకొని వైద్యులను సంప్రదించారు. అనంతరం, మెరుగైన వైద్యం కోసం తేదీ 17.04.2026 న బాలుడిని ఋఆఅఎశీష హాస్పిటల్‌కు తరలించారు. అయినప్పటికీ బాలుడి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు ఇంటికి తీసుకెళ్లాలని



సూచించారు. తేదీ 22.04.2026 న ఉదయం సుమారు 09:30 గంటలకు ఇంటికి తీసుకెళు న్న సమయంలో బాలుడు మృతి చెందాడు. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నార్సింగి పోలీస్ స్టేషన్సైబరాబాద్

# శంకర్‌పల్లిలో మండల
# విద్యాధికారి సయ్యద్ అక్బర్‌కు ఘన వీడ్కోలు

## .స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే కాలే
## యాదయ్య చేతుల మీదుగా సన్మానం

శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ/సురేష్



శంకర్‌పల్లి మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ గారి ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ చరిత్రలోనే ఇది ఒక అపూర్వమైన కార్యక్రమంగా నిలిచింది. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి అక్బర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని మరింత వైభవంగా మలిచారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు పాల్గొని అక్బర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ.. అక్బర్ గారి సేవలు శంకర్‌పల్లి మండలానికి మాత్రమే కాకుండా జిల్లా విద్యా రంగానికి గర్వకారణమని అన్నారు. 2015 జూలై 10న జన్వాడలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, ఆ తరువాత మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ సుదీర్ఘ కాలం అత్యంత నిబద్ధతతో విధులు నిర్వర్తించారని ప్రశంసించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అక్బర్ గారు చేసిన కృషి అనన్యసామాన్యమని స్పీకర్ తెలిపారు. ప్రభుత్వ విద్యా విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు.స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. అక్బర్ గారు 1989లో ఎస్‌జీటీగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, 41 సంవత్సరాల పాటు విద్యాశాఖలో అంకితభావంతో పనిచేశారని గుర్తుచేశారు. ఉపాధ్యాయుల పట్ల స్నేహపూర్వక దృక్పథంతో ఉండటం, విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ.. అక్బర్ గారి పదవీ విరమణ తర్వాత కూడా విద్యా రంగానికి ఆయన అందించే సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అక్బర్ గారి శేషజీవితం సుఖంగా, ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని ఆకాంక్షిస్తూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిన్న నర్సింలు, మాజీ సర్పంచ్ పొడుగు శ్రీను, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే బాలానగర్ ఎంఈఓ హరిశ్చందర్ నాయక్, కొత్తూరు ఎంఈఓ వెంకట్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారులు వెంకటయ్య, విజయ్ కుమార్, రావులపల్లి కళాన్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జయసింహ రెడ్డి, అంకాపూర్ హెచ్‌ఎం రేణుక, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం అరుణ్ సార్ తదితరులు హాజరయ్యారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచన్న, టీపీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, సీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.డి. తాహేర్ అలి, చేవెళ్ల పీఆర్‌టీయూ అధ్యక్షులు దయానంద్, రాజశేఖర్, శేరిలింగంపల్లి పీఆర్‌టీయూ అధ్యక్షులు హన్మంత్, ఆపస్ మండల అధ్యక్షులు ఎం. శ్రీనివాస్‌తో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీశైలం, అశ్రాఫ్, వెంకటయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని అక్బర్ గారిని ఘనంగా సన్మానించి భావోద్వేగంగా వీడ్కోలు పలికారు.



# 27 28 32 వార్డులోని
# అంగన్వాడి సెంటర్‌లో పోషణ్ పక్వాడ

## గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం బెస్త బజార్ అంగన్వాడి సెంటర్లో బుక్క బజార్ చాపల మార్కెట్ హనుమంతుని గడ్డ నిర్వహించిన పోషణ్ పక్వాడ అంగన్వాడి పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే గర్భిణీలకు సీమంతాలు అన్నప్రసరణ అక్షరాభ్యాసం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ శిరీష సూపర్వైజర్ పద్మా 27వ వార్డు కౌన్సిలర్ నిమ్మల మాధవి 28వ వార్డు కౌన్సిలర్ బొల్లు రాజు 32 వార్డ్ కౌన్సిలర్ రిహానా పర్వీన్ అంగన్వాడీ టీచర్లు సరిత అంజలి సుజాత శిరీష ఆయా ఫాతిమా పిల్లల తల్లిదండ్రులు వార్డు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ.ఎమ్మెల్యే


## మానుకోట మున్సిపాలిటీలోని 35 వ వార్డులో ఆకస్మిక పర్యటన,
## విద్య ,వైద్యంలో రాజీలేదు ఎమ్మెల్యే మురళి నాయక్.
## పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు లేకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం.
## పాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోమని డిఈఓ ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశాలు.



మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ ప్రభుత్వం రేవంత్ పాలనలో విద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని,మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్య మురళి నాయక్ అన్నారు.బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ లోని 35వ వార్డు వెంకటేశ్వర బజారు నందు ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే మురళి నాయక్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం 10:30 గంటలకే ఉపాధ్యాయులు,విద్యార్థులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే డిఇఓ రాజేశ్వరరావు కి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి పాఠశాలకు సమయపాలన పాటించని ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ విద్యా ,వైద్యం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుంటుందని దీనిలో భాగంగానే డైట్, మెస్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు స్నాక్స్, టిఫిన్ అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఉపాధ్యాయులు వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే మురళి నాయక్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ తో పాటు మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఖలీల్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రమేష్,మాజీ వార్డు కౌన్సిలర్ చలమాల నారాయణ మాజీ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్,మాజీ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను,సురేష్, రాజేష్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం సన్నాహక
# సమావేశం,మండల కమిటీల ఏర్పాటు



మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)



మహబూబాబాద్ జిల్లా అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్ర రావు సంగారెడ్డి అధ్యక్షులు కొప్పెరి హరి హర కిషన్ కార్యదర్శి సోమ రమేష్ సమావేశానికి హాజరైనారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా పద్మశాలి కుల బాంధవుల ఆలోచనలను వ్యక్తపరుస్తూ సంఘ అభివృద్ధి కొరకు పాటుపడాలని పద్మశాలి సంఘం సన్నాహక సమావేశం,మండల కమిటీల ఏర్పాటు ఏకాభిప్రాయంతో నిర్వహించారు.జిల్లా పోపా అధ్యక్షనిగా రిటైర్డ్ ఎమ్మార్వో కూర్మ యోగేశ్వర్ ని ఏకగ్రీవం అదే విధంగా యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అనుమాల సిద్ధార్థ్ ను నియమించగా, ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులు అనుమాల వెంకటేశ్వర్లు వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నరసయ్య కోశాధికారి బొమ్మ వెంకటేశ్వరు ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాస్ మార్కండేయ గుడి అధ్యక్షులు కైరం కొండ వీరన్న కూరపాటి ఆదినారాయణ మరియు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వేద పాఠశాలలకు

# ఇవొన్సీస్ ఇండియా భారీ సాయం..

### వాటర్ ఫిల్టర్, క్రికెట్ కిట్, స్పోర్ట్స్ డ్రెస్‌ల పంపిణీ
### .జూన్‌లో ల్యాప్‌టాప్‌లు అందిస్తాం.. వారానికి ఒకసారి
### కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తాం: ఇవొన్సీస్ సంస్థ హామీ

శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ/సురేష్




శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇవొన్సీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల మౌలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నత పాఠశాలకు వాటర్ ఫిల్టర్, క్రికెట్ కిట్‌ను బహుకరించారు. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, ఆట వస్తువులను అందజేసి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం గ్రామ విద్యా రంగానికి ఒక గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఇవొన్సీస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి, జూన్ నెలలో ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా వారానికి ఒకసారి పాఠశాలకు వచ్చి కంప్యూటర్ తరగతులు నిర్వహించి విద్యార్థులకు టెక్నాలజీపై అవగాహన పెంచుతామని హామీ ఇచ్చారు. గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్య అందించడంలో తమ వంతు బాధ్యతను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టంగా ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ.. పాఠశాలలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యను గుర్తించి వాటర్ ఫిల్టర్ అందించడం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇది పెద్ద సహాయంగా మారుతుందని అన్నారు. అలాగే క్రీడా సామాగ్రి, స్పోర్ట్స్ డ్రెస్‌లు అందించడం వల్ల విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెరిగి, శారీరకంగా-మానసికంగా బలపడతారని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగించాలని ఇవొన్సీస్ సంస్థను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇవొన్సీస్ సంస్థ ఆర్గనైజర్ మల్లికార్జున్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా అభివృద్ధికి కావాల్సిన పరికరాలను అందించడంలో సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ సేవా ధ్యేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, ఏపీసీ చైర్మన్ మంజుల, ఇవొన్సీస్ ప్రతినిధులు రోజా, విజయ్, శంకర్ కృష్ణమూర్తి, ఈశ్వర్, భాను, రంజిత్, శ్రీయ, ప్రశాంతి, శ్రవణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నందు, విశ్వనాథ్, రాజేందర్, కవిత, బసవా రాజ్, స్వేత, జె.మంజుల, మంజులా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



## శంకర్‌పల్లి మార్గంలో

# రోడ్డు మధ్యలో చెట్టును ఢీకొన్న వాహనం

### వేగం, నిర్లక్ష్యమే కారణమా..
### మరోసారి ప్రమాద హెచ్చరిక

శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి పరిసర ప్రాంతంలో మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు మధ్యలో ఉన్న చెట్టును ఓ వాహనం వేగంగా వచ్చి ఢీకొనడంతో స్థానికంగా కలకలం రేగింది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనం అదుపు తప్పడంతో నేరుగా చెట్టును గుద్దుకుందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనతో వాహనం ముందుభాగం పూర్తిగా దెబ్బతిని తీవ్ర నష్టం వాటిల్లినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. వాహనంలో ఉన్నవారికి గాయాలయ్యాయా లేదా అన్న వివరాలు ఇంకా పూర్తిగా తెలియరాలేదు. అయితే ప్రమాద తీవ్రతను బట్టి ప్రయాణికులు తీవ్రంగా గాయపడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే కొందరు గ్రామస్తులు అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి చికిత్స కోసం తరలించేందుకు ప్రయత్నించారు. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, అలాగే డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వినియోగం వంటి అంశాలే కావచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల శంకర్‌పల్లి పరిధిలో వరుస ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాంగ్ రూట్‌లో వెళ్లడం, హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పలువురు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. వేగాన్ని నియంత్రించుకోవాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదని, తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు



## శంకర్‌పల్లిలో కాంగ్రెస్

# అధ్యక్షుడు ఖర్గే దిష్టిబొమ్మ దహనం.. బీజేపీ నిరసన

### ఇంద్రారెడ్డి విగ్రహం
### వద్ద ఉద్రిక్త వాతావరణం.. భారీగా నినాదాలు

శంకర్‌పల్లి, ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ/సురేష్



శంకర్‌పల్లి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సాయంత్రం 06:28 గంటల సమయంలో శంకర్‌పల్లిలోని ఇంద్రారెడ్డి విగ్రహం సమీపంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ కార్యక్రమం బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి నేతృత్వంలో జరగగా, సుమారు 15 మంది కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశాభివృద్ధికి అడ్డంకిగా మారిందని విమర్శించారు. దేశంలో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ నాయకత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజలకు స్పష్టత కల్పించేలా పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా ఇంద్రారెడ్డి విగ్రహం వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే పోలీసులు అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం కార్యక్రమం శాంతియుతంగా ముగిసిందని స్థానికులు తెలిపారు. బీజేపీ కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి అక్కడి నుంచి వెళ్లిపోయారు

# మడిపెల్లి గ్రామంలో అరైవ్ అలైవ్ - మన ఊరు మన బాధ్యత

### 15 సీసీ కెమెరాల ఏర్పాటు.
### 200 మందితో బైక్ ర్యాలీ.
### పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్.

మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)

మహబూబాబాద్ జిల్లా మడిపెల్లి గ్రామంలో బుధవారం అరైవ్ అలైవ్ -- మన ఊరు మన బాధ్యత" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో మడిపెల్లి గ్రామంలో సుమారు 200 మంది గ్రామ ప్రజలతో కలిసి జిల్లా ఎస్పీ హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా రోడ్డు భద్రతపై గ్రామ ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. గ్రామ భద్రతను పెంపొందించడంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక సర్పంచ్ రామలింగం మరియు దాతలను జిల్లా ఎస్పీ అభినందించారు. తదుపరి నిర్వహించిన సభలో జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఐపీఎస్ గ్రామ ప్రజలతో మమేకమై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అది ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ సాధనమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించడంలో హెల్మెట్ వినియోగం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. గ్రామాల్లో గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం సమాజాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి వినియోగం లేదా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందించిన వారికి ?5000 నగదు బహుమతి అందజేస్తామని, సమాచారం అందించిన వారి గోప్యతను పూర్తిగా కాపాడుతామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు శాఖ సూచనలను పాటిస్తూ మడిపెల్లి గ్రామాన్ని సురక్షిత, ఆరోగ్యకర, మత్తుమందుల రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరం అన్నారు. గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్న పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ అభినందించారు.



## విజ్ఞానానికి వారధి

# వినాశనానికి దారి కావద్దు

### సాంకేతికత పై విద్యార్థులకు న్యాయ అవగాహన.
### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ.

మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)




నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు మారుతున్న ప్రపంచీకరణ మరియు సాంకేతిక విప్లవానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మధ్యవర్తిత్వ న్యాయవాది వై. చెన్న మల్లా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చైతన్య టెక్నో స్కూల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి వారు పలు కీలక సూచనలు చేశారు. సాంకేతిక విద్య ఒక వరం, నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక విజ్ఞానాన్ని కలిగి ఉండటం విద్యార్థులకు లభించిన గొప్ప అవకాశం అని అన్నారు. చైతన్య టెక్నో స్కూల్ వంటి సంస్థల్లో చదువుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్న మీరు ఎంతో అదృష్ట వంతులు అని కొనియాడారు . సాంకేతికత ఎంతటి ప్రయోజనకరమో, దాన్ని తప్పుగా ఉపయోగిస్తే అంతటి ప్రమాదకరమని హెచ్చరించారు . సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలు మరియు అనవసరమైన వెబ్‌సైట్‌ల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక చిన్న పొరపాటు మీ బంగారు భవిష్యత్తును మరియు చట్టపరమైన ఇబ్బందుల్లోకి నెట్టే అవకాశం ఉందని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు కంప్యూటర్లను ఉపయోగించేటప్పుడు 'సైబర్ నేరాల ' పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు .ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం లేదా అసభ్యకరమైన సందేశాలు పంపడం చట్టరీత్యా నేరమని విద్యార్థులకు వివరించారు. ఉచిత న్యాయ సహాయం / సలహా కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 ను సంప్రదించవచ్చు అని తెలిపారు . తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించినటువంటి లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో , పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి , భోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్దూరులో ఏ ఐ సి సి అధ్యక్షులు

# మల్లికార్జున్ కార్గే దిష్టిబొమ్మ దగ్ధం



మద్దూరు ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ/జాకబ్,

మద్దూరు మండల కేంద్రంలో మద్దూరు మండల బిజెపి అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే టెర్రరిస్ట్ గా అభివర్ణించినందుకు గాను నిరసన వ్యక్తం చేస్తూ మద్దూరు మండల కేంద్రంలో మల్లికార్జున కర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈకార్యక్రమంలో గాగిల్లపురం ఎనిమిదో వార్డు మెంబర్ బసవరాజ్ స్వామి, మద్దూరు వార్డ్ మెంబర్ అల్ల శ్రీకాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కూరెల్ల కిరణ్, ఉట్ల కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్
### భారతీయ జనతా పార్టీ మీడియా
### రాష్ట్ర అధికార ప్రతినిది



మద్దూరు ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ/జాకబ్,

రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు బుదవారం నుండి సమ్మెకు దిగడం దురదృష్టకరమనీ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ బొంగొని సురేశ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కార్మికులు పలుమార్లు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. భారతీయ జనతా పార్టీ తరపున, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మేము పూర్తి మద్దతు తెలుపుతున్నాము. ప్రధానంగా: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని2021 మరియు 2025 వేతన సవరణలను అమలు చేయాలనీ మహాలక్ష్మి పథకం కింద ఇవ్వాల్సిన నిధులను సమయానికి విడుదల చేయాలనిఉద్యోగ భద్రత మరియు ఖాళీల భర్తీమహిళా కార్మికుల సమస్యల పరిష్కారంరిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇవి అన్నీ పూర్తిగా సమంజసమైన మరియు న్యాయమైన డిమాండ్లు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి, ఆర్టీసీని నిర్లక్ష్యం చేస్తోందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సామాన్య ప్రజలకు కూడా ఇబ్బందులు కలిగించే విషయం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులతో చర్చలు ప్రారంభించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఈ సమస్యపై ప్రజలతో కలిసి మరింత బలమైన ఉద్యమం చేపడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ మద్దతు




**మహబూబాబాద్ ఏప్రిల్ 22( ప్రజా ప్రతిభ)**

ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసంటిఎస్ఆర్టిసి కార్మికులు నేటి నుండి జరుపుతున్న నెరవేదిక సమ్మెకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికులు చేస్తున్న సమ్మె టెంట్ల వద్దకు పోయిన కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ గ్రామ సమస్యలు న్యాయమైనవి వెంటనే పరిష్కరించాలని చేసిన డిమాండ్ నేడు తప్పుగా ఎందుకు కనిపిస్తుందని ఆయన అన్నారు. రకరకాల పేర్లతో కాలయాపన చేస్తూ కార్మికులను మభ్యపరిస్తే నేడు సమ్మెలోకి వెళ్లిందని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెలోకి పోవటానికి రాష్ట్ర ప్రజానీకం ప్రయాణాలు అతలాకుతలం కావటానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్మశీ ఏకైక కారణం అని అన్నారు. సమ్మె నోటీస్ ఇచ్చి 41 రోజులు గడిచిన చర్చలకు పిలవకపోవడం,చర్చలు ఎవరితో జరపాలని రవాణా శాఖ మంత్రి బాధ్యతారాహిత్యం గా మాట్లాడటం సరికాదన్నరు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ప్రైవేటీకరణను ఆపివేయటం బకాయి వేతనాలు చెల్లించడంతోపాటు వేతనాలు పెంచాలని కార్మికులు చేస్తున్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలన లో నిన్నటి వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులు సమ్మె, నేను ఆర్థిక సంయపాక పట్టడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత పాలన కు నిదర్శనం అని అన్నారు. వేషజాలను పోకుండా ఆర్టీసీ కార్మికులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) మాసులైన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి జిల్లా నాయకులు పూనెం ప్రభాకర్ ముంజంపల్లి వీరన్న బిళ్ళ కంటి సూర్యం ఉమ్మగాని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి అవగాహన సమావేశం

### పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధీర్ కుమార్.







**మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీహెచ్సీ వైద్యాధికారి డా. సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం గురించి విశదీకరించారు. క్షయ వ్యాధి (టీబీ)ను ముందస్తుగా గుర్తించడం, వెంటనే చికిత్స ప్రారంభించడం ద్వారా పూర్తిగా నివారణ సాధ్యమని తెలిపారు. ప్రతి వ్యక్తి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.అలాగే ప్రస్తుత కాలంలో వ్యాప్తి చెందుతున్న ఋతుపవన సంబంధిత వ్యాధులు, ముఖ్యంగా కీటకాల ద్వారా వ్యాపించే వ్యాధులు (డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా) నివారణపై అవగాహన కల్పించారు. దోమల పెరుగుదలను అరికట్టడానికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, పరిశుభ్రత పాటించడం, మస్కిటో నెట్స్ వినియోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవడం లో ప్రజల బాగ స్వామ్యం ఎంతో అవసరమని నీటి నిల్వలు ఉండ కుండ చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, ఎంపీహెచ్ఈఓ నరేష్, సూపర్వైజర్ సక్రి, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

### సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజ మౌళి.

### ఏఐటి యుసి. జిల్లా కార్యదర్శి రేసుపల్లి నవీన్ డిమాండ్.

### ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన సిఐటియు ఏఐటీయూసీ సంఘాలు.




**మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**

ఆర్టీసీ కార్మికులు బుధవారం మహబూబాబాద్ బస్సు డిపో దగ్గర చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి సమ్మెట రాజమౌళి రేష్ పల్లి నవీన్ మీడియాతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆర్టీసీ కార్మికులకు కష్టాలు తెచ్చిపెట్టే చట్టాలను తీసుకొస్తున్నటువంటి పరిస్థితి అవుపడుతుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టినవన్నీ వెంటనే అమలు చేయాలి అదేవిధంగా ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం. పిఆర్సి ఏరియాస్ బకాయిలు తక్షణమే చెల్లించాలి .కాంట్రాక్టు విధానం రద్దుచేసి పర్మినెంట్ విధానాన్ని తీసుకురావాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ బస్సుల పథకాలన్నీ కూడా గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ జిసిసి పద్ధతిలో ఉంటాయి. బస్సుల కొనుగోలు నిర్వాణ ఆపరేషన్ అన్ని ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలే చూస్తాయి ఆర్టీసీలకు ఎటువంటి పాత్ర ఉండదు. కేవలం బస్సులు నడిచే రూటు నిర్ణయించడం ఆ బస్సులు టికెట్ల ఆధారంగా ఆదాయం తెప్పించుకోవడం చేసిన ఒప్పందం. ప్రతినెల విద్యుత్ బస్సుల కంపెనీకి డబ్బులు చెల్లించడము మాత్రమే చేయాలి. చేసుకున్న ఒప్పంద ప్రకారము ఆ బస్సును తిప్పిన తిప్పకపోయినా ఆర్టీసీ యజమాని కారణాలతో కౌన్సిల్ చేస్తే కూడా ఆ బస్సు తిరిగినట్లు భావించి ఆ డబ్బులు చెల్లించవలసి ఉంటుంది. అలాగే మౌలిక వసతుల కల్పన బాధ్యత ఆర్టీసీ యాజమాన్యానిది అన్నారు. కేంద్ర ప్రభుత్వం మొత్తం ఇప్పటివరకు విద్యుత్ బస్సు పథకాల అమలు కోసం ఒక లక్ష 11 వేల 650 యొక్క కోట్లు ఖర్చు చేసింది. ఒక్క రూపాయి కూడా ఆర్టీసీకి ఇవ్వలేదు. అని విమర్శించారు కిలోమీటర్కు ఆదాయము 65 రూపాయలు వస్తే ఎలక్ట్రిక్ బస్సు ఒక కిలోమీటర్ కు అయ్యే ఖర్చు 88 రూపాయలు అదనం భారము 83 వేల 475 కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ బస్సు ధర రెండు కోట్ల 10 లక్షలు ఉంటే ఒక కోటి సబ్సిడీ ఇచ్చి కొనుగోలు చేపిస్తుందని అన్నారు. ఈ సబ్సిడీ ఆర్టీసీ ఇచ్చి కొనుగోలు చేస్తే లాభాలు గొప్పగా వస్తాయని గుర్తు చేశారు. విద్యుత్ బస్సు అమలులోకి వస్తే ఇప్పుడు ఆర్టీసీలో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగాలు ఉండవు. ఏదో ఒక పేరు తోటి కొంతమంది సర్దుబాటు అయినా 90% మంది ఆర్టీసీ కార్మికులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనివిడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు శ్రావణ్ కుమార్. ఆంబోతు అశోక్.వంకాయలపాటి చిరంజీవి.బాధావత్ బాలాజీ. రాగం మల్లయ్య. చెడిపాక నాగరాజు. మంద శీను. బోళ్ల భద్రయ్య.కోన సత్యం.మంద రవి. బోశెట్టి రాజు. తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానమే దేశ విముక్తి సిద్ధాంతం

### మండల వెంకన్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు







**మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**

మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవాన్ని మహబూబాబాద్ పట్టణంలోని సామ పూలక్క నగర్ విక్రమ్ నగర్ కాలనీ మాధవన్న నగర్ భట్టు అంజయ్య నగర్ కనకయ్య నగర్ ప్రగతి నగర్ పైలా వాసుదేవరావు నగర్ కాలనీల తో పాటు గుమ్ముడూరు లోని బట్టు అంజయ్య స్మారక భల భవనంపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జెండా ఆవిష్కరించినారు .ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడారు. భూమి, భక్తి, ఈదేశ విముక్తి కోసం 1969 లో రివిజనిస్టు నయా రివిజనిస్టులతో తగదింపులు చేసుకొని సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిందన్నారు. ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించామన్నారు. లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు, గిరిజనులకు పంచిపెట్టామన్నారు.అనేక గ్రామాలు నిర్మించామన్నారు.ప్రజలకు నిత్యం ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్మించామన్నారు.ప్రస్తుతం భారతదేశంలో మతోన్మాద ఫాసిస్టు భావజాలంతో బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పని చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు.మాట్లాడే వాళ్ళపై నిర్బంధం ప్రయోగించి అణచివేస్తున్నారన్నారు. దళితులు, ఆదివాసీలు,గిరిజనులు, మైనారిటీల పైన రోజురోజుకు దాడులు కొనసాగిస్తున్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు, ధనిక వర్గాలకు, ప్రైవేటు శక్తులకు దోచిపెట్టే నిర్ణయాలు చేస్తున్నారన్నారు.దేశాన్ని తాకట్టు పెట్టి దేశ సంపదను లూటీ చేస్తున్నారన్నారు.మరోపక్క సామ్రాజ్యవాదం బుసలు కొడుతూ ప్రపంచ యుద్ధాలను ప్రేరేపిస్తున్నారన్నారు.మరోపక్క రాష్ట్రంలో దొంగలు పడి ప్రజల సంపదను యావత్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలు, హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేని స్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికార యంత్రాంగం ఉందన్నారు. ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమే పనిగా పెట్టుకుని దోపిడీని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో దళారీ ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దళారీ ప్రభుత్వాలను కూల్చివేయడానికి విప్లవకారులంతా ఐక్యం కావాలన్నారు.దేశంలో వర్గాలు లేని సమ సమాజాన్ని స్థాపించాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని అన్నారు. దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛా, సమానత్వంతో జీవించాలంటే మార్క్సిజం-లేనినిజం- మావో ఆలోచనా విధానంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.బూర్జువాలకు, భూస్వాములకు, పెత్తందారులకు, పెట్టుబడుదారులకు, సామ్రాజ్యవాదులకు ఊడిగం చేసే దళారీ నిరంకుశ ప్రభుత్వాలను కూకటి వేళ్ళతో కూల్చివేయాలన్నారు.నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ హలవత్ లింగన్న గుజ్జు దేవేందర్ బట్టు చైతన్య పర్వత కోటేష్ ఎండి జబ్బార్ కుక్కమూడి యాకయ్య గుండెల కృష్ణ గుజ్జు కృష్ణవేణి సామ రజిత మంద మామిడి వెంకన్న నూకల మురళి పొన్నం రమ అల్లి ఏకాంబరం మునీత కల్పన జంపాల ఉపేందర్ ధర్మారపు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవం

### లెనిన్ జయంతి సందర్భంగా విప్లవ స్ఫూర్తితో మహబూబాబాద్ లో సభ.

**మహబూబాబాద్ ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ 156వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి. సనప పొమ్మన్న జెండాను ఆవిష్కరించగా,ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్నా విప్లవోద్యమ చరిత్రను వివరించారు.ఆయన మాట్లాడుతూ 1870లో లెనిన్ జన్మదినం రోజున సిపిఐ (ఎం-ఎల్) పార్టీ స్థాపన భారత రాజకీయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు.తెలంగాణా సాయుధ పోరాటం అనంతరం నక్సల్బరీ ఉద్యమం ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించిందని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన పోరాటాలు సామాన్య ప్రజల జీవితాల్లో మార్పులకు దారితీశాయని వివరించారు. పగిడేరు ఘటనతో ప్రారంభమైన సాయుధ పోరాటం గోదావరి లోయలో ప్రతిఘటనా పోరాటాలుగా విస్తరించిందని, ఈ పోరాటాల ఫలితంగానే ఆదివాసీలు లక్షల ఎకరాల భూములను సాగు చేసుకునే హక్కును పొందారని తెలిపారు. అటవీ హక్కుల చట్టం, పేసా చట్టం వంటి నిర్ణయాలు ప్రజా ఉద్యమాల ఒత్తిడితోనే సాధ్యమయ్యాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతులు అభివృద్ధి చెందడంలో కూడా ఈ పోరాటాల పాత్ర ఉందని గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో విప్లవోద్యమం కొంత వెనుకంజ వేసినప్పటికీ, రివిజనిజం, మితవాద ధోరణులు పెరగడం ప్రధాన సవాలుగా మారిందని ఆయన పేర్కొన్నారు. విప్లవ పంథాను వదిలి పార్లమెంటరీ విధానాలకు మళ్ళే ధోరణిని తీవ్రంగా విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ద్వారానే సమాజంలో సమానత్వం సాధ్యమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించిన ఆయన, ఆదివాసీ ప్రాంతాల్లో సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడం వల్ల స్థానిక ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడం, కార్యకర్తలను నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభలో పాల్గొన్న నాయకులు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, విప్లవ పంథాను మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ముగింపులో "ప్రతిఘటనా పోరాటాలు వర్ధిల్లాలి", "వ్యవసాయక విప్లవం వర్ధిల్లాలి" దున్నేవాడికే భూమి కావాలని వంటి నినాదాలతో సభ ఉత్సాహంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి శారు కవిత, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చందా అరుణ, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకులు భాగ్యలక్ష్మి, ఏఐకేఎంఎస్ నర్సిరెడ్డి, సట్ల యాకయ్య, వీరన్న, పి వై ఎల్ నాయకులు గుగులోతు గణేష్, భావన ఋషి, పిఓడబ్ల్యూ నాయకురాలు అనురాధ, రేఖ, శ్రీనివాస్, కసేనబోయి కొమరయ్య, బానోతు బాలు, గుడేల్ లక్ష్మి, గూడెల్ అప్పలమ్మ, మద్దునూరి కోమల, జన్ను శ్రావణి, డొనక సోమక్క, డొనక ఎల్లమ్మ, ముక్కలపల్లి వెంకన్న, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ రక్షణ కోసం ఈ సీసీ కెమెరాలు

## సీసీ కెమెరాలు ప్రారంభించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్

చేర్యాల ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ



గ్రామ రక్షణ కోసం ప్రతిరోజు ప్రతిక్షణం క్షుణ్ణంగా ఎలాంటి సంఘటన జరిగినా క్షణాల్లో పట్టుకోవడానికి పోలీసులకు ఈ సీసీ కెమెరాలు ఎంతో అవసరంగా ఉంటాయని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పేరు మాల్ అన్నారు బుధవారం మన పోలీస్ మన ఊరు కార్యక్రమంలో భాగంగా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామాన్ని సందర్శించారుగ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 16 సిసి టీవీ కెమెరాలను పాఠశాలలో నాలుగు సీసీటీవీ కెమెరాలను సిపి ప్రారంభించారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ను గ్రామ సర్పంచ్ కొమ్ము రవి ఉపసర్పంచ్ కదారి పల్లవి వార్డు సభ్యులు గ్రామ మహిళలు కోలాటాలతో కళాకారులు డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం స్థానిక శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మాదక ద్రవ్యాల వ్యతిరేకత థీమ్ తో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలను అదేవిధంగా గ్రామస్తులకు హెల్మెట్లను పంపిణీ చేశారు పోలీస్ బృందం గ్రామ యువత మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారుఒగ్గు కళాకారుల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై కథా రూపంలో అవగాహన కల్పించగా పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై పాటల ద్వారా వివరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయిఈ సందర్భంగా సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూఏప్రిల్ 1న ప్రారంభమైన 'మన పోలీస్ – మన ఊరు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. పోయిన వారం పుల్లూరు గ్రామాన్ని, నేడు అకునూరును సందర్శించడం సంతోషంగా ఉంది. పోలీసులు అంటే బయట వ్యక్తులు కాదు, మన పోలీస్ అనే భావన ప్రజల్లో కలగాలి అన్నారు గ్రామంలో ఏ చిన్న సమస్య తలెత్తినా నిస్సంకోచంగా పోలీసులను సంప్రదించాలి. పిల్లలు తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకపోవడం, డ్రగ్స్, మద్యం అలవాట్లు వంటి సమస్యలపై మాకు వినతులు వస్తున్నాయి. వీటన్నింటికీ గ్రామస్తులతో కలిసి పరిష్కారం కనుగొంటాం. మూస పద్ధతిలో కాకుండా ఒగ్గు కథలు, పాటలు మరియు వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు, మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని నమ్ముతున్నాం. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించాలని చూస్తున్నామని అన్నారు గ్రామ పెద్దలు యువత దారి తప్పకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని విజ్ఞప్తి చేశారు. తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ , అదనపు డీసీపీ ఎ ఆర్ సుభాష్ చంద్రబోస్, స్థానిక ఏసిపి సదానందం, స్థానిక సి ఐ రమేష్ , చేర్యాల ఎస్ ఐ అపూర్వరెడ్డి , పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వేసవి సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా.. అయితే జర భద్రం..!

## చోరీలు,పిల్లలు వేసవిలో ప్రమాదకరమైన ప్రాంతాలలో ఈత పిల్లల తల్లిదండ్రులకు సూచనలు...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా ప్రతిభ ):-

వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలకు లేదా విహారయాత్రలకు వెళ్తున్న సందర్భంలో, అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఒక ప్రకటనలో ప్రజలను అప్రమత్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించడంతో చాలామంది కుటుంబాలతో కలిసి బయటకు వెళ్తుండగా, ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఇంటికి తాళం వేసి వెళ్లే వారు నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటి చుట్టుపక్కల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని మొబైల్ ఫోన్లకు అనుసంధానం చేసుకోవడం ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉంచవచ్చని తెలిపారు. నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం, ఇంటి వద్ద అప్పుడప్పుడు చూడమని అభ్యర్థించడం మంచిదని పేర్కొన్నారు.రాత్రి సమయంలో ఇంటి బయట లైట్లు వెలిగేలా ఆటోమేటిక్ టైమర్లు అమర్చుకోవడం, పోస్టులు లేదా పార్శిల్స్ పేరుకుపోకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడం ద్వారా ఇంట్లో ఎవరూ లేరనే అనుమానం రాకుండా చూడవచ్చని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినపుడు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు. పిల్లలు సరదా కోసం చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లి ఈత కొట్టే ప్రమాదకర అలవాటు ఉన్నందున, తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తెలియని లోతైన నీటిలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలను ఒంటరిగా నీటి వనరుల వద్దకు పంపకూడదని, ఎల్లప్పుడూ పెద్దల పర్యవేక్షణలోనే ఉండేలా చూడాలని సూచించారు.ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందని, అయినప్పటికీ ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి పై సూచనలు పాటిస్తే చోరీలు, ప్రమాదాలను నివారించవచ్చని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ పేర్కొన్నారు.



# జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజా ప్రతిభ):-







వార్షిక మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్రేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలిస్తూ, వివిధ రకాల తుపాకులతో స్వయంగా ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు.పోలీసు సిబ్బందికి ఆయుధ వినియోగంలో ఖచ్చితత్వం, వేగం, సమన్వయం ఎంత ముఖ్యమో వివరించిన ఎస్పీ , ఫైరింగ్ సమయంలో అనుసరించాల్సిన భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో, ఒత్తిడిలో కూడా సమర్థవంతంగా స్పందించేందుకు ఇటువంటి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు అధికారులు సిబ్బంది తమ వృత్తిపరమైన నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆయుధాల వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ప్రతి పోలీసు సిబ్బందికి అవసరమని పేర్కొన్నారు. ప్రజల భద్రతే పోలీసుల ముఖ్య లక్ష్యం కావడంతో, ఎప్పటికప్పుడు తమ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.వార్షిక మొబిలైజేషన్ శిక్షణల ద్వారా సిబ్బంది శారీరక ధారుడ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ, సమయపాలన వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ఎస్పీ తెలిపారు. పోలీసు విభాగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ డిఎస్పీ వీరేష్, ఆర్ఐ నాగరాజు, శ్రీశైలం, ఆర్ఎస్ఐలు, వివిధ యూనిట్లకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐలు

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్: జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, గారిని గ్రేహౌండ్స్ నుండి మెదక్ జిల్లాకు కేటాయించబడిన ఇద్దరు ఎస్ఐలు శ్రవణ్ కుమార్, నరేష్ మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో నిబద్ధతతో పాటు ప్రజల పట్ల సానుభూతితో పనిచేయాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే కాకుండా, చట్టపరమైన చర్యల్లో పారదర్శకత పాటించాలని ఎస్ఐలకు దిశానిర్దేశం చేశారు.



## బైరాన్ పల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



మద్దూరు ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో బుదవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాల పరిచయం అక్షరభ్యాసం ఆట పాటలతో పాటు ఈ సీసీ డేను నిర్వహించినట్లు అంగన్వాడి టిచర్ స్వరూప ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ బర్మా రాజమల్లయ్య,తల్లులు, గర్భిణీలు బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు

## నర్సాయపల్లి గ్రామ దేవతల పండుగలకు ఏర్పాట్లు పూర్తి

### సర్పంచ్ శనిగరం సత్యనారాయణ




మద్దూరు ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని నర్సాయిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ శనిగరం సత్యనారాయణ అధ్యక్షతన బుదవారం గ్రామపంచాయతీ సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇటీవల అంగరంగ వైభవంగా నిర్వహించే గ్రామదేవతల పండగల ఏర్పాట్ల గురించి చర్చించారు.అలాగే గ్రామంలో తాగునీరు,విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని పాలకవర్గం తీర్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ దేవతల పండుగలకు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవతల కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డు సభ్యులు పోతుగంటి విజయ,గట్టు సంతోష్,రాగుల బాల నర్సయ్య,దొప్ప కిషన్, చింతల కావేరి,ముస్త్యాల గీత పాల్గొన్నారు.ద

## ఘనంగా ముగిసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

### రంగనాయక స్వామిని దర్శించుకుంటే శ్రీరంగం క్షేత్రం వెళ్ళినట్లే - పురోహితులు





గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని పురాతన శ్రీ రంగనాయక స్వామి ఆలయ బ్రహ్మోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు, బుధవారం స్వామివారి పుష్ప రథోత్సవం నిర్వహించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పురోహితులు, మరియు ఆలయ కమిటీ చైర్మన్ గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజన్నగారి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మర్కుక్ మండల కేంద్రంలో కొలువైన శ్రీ రంగనాయక స్వామి మహిమాన్వితమైన స్వామి అని, శ్రీరంగం క్షేత్రంలో ఉన్న విధంగా స్వామి వారు ఇక్కడ కొలువైనారని, ఎంతో విశేషమైన ఈ ప్రాంతం భక్తుల పాలిట కొంగుబంగారంగా శ్రీ రంగనాయక స్వామి ఆలయం విరాజిల్లుతుందని ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయని సహకరించిన ప్రతి ఒక్కరికి స్వామివారి కృపాకటాక్షాలు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలక వర్గం సభ్యులు,ఆలయ కమిటీ కోశాధికారి సాయిరెడ్డి శేఖర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు రమేష్ గుప్తా,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎర్రవల్లిలో భద్రాచల తలంబ్రాల పంపిణి

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

గజ్వేల్ నియోజకవర్గం, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):



భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాల పంపిణి కార్యక్రమం నేడు మార్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఉదయం ఉంటుందని భక్తులందరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సీతారాముల తలంబ్రాలు అందుకోవాలని పిలుపునిచ్చిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచల రామయ్య కల్యానానికి గోటి తలంబ్రాలు పెద్ద ఎత్తున అందించిన ఘనత ఎర్రవల్లి గ్రామానిది వారందరికీ తలంబ్రాలు అందిస్తామన్నారు.

# అకాల వర్షాల పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



చేర్యాల ఏప్రిల్ 22 ప్రజా ప్రతిభ

అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు బుధవారం చేర్యాల మండలంలోని తాడూరు చిట్యాల గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు రాత్రి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని వరి ధాన్యంపై టార్పాలిన్ కవర్లు కప్పుకొని ఉంచుకోవాలని అన్నారు మన జిల్లాలలో 419 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తెలిపారు

# నూతన బోరు మోటార్లను ఆన్ చేసిన..

## - నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి....



మెదక్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

కొల్చారం మండల కేంద్రంలో ఒకటో వార్డు, ఐదవ వార్డులలో నీటి సమస్య నివారణ కోసం నూతనంగా రెండు బోరుబావులం తవ్వించి వాటిలో సింగల్ ఫేస్ మోటర్లు పెట్టిన సందర్భంగా బుధవారం నాడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ దేవనగారి శేఖర్ గారి ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి మోటార్లను స్విచ్ ఆన్ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, అంసానిపల్లి మాజీ సర్పంచ్ మన్నె శ్రీనివాస్, జలాల్పూర్ సర్పంచ్ దేవ్ సింగ్, ఉప సర్పంచ్ వెంకట నర్సింలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు ఏల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, వసంతం, ఉపసర్పంచ్ సుధాకర్, అప్పాజీపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్ పాషా, కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు ఆశన్న గారి శ్రీశైలం, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొల్చారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సర్పంచ్ దయాకర్ గౌడ్....

మెదక్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పులబోయిన నర్సమ్మ, స్వామి సర్పంచును , పాలకవర్గం, గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు నాని, మాజీ సర్పంచ్ గడ్డమీది నర్సింలు , సెక్రటరీ అరుంధతి, హౌసింగ్ ఏఈ సుష్మా, టీ ఏ సుదర్శన్, వార్డు మెంబర్లు నాయికోటి మహిపాల్, చాకలి అశోక్,చిట్యాల రవి, జలగం సంతోష్, బుట్ట శ్రీనివాస్, సగినాల రాకేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ చేయాలి

## నిజాన్ని వెలికి తీయాలి అబద్ధాన్ని స్వాగతించవద్దు

## ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించాలి

## నిజమైన, అర్హత గల జర్నలిస్టులకు కార్డులు అందాలి

## డెస్క్ జర్నలిస్టుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా

## మెదక్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సమావేశంలో జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్పర్సన్ ,కలెక్టర్ ప్రతిమా సింగ్.







మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

నిజమైన ,అర్హత గల జర్నలిస్టుల కే అక్రిడేషన్ కార్డు అందాలని జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని మీ సమావేశ మందిరంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, డిపిఆర్ఓ, అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా నూతనంగా నియామకమైన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. దరఖాస్తులు ఎన్ని వచ్చాయో అని డిపిఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు విధానం, అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో పనిచేస్తున్న మీడియా ప్రతినిధులకు అక్రిడియేషన్ కార్డుల జారీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ జరగాలన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీడియా ఒక ప్రధాన వేదికగా ఉంటుందనీ పేర్కొన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధుల గుర్తింపు ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేకుండా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందినీ ,అక్రిడిటేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలించి, అర్హత ప్రమాణాలు పూర్తిచేసిన అభ్యర్థులకు మాత్రమే కార్డులు జారీ చేయాలన్నారుప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పరిశీలించడంతో పాటు, అవసరమైన పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలనీ కమిటీ సభ్యులకు సూచించారు.ఎటువంటి అనర్హులుకు కార్డులు జారీ కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అభ్యంతరాల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి, వచ్చిన ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మీడియా ప్రతినిధులు సమర్పించే దరఖాస్తుల్లో వృత్తి సంబంధిత ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాలనీ తేల్చి చెప్పారు.నకిలీ ధృవపత్రాలు సమర్పించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు.అక్రిడిటేషన్ కార్డులు పొందిన మీడియా ప్రతినిధులు తమ వృత్తి నైతిక విలువలను పాటిస్తూ, సమాజానికి బాధ్యతాయుతంగా సేవలందించాలన్నారు.ప్రజలకు నిజమైన సమాచారం అందించడం, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రచారం చేయడం, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడం వంటి అంశాల్లో మీడియా తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలనీజిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలన్నారు. ప్రతి దశలో పారదర్శకతను పాటిస్తూ, ఎటువంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ భూపాల్, కమిటీ సభ్యులు అశోక్, గోపాల్ గౌడ్, దేవరాజ్, శ్రీధర్, ఫరూక్ హుస్సేన్, శంకర్ దయాల్ చారి, సురేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస చారి, ఏపీఆర్ఓ బాబురావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ సమ్మెతో జిలాలో సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



ఆర్టీసీ సమ్మె దృశ్య ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తాం అన్నారు.ప్రైవేట్ వాహనదారులు ఎక్కువ ఛార్జ్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ నంబర్ 9391942254 ఏర్పాటు చేశాం అని ,ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె వల్ల జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు...సమ్మె తో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లాలోని మెదక్, నర్సాపూర్ బస్ డిపోల నుంచి బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. మెదక్ నుంచి 100, నర్సాపూర్ నుంచి 34 బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.రెండు బస్ డిపోల పరిధిలో కొత్తగ కండక్టర్ లను నియమిస్తున్నం అని,అని అదే విధంగా గతంలో ఆర్టీసీ డ్రైవర్ ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిని పరిశీలించి తీసుకుని వారి సేవలు వినియోగించుకుంటున్నం అన్నారు. పోలీస్ , రెవెన్యూ, రవాణా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ప్రైవేట్ స్కూల్స్, కంపెనీ ల వారిని సహకరించాలని కోరడం జరిగిందని వారి సహకారంతో ప్రజల అవసరాల మేరకు వారికి బస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎమర్జెన్సీ అవసరాల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అవసరం ఉన్నవారు 9391942254 నంబర్ లో సంప్రదించాలని కోరారు.ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఎవరైనా ప్రైవేట్ వాహనదారులు అధిక ఛార్జీ లు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# పైకి మేడిపండు.. తింటే కడుపు పుండు!

## అనేక హోటళ్లలో అత్యంత అపరిశుభ్రంగా వంట గదులు


## పెరుగు, పన్నీర్, ఐస్క్రీమ్, చాక్లెట్, చికెన్, మటన్.. ఇలా అన్నింటినీ కల్తీ చేస్తున్న ముఠాలు

## ప్రమాదకర రసాయనాలతో ఆహార పదార్థాల తయారీ

## వరుస దాడులతో వెలుగులోకి చీకటి కోణాలు

## పైకి మేడిపండు.. తింటే కడుపు పుండు!

## ఓ సమోసా తయారీ కేంద్రంలో అపరిశుభ్ర పరిస్థితులు




మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు.. ఇంట్లో గచ్చు శుభ్రం చేసేందుకు వాడే ఎసిటిక్ యాసిడ్.. ఆకట్టుకునే రంగు కోసం పెయింట్స్లో వాడే టైటానియం ఆక్సైడ్.. చిక్కదనం వచ్చేందుకు సుద్దపొడి.. నిజమైన వాసన వచ్చేందుకు మార్కెట్లో వృథాగా పడేసే అల్లం, వెల్లుల్లి పొట్టు.. ఇదీ మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్న నకిలీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీలో జరుగుతున్న తంతు..అంతులేని కల్తీ కథకు ఇదో ఉదాహరణ మాత్రమే. పిల్లలు తాగే పాలు మొదలు సాయంత్రం సరదాగా తినే సమోసాలు, బిస్కెట్లు, పన్నీర్, ఐస్క్రీం..చాక్లెట్..ఇలా ఒకటేమిటి 'కాదేదీ కల్తీకి అనర్హం' అన్నట్లుగా తయారైంది వ్యవహారం. ఇదేదో ఒకట్రెండు హోటళ్లకు పరిమితం అయిందనుకుంటే పొరపాటే. పేరున్న వాటిలోనూ కల్తీ నిత్యకృత్యమైంది. గతంలో పట్టించుకునే వారు లేకపోవడం..అమావాస్యకో..పున్నమికో అన్నట్లు ఆహార కల్తీ విభాగం అధికారులు సోదాలతో హడావుడి చేసి ఊరుకుండిపోతుండటంతో వ్యవహారం గుట్టుగా సాగిపోతూ వచ్చింది. ఆహార కల్తీని అరికట్టే ఉద్దేశంతో సిటీ పోలీస్ కమిషనర్ పోలీసులు ప్రత్యేకంగా 'హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలెన్స్ (టీం–హెచ్ఫాస్ట్)' పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేయడం..సోదాలు ముమ్మరం చేయడంతో దారుణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రెండు నెలల వ్యవధిలోనే టన్నుల కొద్దీ కల్తీ ఆహారం బయటపడిందంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

### కాసుల కక్కుర్తి.. నాణ్యత గాలికి..

ఉరుకుల పరుగుల జీవనంలో నగర వాసుల్లో ఎక్కువమంది బయటి ఆహారంపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఆహ్లాదం కోసమో..అవసరమయ్యో ఏదో ఒక సమయంలో బయటే తింటున్నారు. పుట్టిన రోజు, పెళ్లిరోజు..లేదా పర్వదినాల్లో హోటళ్లలో టేబుల్ బుక్ చేసుకుని కుటుంబమంతా తినడం ఓ ట్రెండ్గా మారింది. మరీ ముఖ్యంగా సాయంత్రం సరదాగా పిల్లలను బయటకు తీసుకెళ్లి తినిపించడం చాలామందికి అలవాటుగా మారింది. అందుకే చెట్టు కింద ఇడ్లీ దుకాణం నుంచి ఖరీదైన రెస్టారెంట్ల వరకూ ఎక్కడ చూసినా అడుగుపెట్టడానికి చోటులేనంత రద్దీగా కన్పిస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో ఆహార పరిశ్రమ రూ.వందల కోట్లకు చేరుకుంది. ఇదే సమయంలో కొందరు హోటళ్ల నిర్వాహకులు అత్యాశతో నాణ్యతను గాలికొదిలేస్తున్నారు. 'పైన రంగులు చల్లితే చాలు..ఎలా ఉన్నా తినేస్తారులే' అన్న ధీమాతో కల్తీ వస్తువులు వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పరోక్షంగా ఆసుపత్రులకు రోగులను పంపించే వనరులుగా మారుతున్నారు. 'పరిస్థితి ఎంత ఘోరంగా తయారయిందంటే కల్తీ ఆహార పదార్థాల తయారీదారులు ప్రమాదకర రసాయనాలు వాడుతున్నారు. ఇవి కడుపులోకి వెళ్లి తీవ్రమైన అనారోగ్యం తెచ్చిపెడుతున్నాయి' అని తనిఖీ అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

### పైకి మేడిపండు.. తింటే కడుపు పుండు!

మెదక్ ఉమ్మడిజిల్లాలో సోదాలు చేసినప్పుడు బయటపడిన కుళ్లిన మేక తలలు, కాళ్లుకుటీర పరిశ్రమగా..నగరం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆహార పదార్థాలు సరఫరాచేసే కొందరు కల్తీ వ్యవహారాన్ని కుటీర పరిశ్రమలా, వ్యవస్థీకృతంగా మార్చేశారు. ఉదాహరణకు ఇటీవల హెచ్–ఫాస్ట్ అధికారులు హైదరాబాద్ గోషామహల్ ప్రాంతంలో రెండుసార్లు పెద్దమొత్తంలో మేక తల, కాళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కశ్మీర్ నుంచి సరఫరా అవుతున్నట్లు, దాదాపు నాలుగు నెలలుగా నిల్వ ఉంచినట్లు..పెళ్లిళ్లు, ఇతర వేడుకలకు కేటరింగ్ చేసేవారికి వీటిని అమ్ముతున్నట్లు దర్యాప్తులో తేలింది. వీటిని స్వాధీనం చేసుకున్న తర్వాత వచ్చిన దుర్వాసన భరించలేక అధికారులు ముక్కులు మూసుకున్నారంటే అవి ఏ స్థితిలో ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. ఇదే కాదు ఇటీవల నిర్వహించిన సోదాలలో అనేక ప్రఖ్యాత హోటళ్లలో నెలల తరబడి నిల్వ ఉంచిన చికెన్, మటన్ ఇతర మాంసాహార ఉత్పత్తులు ఉండటాన్ని గుర్తించి హెచ్–ఫాస్ట్ సిబ్బంది నివ్వెరపోయారు.

### అత్యంత అపరిశుభ్రతతో..

ఇటీవలి కాలంలో అనేక హోటళ్లలో సోదాలు జరిపినప్పుడు అక్కడున్న అపరిశుభ్ర వాతావరణం చూసి పోలీసులు హతాశులయ్యారు. కడగని గిన్నెల్లో వంటలు చేస్తుండటం, వంటగదుల్లో ఈగలు, బొద్దింకలు, బల్లులు తిరుగుతుండటం, వంటచేసే సిబ్బంది కనీస వ్యక్తిగత శుభ్రత పాటించకుండా ఆహార పదార్థాల్లో చేతులు పెడుతుండటం వంటివి ఇందుకు కారణమని సోదాల్లో పాల్గొన్న హెచ్–ఫాస్ట్ సిబ్బంది పేర్కొన్నారు. 'పనీర్ కేంద్రంపై దాడి చేసినప్పుడు అక్కడున్న అపరిశుభ్ర వాతావరణం మమ్మల్ని నివ్వెరపరిచింది. మరుగుదొడ్లను మించిన దారుణమైన గదుల్లో, నేలపైనే పాలిథిన్ కవర్లలో పనీర్ నిల్వ చేయడాన్ని గమనించాం' అని ఓ అధికారి పేర్కొన్నారు.

### పచ్చళ్ల తయారీ కోసం సిద్ధం చేసిన రసాయనాలు

రంగులు చూసి మోసపోతే ఆసుపత్రిపాలే

కల్తీ ఆహార పదార్థాలను ఎక్కువగా హోటళ్లు, కేటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తున్నట్లు హెచ్–ఫాస్ట్ దర్యాప్తులో వెల్లడైంది. ఈ నేపథ్యంలో హోటళ్లలో ఎంత ఎక్కువగా తింటే అంత త్వరగా అనారోగ్యం పాలవుతారనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. 'దైనందిన జీవితంలో భాగమైన టీపొడి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, పసుపు, కారం వంటి వాటినీ నకిలీ పేర్లతో దుకాణాల్లో అమ్ముతున్నారు. వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కల్తీ ఆహార పదార్థాలు తినడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ముప్పు ఉంటుంది. ముఖ్యంగా రసాయనాలతో తయారైన పనీర్ వంటివి కాలేయం, కిడ్నీలపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. జీర్ణకోశ వ్యాధులతోపాటు కేన్సర్ ముప్పు పెరగడానికి కూడా ఇవి కారణమవుతాయని' నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### యూరియా, డిటర్జెంట్, పామాయిల్తో పనీర్

సికింద్రాబాద్లోని ఓ పనీర్ తయారీ కేంద్రంలో జరిపిన సోదాల్లో 5,600 కిలోల కల్తీ పనీర్ దొరికింది. నగరంలోని దాదాపు సగానికిపైగా చిన్నాచితకా హోటళ్లకు ఇక్కణ్నుంచే రోజూ సుమారు 5 వేల కిలోల పనీరు సరఫరా అవుతున్నట్లు అధికారులు గుర్తించారు. చుక్కపాలు లేకుండా కేవలం యూరియా, దుస్తులు ఉతికే డిటర్జంట్, పామాయిల్ వంటి వాటితో తయారుచేసిన పాలు వంటివి వాడి కృత్రిమ పనీర్ తయారు చేస్తున్నట్లు తదుపరి పరీక్షల్లో తేలింది. ఇలా తయారైన పాలతోనే పెరుగు, ఇతర పాల ఉత్పత్తులూ తయారు చేస్తున్నట్లు వెల్లడైంది.

### మాదకద్రవ్యాల కంటే ప్రమాదకరం: సజ్జనర్

కల్తీ ఆహార పదార్థాల తయారీ వ్యవహారం మత్తుమందుల కంటే ప్రమాదకరంగా తయారైంది. మత్తుమందులు ఎవరో కొద్దిమందే తీసుకుని బాధితులవుతున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో బయట తినాల్సి వస్తుంది. ఇలా తిన్నవారు అనారోగ్యం పాలవుతున్నారు. దీనిపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అందుకే ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే వారిని ఇకపై ఉపేక్షించం. పదేపదే ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తాం. కల్తీ ఆహారం తయారుచేసేవారు ఇకపై మానుకోవడం మంచిది. లేదంటే జైల్లో ఉండాల్సి వస్తుంది.

# స్నేహితుడిపై దాడి చేసి హత్య.. ఇద్దరికీ జీవిత ఖైదు

## 30000రూపాయల జరిమానా.

## శిక్ష పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినంధించిన జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు..

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా రామాయంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన స్నేహితుడి హత్య కేసులో ఇద్దరు నిందితులకు జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు చెరో రూ.15,000 చొప్పున జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. పూర్తి వివరాలు వెల్లడిస్తూ డి. ధర్మారం గ్రామానికి చెందిన నరేందర్ తన స్నేహితులైన పిట్ల పరుశురాములు, చెవిటోల్ల చంద్రంతో కలిసి తరచూ మద్యం సేవించేవాడు. ఈ క్రమంలో వారిమధ్య తలెత్తిన విభేదాలు తీవ్రమై, క్షణిక ఆవేశంలో నిందితులు నరేందర్ పై దాడి చేసి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని చెక్ డ్యాంలో పడేసి ఘటనను దాచిపెట్టేందుకు ప్రయత్నించారు.ఈ ఘటన 2022 మే 4న వెలుగులోకి రావడంతో రామాయంపేట్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ రాజేష్ కేసు



నమోదు చేశారు. దర్యాప్తు అధికారి చంద్రశేఖర్ రెడ్డి సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి, సాక్షులను విచారించి నిందితులను అరెస్ట్ చేశారు. తదనంతరం పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత ఐఓ వెంకట రాజా గౌడ్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ వాదనలు వినిపించారు. సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితులు నేరం చేసినట్లు నిర్ధారించి ఇద్దరికీ జీవిత ఖైదుతో పాటు చెరో రూ.15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ భూపాల్ సహకరించారు. నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# కాళేశ్వరం కేసులో న్యాయం గెలిచింది..

## పీసీ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు తీర్పుకు హర్షం.

## మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి..

మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పును మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్లేనని పేర్కొన్నారు. కమిషన్ విచారణలో ప్రాథమిక న్యాయ నిబంధనలు పాటించలేదని కోర్టు స్పష్టం చేయడం ద్వారా ఆ నివేదికకు చట్టపరమైన బలం లేదని తేలిందన్నారు. ముఖ్యంగా సెక్షన్ 8 కింద సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించడం అత్యంత కీలక పరిణామమని తెలిపారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు, మాజీ మంత్రి హరీష్ రావు గారిపై రాజకీయ ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కమిషన్‌లను అడ్డంపెట్టుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు. అయితే న్యాయస్థానాలపై నమ్మకంతో పోరాడగా చివరకు నిజం గెలిచిందని అన్నారు.తెలంగాణ జీవధారగా భావించే కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మరియు మాజీ మంత్రి హరీష్ రావు గారి ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కక్షపూరితంగా



వ్యవహరించాయని ఆరోపించారు. ప్రాజెక్టు మరమ్మతులను సకాలంలో చేపట్టకుండా దాదాపు రెండున్నరేళ్లు ఆలస్యం చేశారని, గత్యంతరం లేక ఇప్పుడు పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు.కాళేశ్వరం అంశంలో కేసీఆర్ గారిపై చేసిన ఆరోపణలు నిరాధారమని ఈ తీర్పుతో స్పష్టమైందని, కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలకు ఈ తీర్పుతో కనువిప్పు కలగాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందనే విశ్వాసానికి ఈ హైకోర్టు తీర్పు నిదర్శనమని తెలిపారు.

# బెల్ట్ షాపులకు సిండికేట్ మాఫియా అండ..!

## - షాప్ పెట్టాలంటే 'కట్టాల్సిందే కమీషన్'

## - ఎక్సైజ్ శాఖ మౌనం - ప్రజల్లో ఆగ్రహం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బెల్ట్ షాపుల విస్తరణ వెనుక సిండికేట్ మాఫియా హస్తం ఉన్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బెల్ట్ షాప్ ఏర్పాటు చేయాలంటే ముందుగా సిండికేట్‌కు డబ్బులు చెల్లించాల్సిందేనని నిబంధనలా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. షాప్ ఏర్పాటుకు సహకారం అందిస్తూ, తర్వాత అధిక ధరలకు మద్యం సరఫరా చేసి భారీగా దోపిడి జరుగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక డివిజన్లలో బెల్ట్ షాపులు విస్తరిస్తున్నాయి. కిరాణా దుకాణాల ముసుగులో మద్యం అమ్మకాలు సాగిస్తూ కొందరు వ్యాపారులు అక్రమంగా లాభాలు గడిస్తున్నారు. ఈ పరిస్థితుల వల్ల ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామాలు, తండాలలో పరిస్థితి మరింత దారుణంగా మారింది. పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు పెరుగుతూ, మారుమూల ప్రాంతాలు మద్యం మత్తులో మునిగిపోతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు నడిపిస్తూ అధిక ధరలకు మద్యం విక్రయాలు జరిపి ప్రజలను దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మద్యం అలవాటు వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతూ, అప్పుల పాలై కుటుంబాలు వీధి పాలవుతున్నాయి.అధికారులు నిర్లక్ష్యం...ఈ అక్రమ వ్యాపారం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తోందనే కారణంతోనే బెల్ట్ షాపులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు



వినిపిస్తున్నాయి. మహిళలు పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినా స్పందన లేకపోవడం ఆగ్రహానికి దారితీస్తోంది. ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసులు ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.ప్రజల డిమాండ్:అక్రమ బెల్ట్ షాపులపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, సిండికేట్ మాఫియాను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


## గుర్రంపోడులో ఘోర రోడ్డు

# ప్రమాదం బైక్ ని ఢీ కొట్టిన కారు, ముగ్గురు మృతి

## - సంఘటన స్థలానికి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

గుర్రంపోడు, ఏప్రిల్ 22, ప్రజా ప్రతిభ :

గుర్రంపోడు మండలంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం మండలంలోని శాంతినగర్ సమీపంలో చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం, కనగల్ మండల కేంద్రానికి చెందిన నర్సింగ్ మధుబాబు (38), నర్సింగ్ ధనంజయ (55)లు మల్లెపల్లి మండలం గుమ్మడవెల్లి మిల్లులో వడ్లు అమ్ముకొని, ఆ డబ్బులు తీసుకుని బైక్‌పై తిరిగి వస్తున్నారు. ఇదే సమయంలో గుర్రంపోడ్ మండలం శాఖాజీపురం గ్రామానికి చెందిన మారెడ్డి బాల్ రెడ్డి (65), తన భార్య హలియమ్మతో కలిసి నల్గొండలోని ఒక ఫంక్షన్‌కు వెళ్లి కారులో తిరిగి వస్తున్నారు.శాంతినగర్ సమీపంలో ఈ రెండు వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న మధుబాబు, ధనంజయ అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న బాల్ రెడ్డి కూడా తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయారు.కారులో ఉన్న హలియమ్మ, వెంకమ్మ, మంజులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ జైపాల్ రెడ్డి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం. ప్రమాద వార్త తెలిసిన వెంటనే నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు, కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్‌లు సంఘటనా స్థలాన్ని సందర్శించి, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



# అశ్వారావుపేటలో అమానుషం, ప్రమాదానికి గురైన లారీలో డీజిల్ చోరీ


## మానవత్వాన్ని మంటగలిగిన కేటుగాళ్లు

## ప్రమాదం జరిగి కొన్ని రోజులు గడ వస్తున్న ప్రమాదానికి గురైన లారీలోని డీజిల్ చోరీ చేసిన దుండగులు

## 250 లీటర్ల డీజిల్ మాయం

అశ్వారావుపేట, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో కొద్దిరోజుల క్రితం జరిగిన భారీ ప్రమాదంలో కెమిరేట్స్ కు చెందిన ట్రాక్టర్ను ఒక లారీ గుద్దిన ఘటనలో, ఘటన జరిగి కొద్ది రోజులు గడుస్తున్నా, ఆ యొక్క లారీని ప్రమాదం జరిగిన చోటే ఉంచిన కారణాల లారీలో ఉన్న 250 లీటర్ల డీజిల్ ను దుండగులు మాయం చేశారు. ముగ్గురు మృత్యువాత పడిన విషాదం మరవకముందే, లారీ యజమానికి మరో కోలుకోలేని దెబ్బ ఎదురైంది. ఇయాల 16న జరిగిన లారీ మరియు ట్రాక్టర్ ప్రమాద స్థలంలోని బరితెగించిన గేటుగాళ్లు. కష్టాల్లో ఉన్న యజమాని




ఆవేదన, డీజిల్ దొంగిలించిన దుండగులను పట్టుకోవాలని స్థానిక అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎదుటివారి కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్న దుండగులను అరికట్టాలని పోలీస్ వారికి యజమాని తెలియజేశారు. ఈ యొక్క ఘటనను చూసి స్థానికులు సమాజం ఎటు పోతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐలు




మెదక్ జిల్లా బ్యూరో ఎప్రిల్ 22(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్: జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, గారిని గ్రేహౌండ్స్ నుండి మెదక్ జిల్లాకు కేటాయించబడిన ఇద్దరు ఎస్ఐలు శ్రవణ్ కుమార్, నరేష్ మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో నిబద్ధతతో పాటు ప్రజల పట్ల సానుభూతితో పనిచేయాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే కాకుండా, చట్టపరమైన చర్యల్లో పారదర్శకత పాటించాలని ఎస్ఐలకు దిశానిర్దేశం చేశారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

## నలుగురు అరెస్ట్ , నగదు మరియు పేక ముక్కలు స్వాధీనం

అశ్వారావుపేట, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ) :




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలో పోలీసులు పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై యయాతి రాజు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు అశ్వారావుపేట మండలం అనంతరం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది అని తెలిపారు. ఈ సమాచారం మేరకు ఎస్సై యయాతి రాజు వెంటనే స్పందించి, తన సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, నిర్దిష్ట ప్రదేశానికి చేరుకొని ఆకస్మికంగా దాడి చేపట్టారు. పోలీసులు దాడిని గమనించిన పేకాటగాళ్లు తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులు పట్టు పడగా, వారి వద్ద నుంచి మొత్తం 6100 నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి, వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమో చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై టి. యయాతి రాజు మాట్లాడుతూ, మండల పరిధిలో చట్ట విరుద్ధ కార్యకలాపాలను ఏ విధంగానూ సహించబోమని స్పష్టం చేశారు. పేకాట, గ్యాంబ్లింగ్ వంటి కార్యాకలాపాలు సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి తమ పరిశ్రమల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోని నేరాలను పూర్తిగా అరికట్టగలమని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అశ్వారావుపేట మండలంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి పేకాట, మద్యం అక్రమ రవాణా, డ్రగ్స్ వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## అశ్వారావుపేటలో నిర్మానుషంగా

# మారిన బస్టాండ్ ప్రాంగణం

## నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ జేఏసీ నేతలు

## అర్ధరాత్రి నుండి టీజీ ఎస్ ఆర్ టి సి బస్సులు నిలిపివేత

## అశ్వారావుపేట లో బస్టాండ్లో ఇరుక్కుపోయిన ప్రయాణికులు

## కాలేజీకి వెళ్లే పిల్లల ఇక్కట్లు




బంద్ కారణంగా నిర్మానుషంగా మారిన అశ్వారావుపేట బస్టాండ్

అశ్వారావుపేట, ఏప్రిల్ 22 (ప్రజా ప్రతిభ) :

తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆర్టీసీ జేఏసీ నేతలు ఆర్టీసీ బస్సులను అర్ధరాత్రి నుండి బంద్ చేపట్టారు . ఈ బంధుకు గాను ఎంతోమంది ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. కాలేజీలకు వెళ్లాల్సిన పిల్లలు ఎలా వెళ్లాలో అర్థం కాక ఆవేదనతో వెనుతిరిగి ఇళ్లకు పరిమితమయ్యారు. నిరుపేద ప్రేమికులకు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసీ యొక్క డిమాండ్లను ప్రభుత్వం త్వరగా పరిశీలించి ఆర్టీసీని తిరిగి కొనసాగించాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆర్టీసీ బందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా జేఏసీ నాయకులకు పలు సూచనలు తెలియజేశారు. ఆర్టీసీ పర్యవేక్షణ, ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కార్మికులు వెంటనే విధుల్లో చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్యలకు సమ్మె మాత్రమే పరిష్కారం కాదని, చర్చల ద్వారానే ముందుకు వెళ్దామని ఆయన సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ఒక ప్రత్యేక కమిటీని వేసిందని మంత్రి వెల్లడించారు. కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్న విమర్శల్లో నిజం లేదన్నారు. నాలుగు వారాల లోపు నివేదిక ఇవ్వాలని కమిటీని ఆదేశించారు. కార్మికులు లేవనెత్తిన 32 ప్రధాన డిమాండ్లలో ఇప్పటికే 29 అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి తెలిపారు. కేవలం ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, గుర్తింపు సంఘాల ఎన్నికలు అనే రెండు ప్రధాన అంశాలు మాత్రమే ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నాయని, వాటిపై కూడా సీఎం మరియు డిప్యూటీ సీఎంతో చర్చిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఆర్టీసీ జేఏసీ నేతలు తమ నిరసనను కొనసాగించవచ్చని, కానీ సాధారణ కార్మికులు మాత్రం ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విధుల్లో చేరాలని కోరారు.

# మారనున్న ఆటోడెబిట్ రూల్స్..

**ఆర్బీఐ కీలక ఆదేశాలు.. కొత్త రూల్స్ ఇవే**




**న్యూఢిల్లీ:** ఆటోడెబిట్ విషయంలో ఇకపై కొత్త రూల్స్ అమలుకానున్నాయి. 'డిజిటల్ పేమెంట్స్, ఈ మ్యాండేట్ ఫ్రేమ్‌వర్క్, 2026'లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొత్త రూల్స్‌ను అమలుచేయబోతుంది. ఈ రూల్స్ కోట్లాది మంది భారతీయ వినియోగదారులకు మేలు చేస్తాయని ఆర్బీఐ భావిస్తోంది. ఈఎంఐలు, సబ్‌స్క్రిప్షన్స్, బిల్స్ వంటి వాటి విషయంలో నెలనెలా డెబిట్ అయ్యే నగదు విషయంలో కొత్త నిబంధనలు వర్తిస్తాయి. త్వరలో అమలు కాబోయే కొత్త రూల్స్ ఇవి. ఇకపై ప్రతి బ్యాంకు లేదా సంస్థ ఆటో డెబిట్‌కు కనీసం 24 గంటల ముందు అలర్ట్ ఇవ్వాలి. అందులోనూ కంపెనీ పేరు, అమౌంట్ వివరాలు, తేదీ, ఇతర కీలక సమాచారం తప్పనిసరిగా ఉండాలి. దీనివల్ల వినియోగదారులు అనవసరమైన ఆటో డెబిట్స్‌ను అడ్డుకునే వీలుంటుంది. రూ.15,000 లేదా ఆలోపు ఆటో డెబిట్ చెల్లింపులకు ఓటీపీ అవసరం లేదు. అలాగే, ఇన్సురెన్స్ ప్రీమియమ్స్, మ్యూచువల్ ఫండ్స్, క్రెడిట్ కార్డ్ బిల్స్ వంటి వాటికి ఈ పరిమితి రూ.1 లక్ష. ఇకపై యూజర్లు తమ పేమెంట్లను నచ్చినప్పుడు మార్చుకోవడం, రద్దు చేసుకోవడం చేయొచ్చు. ఈ విషయంలో వినియోగదారుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కొత్త డెబిట్ లేదా క్రెడిట్ కార్డు మార్చుకున్న తర్వాత వాటికి తిరిగి ఆటో పేమెంట్స్ సెటప్ చేసుకోవాల్సిన అవసరం లేదు. గతంలో పాత కార్డుకు లింకై ఉన్న పేమెంట్స్.. ఆటోమేటిగ్గా కొత్తవాటికి బదిలీ అవుతాయి. క్రెడిట్, డెబిట్ కార్డులు, యూపీఐ ఉపయోగించి చేసే ఓటీటీ సబ్‌స్క్రిప్షన్స్, ఇన్సూరెన్స్ ప్రీమియంలు, ఎలక్ట్రిసిటీ బిల్లులు, వాటర్ బిల్లులు, ఈఎంఐలు, ఇతర చెల్లింపులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. అయితే, ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డుల వంటి వాటికి ఈ నిబంధనలు వర్తించవు.

# ఇరాన్-అమెరికా చర్చలపై సందిగ్ధం..

**భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు**




**ముంబై:** భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఇరాన్ తో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. శాంతి చర్చల అంశం ఇంకా కొలిక్కి రాకపోవడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికితోడు గరిష్ఠ స్థాయిలో క్రూడాయిల్ ధరలు కొనసాగుతుండటం, ఇటీవల లాభాల నేపథ్యంలో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటివి కూడా ప్రభావం చూపాయి.

ముఖ్యంగా ఐటీ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేసింది. దాంతో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,400 దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 79,019.34 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల బాటలోనే పయనించింది. ఇంట్రాడేలో 78,442.30 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 756.84 పాయింట్ల నష్టంతో 78,516.49 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 198.50 పాయింట్ల నష్టంతో 24,378.10 వద్ద ముగిసింది.

డాలరుతో రూపాయి మారకం విలువ 37 పైసలు క్షీణించి 93.81గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 10 శాతం మేర నష్టపోయింది. ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్, టెక్ మహీంద్రా స్టాక్స్ కూడా నష్టాలు చవిచూశాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, ఎటర్నల్, ట్రెంట్, అల్ట్రాటెక్ సిమెంట్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 99 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం 4,754 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# గృహ విక్రయాలపై ఐటీ రంగం ఎఫెక్ట్..



**న్యూఢిల్లీ:** కృత్రిమ మేధ అన్ని రంగాలకు వేగంగా విస్తరిస్తుండటంతో అంతర్జాతీయంగా పలు కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన వారిపై ఈ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటోంది. ఇంకోపక్క ఐటీ నియామకాల్లో మందగమనమూ కొనసాగుతోంది. ఇవన్నీ భారత్‌లో గృహ విక్రయాలపై ప్రభావం చూపిస్తున్నాయి. దాంతో ఇళ్లు కొనుగోలు చేసేవారు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఐటీ హబ్‌లుగా పేరున్న హైదరాబాద్, బెంగళూరు, పుణెలో ఈ ప్రభావం ఉందని నైట్ ఫ్రాంక్ ఇండియా తాజాగా గణాంకాలను వెల్లడించింది.

2026 మొదటి త్రైమాసికం (గతేడాది ఇదే సమయంతో పోలిస్తే)లో ప్రధాన ఎనిమిది నగరాల్లో అమ్మకాలు నాలుగు శాతం తగ్గాయి. కొత్తగా నిర్మాణం పూర్తయిన ఇళ్ల అమ్మకాలు రెండు శాతం తగ్గి, 94,855కి చేరాయి. కొవిడ్ మహమ్మారి తర్వాత పుంజుకున్న ఈ రంగం మళ్లీ ఇప్పుడు మందగమనాన్ని చూస్తోందని ఈ గణాంకాలను బట్టి తెలుస్తోంది. నేషనల్ క్యాపిటల్ రీజియన్, పుణెలో మార్కెట్ మరీ బలహీనంగా ఉంది. ఐటీ ఉద్యోగాల్లో కోతలు, నియామకాల్లో అనిశ్చితి, ఆ ఆర్థిక భారాన్ని భరించగలమో లేదోనన్న ఆందోళన, అంతర్జాతీయ పరిణామాలు కొనుగోలుదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలను ఈ అంశాలు ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా లెక్కలు వెల్లడిస్తున్నాయి. వరుసగా ఐదేళ్ల వృద్ధి తర్వాత ఇలాంటి అనూహ్య పరిణామాలు అనివార్యమేనని ఆ సంస్థ నేషనల్ డైరెక్టర్ అంకితా సూద్ పేర్కొన్నారు. పరిమాణం పరంగా చూసుకుంటే తక్కువే అయినా.. విలువ పరంగా పెరుగుదల ఉందని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. లావాదేవీల విలువ ప్రతి ఏడాది ఐదు నుంచి ఆరు శాతం పెరుగుతోందని గుర్తుచేశాయి.

# లక్నోపై రాజస్థాన్ ఘన విజయం..

**పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి 'రాయల్స్'**

**సొంత మైదానంలో 40 పరుగుల తేడాతో ఓడిపోయిన లక్నో**

**తొలుత బ్యాటింగ్ చేసి 159 పరుగులు చేసిన రాజస్థాన్**

**119 పరుగులకే కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్**



**లక్నో:** రాజస్థాన్ రాయల్స్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ తన సొంత మైదానంలో ఓటమి చవిచూసింది. ఐపీఎల్ 2026లో భాగంగా లక్నోలోని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజపేయి ఏక్నా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 40 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేయగా, 160 పరుగుల లక్ష్యంతో క్రీజులోకి దిగిన లక్నో 18 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌట్ అయింది. లక్నో



చివరలో 15 పరుగుల తేడాలో ఐదు వికెట్లను కోల్పోయింది.

లక్నో సూపర్ జెయింట్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులు చేసింది. చివరి ఓవర్‌లో లక్నో బౌలర్ మయాంక్ అగర్వాల్ ఏకంగా 20 పరుగులు ఇచ్చాడు. దీనితో రాజస్థాన్ స్కోర్ 150 దాటింది.

ప్రారంభంలో దూకుడు మీదున్న జైశ్వాల్‌ను మహమ్మద్ షమీ పెవిలియన్‌కు పంపించాడు. మూడో ఓవర్ వేసిన షమీ వరుస బంతుల్లో జైశ్వాల్, ధ్రువ్ జురెల్‌లను ఔట్ చేశాడు. దీంతో రాజస్థాన్ ఆట నెమ్మదించింది. షమీ, ప్రిన్స్ యాదవ్, మోహ్సిన్ ఖాన్ తలా రెండు వికెట్లు తీశారు. రాజస్థాన్ ఆటగాళ్లలో రవీంద్ర జడెజా (43), జైస్వాల్ (22), హెట్మెయర్ (22) శివమ్ దుబే (19) పరుగులు చేశారు.

ఆ తర్వాత ఛేదన ప్రారంభించిన లక్నో మొదటి రెండు ఓవర్లలోనే కీలక రెండు వికెట్లను కోల్పోయింది. నాంద్రే బర్గర్ బౌలింగ్‌లో రిషబ్ పంత్ డకౌట్‌గా వెనుదిరిగాడు. లక్నో ఆటగాళ్లలో మిచెల్ మార్ష్ 41 బంతుల్లో 55 పరుగులు చేసి రాణించాడు. మిగిలిన వారు ఎవరూ ఉత్తమ ప్రదర్శన కనబరచలేదు. జోఫ్రా ఆర్చర్ 3, బ్రిజేష్ శర్మ, నాంద్రే బర్గర్ రెండేసి వికెట్ల చొప్పున తీసుకున్నారు.

పంజాబ్ కింగ్స్ ఆరు మ్యాచ్‌లకు గాను ఐదింట గెలిచి 11 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పటి వరకు 4 పాయింట్లతో బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్ రెండు, మూడు, నాలుగో స్థానాల్లో ఉన్నాయి. లక్నోపై విజయం సాధించడంతో మొత్తం పది పాయింట్లు సాధించిన రాజస్థాన్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది.

# ఐసీసీలో కీలక పదవికి వాసీమ్ ఖాన్ రాజీనామా..

**పదవీకాలం ముగియకుండానే ఎందుకు..?**



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ సీఈవో వాసిమ్ ఖాన్ ఐసీసీ కీలక పదవి నుంచి వైదొలిగారు. ఐసీసీలో జనరల్ మేనేజర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. నాలుగేళ్లపాటు ఆ బాధ్యతలు నిర్వర్తించిన ఆయన తాజాగా ఆ పదవిని వీడారు. 2022లో జెఫ్ అల్లార్డైస్ నుంచి వాసీమ్ ఖాన్ బాధ్యతలను స్వీకరించారు. అంతకుముందు 2019 నుంచి మూడేళ్లపాటు ఆయన పీసీబీ సీఈవోగా పనిచేశారు. అయితే ఇప్పుడు ఐసీసీ జనరల్ మేనేజర్ పదవి నుంచి వైదొలిగినా.. జూన్ నెలాఖరులో ఖాన్ మరో పదవీ బాధ్యతలను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

గత రెండేళ్లుగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. వివిధ కారణాలతో అత్యున్నత స్థాయిలో ఉండే వ్యక్తులు తమ పదవులను వీడుతున్నారు. అల్లార్డైస్‌తోపాటు యాంటీ కరప్షన్ యూనిట్‌కు చెందిన క్రిస్ టెట్లీ (ఈవెంట్స్ హెడ్), అలెక్స్ మార్షల్ తమ పదవులకు రాజీనామా చేశారు. వారి స్థానంలో గౌరవ్ సక్సేనా, ఆండ్రూ వచ్చి చేరారు. ఇప్పుడు వాసిమ్‌ఖాన్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. పాక్ క్రికెట్ బోర్డులో కీలక బాధ్యతలు చేపట్టిన వాసీమ్ ఇంగ్లండ్‌లో జన్మించడం గమనార్హం. అక్కడే తన క్రికెట్ కెరీర్‌ను మొదలుపెట్టాడు.

వాసీం ఖాన్1995 నుంచి 2001 వరకు ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో, 1998 నుంచి 2002 వరకు లిస్ట్-ఎ మ్యాచ్‌ల్లో ఆడాడు. 1995లో వార్విక్‌షైర్ కౌంటీ టైటిల్ గెలుచుకున్న జట్టులో అతను సభ్యుడిగా ఉన్నారు. పాకిస్థాన్ మూలాలు ఉన్నప్పటికీ, అతను పాక్ జట్టు తరపున ఒక్క మ్యాచూ ఆడలేదు. కానీ పీసీబీకి సీఈవోగా పనిచేయడం గమనార్హం. ఐసీసీ జనరల్ మేనేజర్‌గా గత నాలుగేళ్లుగా సేవలందిస్తున్న వాసిమ్ ఖాన్, తాజాగా తన పదవి నుంచి తప్పుకున్నారు.

# బౌన్సర్ హెల్మెట్‌కు తగిలి కిందపడ్డ బ్యాటర్..

**పిచ్ ప్రమాదకరంగా ఉందంటూ మ్యాచ్ రద్దు..**



**ట్రినిడాడ్:** వెస్టిండీస్ బౌలర్ వేసిన ఓ బౌన్సర్ హెల్మెట్‌కు తగలడంతో.. బ్యాటర్ కిందపడిపోయాడు. దీంతో ఏకంగా ఆ మ్యాచ్‌నే రద్దు చేశారు. ఈ ఘటన వెస్టిండీస్ దేశవాళీ చాంపియన్‌షిప్ క్రికెట్‌లో జరిగింది. సర్ వివయన్ రిచర్డ్స్ మైదానంలో ట్రినిడాడ్ అండ్ టొబాగో బౌలర్ జేడన్ సీల్స్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి లీవార్డ్ ఐలాండ్స్ బ్యాటర్ జెరిమియా లూయిస్ హెల్మెట్‌కు తగిలింది. బంతి గట్టిగా తగలడంతో బ్యాటర్ కిందపడిపోయాడు. తలకు ఉన్న హెల్మెట్‌ను అతను తీసేశాడు. ఆ తర్వాత కాసేపటికి లేచిన బ్యాటర్ లూయిస్ కోపంలో హెల్మెట్‌ను తన్నాడు. పిచ్ నుంచి వెళ్లిపోయాడు. అయితే పిచ్ ప్రమాదకరంగా ఉందని అధికారులు మ్యాచ్‌ను అకస్మాత్తుగా నిలిపేశారు. అప్పటికే ట్రినిడాడ్ బౌలర్ జేడన్ సీల్స్ తన ఖాతాలో ఏడు వికెట్లు వేసుకున్నాడు. నిప్పులు చెరుగుతున్న సీల్స్ బౌలింగ్ ధాటికి బ్యాటర్ లూయిస్ నిలవలేకపోయాడు. ఆ సమయంలో లీవార్డ్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 140 రన్స్ చేసింది. బ్యాటర్ లూయిస్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాంకషన్ చెకింగ్ చేశారు. అతను నిలకడగా ఉన్నట్లు తేల్చారు. పిచ్ పరిస్థితి ప్రమాదకరంగా ఉన్న నేపథ్యంలో మ్యాచ్‌ను రద్దు చేసినట్లు వెస్టిండీస్ బోర్డు ప్రకటన చేసింది. వెస్టిండీస్ చాంపియన్‌షిప్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌ను డ్రాగా ప్రకటించారు.

# నా ప్లాన్ అదే.. సెంచరీ సీక్రెట్ చెప్పిన అభిషేక్ శర్మ


**ఢిల్లీ క్యాపిటల్స్‌పై 135 పరుగులతో అజేయంగా నిలిచిన అభిషేక్ శర్మ**

**సన్‌రైజర్స్‌ను పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేర్చిన భారీ విజయం**

**సరైన మ్యాచ్‌అప్‌ల కోసం ఓపికగా ఎదురుచూడటమే తన వ్యూహమన్న స్టార్ బ్యాటర్**

**రెండో స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ వరకు క్రీజులో ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడి**

**పవర్‌ప్లేలో స్పిన్నర్లపై ఆధిపత్యం చెలాయించడమే తన ప్రణాళిక అని స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ:** ఢిల్లీ క్యాపిటల్స్‌పై 135 పరుగులతో అజేయంగా నిలిచి సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) విజయంలో కీలక పాత్ర పోషించిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మ, తన విధ్వంసకర ఇన్నింగ్స్ వెనుక ఉన్న ప్రణాళికను వెల్లడించాడు. ఇది కేవలం బాదుడు మాత్రమే కాదని... ఓపిక, గేమ్ అవగాహన, సరైన మ్యాచ్‌అప్‌లను లక్ష్యంగా చేసుకుని ఆడిన వ్యూహాత్మక ఇన్నింగ్స్ అని స్పష్టం చేశాడు.

అభిషేక్ శర్మ అద్భుత శతకం సాయంతో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం బౌలింగ్‌లోనూ అద్భుతంగా రాణించి, వరుసగా మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.


ఈ మ్యాచ్ అనంతరం అభిషేక్ శర్మ మాట్లాడుతూ... "ఈ ఇన్నింగ్స్ కోసం చాలా కాలంగా సన్నద్ధమవుతున్నాను. టాప్-3 బ్యాటర్లలో ఒకరు చివరి వరకు క్రీజులో ఉండాలనేది మా ప్రణాళిక. ముఖ్యంగా నేను రెండో స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ వరకు ఆడాలని మా బ్యాటింగ్ కోచ్ ఫ్రాంకీతో చర్చించాను. చాలాకాలంగా అది సాధ్యం కాలేదు. కానీ, ఈసారి ఎలాగైనా సాధించాలని అనుకున్నా" అని వివరించాడు.

గేమ్ ప్లాన్‌ను మరింత వివరిస్తూ... "పిచ్‌పై ప్రతీ బంతిని బలంగా బాదడం కష్టమని నాకు అర్థమైంది. అందుకే సరైన మ్యాచ్‌అప్‌ల కోసం ఓపికగా ఎదురుచూశాను. మొదటి స్ట్రాటజిక్ టైమ్‌అవుట్ సమయంలో కోచ్ వచ్చినప్పుడు కూడా ఇదే ప్రణాళికను కొనసాగించాలని నిర్ణయించుకున్నాం. నా వ్యూహం ఫలించింది" అని తెలిపాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలో స్పిన్నర్లను ఎదుర్కోవడంపై తన వ్యూహాన్ని స్పష్టం చేశాడు. "పవర్‌ప్లేలో స్పిన్నర్లు బౌలింగ్‌కు వస్తే, వారిపై ఆధిపత్యం చెలాయించి ఒత్తిడి పెంచడమే నా ప్లాన్. అది బంతి స్పిన్ అయినా, ఆగినా నా ప్రణాళిక మారదు" అని అన్నాడు.

భాగస్వామ్యాల గురించి మాట్లాడుతూ... "నాతోపాటు ఎవరు బ్యాటింగ్ చేస్తున్నా, ఓవర్ తొలి రెండు, మూడు బంతుల్లో బౌండరీ వస్తే ఆ ఓవర్‌ను భారీగా మలచడానికి ప్రయత్నిస్తాం. ఇది ప్రత్యర్థి బౌలర్‌పై ఒత్తిడిని పెంచుతుంది" అని తన ఆలోచనా విధానాన్ని పంచుకున్నాడు.

# నీకెంత.. నాకెంత?

## ఆకట్టుకుంటున్న 'ఎంఆర్‌పీ' టీజర్!




**టాకీస్:** టాలీవుడ్ నటులు నరేశ్ అగస్త్య, వెన్నెల కిశోర్ ప్రధాన పాత్రల్లో శ్రవణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎంఆర్‌పీ'. 'నీకెంత, నాకెంత' అనే ఆసక్తికరమైన ఉపశీర్షికతో ఈ సినిమా రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'మన కల కోసం మనం పనిచేయకపోతే.. వేరే వాళ్ల కలల కోసం మనం పనిచేయాల్సి ఉంటుంది' అనే డైలాగుతో ప్రారంభమైన ఈ టీజర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ డోనాల్ బిష్ట్ టాలీవుడ్‌లోకి కథానాయికగా అడుగుపెడుతున్నారు.

ఈ టీజర్‌ను గమనిస్తే, మధ్యతరగతి యువత కలలు, నేటి సమాజంలో ఆర్థిక సంబంధాల చుట్టూ సాగే ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ కథాంశంతో ఈ సినిమా రూపుదిద్దుకున్నట్లు తెలుస్తుంది. గతంలో 'మత్తు వదలరాస గుర్రం పాపి రెడ్డి వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నరేశ్ అగస్త్య మరో ఆసక్తికర పాత్రలో కనిపిస్తుండగా, వెన్నెల కిశోర్ తనదైన శైలిలో వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యారు. ఎం.ఎస్.ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రం కామెడీ మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడిన పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.



## సల్మాన్, వంశీపైడిపల్లి

# మూవీకి క్లాప్



**టాకీస్:** బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్, టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ఎస్‌వి63 ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అధికారిక వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇది సల్మాన్ ఖాన్ కెరీర్‌లోనే ఒక ప్రత్యేకమైన యాక్షన్ ఎంటŸంల్గ÷నర్‌గా ఉండబోతోందని సమాచారం. ఇక మొదటిసారి సల్మాన్ ఖాన్‌ను వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది.

# పెద్ది మూవీలో శృతి స్పెషల్ డ్యాన్స్

**టాకీస్:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా? చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉండగా? శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో? శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.




# చిరుతో బాబీ సినిమా నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి



**టాకీస్:** టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించ బోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.



# సిటాడెల్-2 సీజన్‌లో ప్రియాంక చోప్రా



**టాకీస్:** గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, హాలీవుడ్ నటుడు రిచర్డ్ మాడెన్ ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ స్పై థ్రిల్లర్ సిరీస్ 'సిటాడెల్' రెండో సీజన్‌కు సంబంధించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను విడుదల చేస్తూ.. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న స్ట్రీమింగ్ తేదీని ప్రకటించింది. ఈ సిరీస్‌ను మే 6 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషల్లో ఈ సిరీస్ అందుబాటులోకి రాబోతోంది.

ఈ రెండో సీజన్ ట్రైలర్ గమనిస్తే.. ఫస్ట్ పార్ట్ కంటే ఇందులో మరింత యాక్షన్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. నాడియా సిన్ (ప్రియాంక), మేసన్ కేన్ (రిచర్డ్) మరియు బెర్నార్డ్ ఓర్లిక్ (స్టాన్లీ టుచి) తమ గతాన్ని గుర్తుకు తెచ్చుకుంటూనే, సిటాడెల్ సంస్థను నాశనం చేసిన క్రూరమైన 'మాంటికోర్' నెట్‌వర్క్ నుంచి ప్రపంచాన్ని రక్షించే భారీ మిషన్‌లో తలపడబోతున్నారు. హాలీవుడ్ ప్రముఖులు జాక్ రేనర్, మ్యాట్ బెర్రీ వంటి వారు కొత్తగా ఈ సీజన్‌లో భాగం కాగా, రూసో బ్రదర్స్ నిర్మాణ విలువలు ఈ సిరీస్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. ప్రస్తుతం రాజమౌళి ? మహేష్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న 'వారణాసి' సినిమా షూటింగ్‌లో ప్రియాంక చోప్రా బిజీగా ఉన్నప్పటికీ, ఆమె తన గ్లోబల్ ప్రాజెక్ట్ 'సిటాడెల్'తో అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమైంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341